



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక : 217 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 13 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 217 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 13 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## గుండెపోటుతో వనజీవి రామయ్య కన్నుమూత

**ఉదయం తుదిశ్వాస విడిచిన పర్యావరణ ప్రేమికుడు**



పెన్ పవర్ డెస్క్:మొక్కల ప్రేమికుడు, పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ఆయన వయసు 85 సంవత్సరాలు. జీవితమంతా మొక్కలు నాటి పెంచిన ఆయన ఇంటి పేరే వనజీవి అయింది. రామయ్య స్వగ్రామం ఖమ్మం జిల్లాలోని రెడ్డిపల్లి. కోటికిపైగా మొక్కలు నాటిన రామయ్య సరికొత్త రికార్డు సృష్టించారు. 2017లో రామయ్యను భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో గౌరవించింది.

## పాకిస్థాన్ లో భారీ భూకంపం

- రావల్పిండికి 60 కి.మీ. దూరంలో భూకంప కేంద్రం
- రిక్టర్ స్కేలుపై 5.8 తీవ్రత
- జమ్మూకశ్మీర్ వరకు ప్రకంపనలు



పెన్ పవర్ డెస్క్:పాకిస్థాన్ ను భారీ భూకంపం వణికించింది. రావల్పిండికి 60 కిలోమీటర్ల దూరంలో... భూ ఉపరితలానికి 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ప్రకటించింది. రిక్టర్ స్కేలుపై

వివరాలు 2లో..

## రాష్ట్రపతికి డెడ్ లైన్ విధించిన సుప్రీంకోర్టు...

- రాష్ట్రపతికి బిల్లులపై నిర్ణయానికి 3 నెలల గడువు
- గడువు దాటితే కారణాలు చెప్పాలన్న సుప్రీంకోర్టు.
- రాష్ట్రపతి తిరస్కరిస్తే కోర్టును ఆశ్రయించవచ్చని ప్రభుత్వాలకు సూచన
- మంత్రి మండలి సలహా మేరకే గవర్నర్ల నిర్ణయాలు ఉండాలని స్పష్టీకరణ
- తమిళనాడు ప్రభుత్వ పిటిషన్ పై విచారణలో సుప్రం కీలక వ్యాఖ్యలు



పెన్ పవర్ డెస్క్:ఇకపై బిల్లుల ఆమోదంలో జాప్యానికి తావుండరాదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన బిల్లులను గవర్నర్‌లు నిర్ణీత సమయంలో ఆమోదించాల్సిందేని ఉద్ఘాటించింది. లేదంటే వారి చర్యలను న్యాయ సమీక్షకు గురిచేస్తామని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిన బిల్లులను కూడా మూడు నెలల్లోపు పరిష్కరించాలని ఆదేశించింది. ఈ మేరకు అత్యున్నత న్యాయస్థానం నేడు సంచలన తీర్పు వెలువరించింది.

వివరాలు 2లో..

## వైసీపీకి షాక్... నిడదవోలు మున్సిపాలిటీ జనసేన కైవసం

- నిడదవోలు మున్సిపాలిటీలో మొత్తం 28 మంది కౌన్సిలర్లు
- వైసీపీకి 27 మంది కౌన్సిలర్లు
- జనసేనలో చేరిన 14 మంది వైసీపీ కౌన్సిలర్లు




పెన్ పవర్ డెస్క్:ఏపీలో ఇప్పటికే పలు మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు వైసీపీ చేజారాయి. తాజాగా ఆ పార్టీకి మరో షాక్ తగిలింది. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మున్సిపాలిటీని జనసేన కైవసం చేసుకుంది. నిడదవోలు మున్సిపాలిటీలో మొత్తం 28 మంది కౌన్సిలర్లు ఉండగా... వీరిలో 27 మంది వైసీపీ, ఒక టీడీపీ కౌన్సిలర్ ఉండేవారు. వైసీపీకి చెందిన కౌన్సిలర్లలో 14 మంది జనసేనలో చేరారు. దీంతో నిడదవోలు మున్సిపాలిటీ జనసేన వశమయింది. నిడదవోలు మున్సిపాలిటీ కూడా చేజారి పోవడంతో వైసీపీ శ్రేణులు డీలా పడిపోయాయి.

# ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కాలేజీలు సత్తా చాటాయి

- ఇంటర్ ఫలితాలు విడుదల చేసిన మంత్రి నారా లోకేశ్
- ఫస్టియర్ లో 70 శాతం ఉత్తీర్ణత
- సెకండియర్ లో 83 శాతం ఉత్తీర్ణత
- ప్రభుత్వ కాలేజీల్లో మంచి ఫలితాలు వచ్చాయన్న సీఎం చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్:ఏపీలో ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలయ్యాయి. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎంతో నిరాడంబ రంగా, చెప్పిన సమయానికే ఇంటర్ ఫలితాలను వెలువరించారు. ఫస్టియర్ విద్యార్థుల్లో 70 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, సెకండియర్ విద్యార్థుల్లో 83 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఈసారి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇంటర్ ఉత్తీర్ణులందరికీ హార్దిక శుభాభినందనలు తెలుపుతున్నానని వెల్లడించారు. "ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఉత్తీర్ణత శాతం పెరిగింది. ప్రభుత్వ కాలేజీల విద్యార్థులు ఫస్టియర్ లో 47 శాతం, సెకండియర్ లో 69 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఫస్టియర్ లో 11 శాతం, సెకండియర్ లో 9 శాతం పెరుగుదల నమోదైంది. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌ల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం, కేంద్రీకృత మూల్యాంకనం, పర్యవేక్షణ, నూతన సమయపాలన, 100 రోజుల సక్సెస్ కార్యక్రమం, తరగతుల వారీగా వాట్సాప్ గ్రూపులు, సంరక్షకుల వ్యవస్థ... ఇలా విద్యా రంగంలో మేము ప్రవేశపెట్టిన సంస్కరణలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడ్డాయి" అని చంద్రబాబు వివరించారు.

## దేశ చరిత్రలో సంచలనం.. గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం లేకుండానే చట్టాలుగా మారిన బిల్లులు..



పెన్ పవర్ డెస్క్:దేశ చరిత్రలోనే చారిత్రాత్మక ఘట్టం తమిళనాడులో జరిగింది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండానే ఏకంగా పది బిల్లులు చట్టాలుగా మార్పు చెందాయి. అసెంబ్లీ

వివరాలు 2లో..

## నేషనల్ హెరాల్డ్ కేసు: రూ.700 కోట్ల ఆస్తుల స్వాధీనానికి ఈడీ రెడీ

- నేషనల్ హెరాల్డ్ కేసులో కీలక పరిణామం
- ఢిల్లీ, ముంబై, లక్నోలలోని ఆస్తులు జప్తునకు రంగం సిద్ధం
- నకిలీ విరాళాలు, అద్దెల ద్వారా అక్రమంగా సంపాదించారని ఈడీ ఆరోపణ

వివరాలు 2లో..



## వక్ఫ్ చట్టాన్ని బెంగాల్ లో అమలు చేయం

- మంగళవారం నుంచి అమల్లోకి వచ్చిన వక్ఫ్ చట్టం
- రాజకీయాల కోసం అల్లర్లకు పాల్పడవద్దన్న మమతా బెనర్జీ
- చట్ట వ్యతిరేక కార్యకలాపాలను ఉపేక్షించేది లేదన్న మమతా బెనర్జీ




పెన్ పవర్ డెస్క్: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్టాన్ని పశ్చిమ బెంగాల్‌లో అమలు చేయబోమని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. వక్ఫ్ చట్టం మంగళవారం నుంచి అమలులోకి వచ్చిన నేపథ్యంలో

వివరాలు 2లో..

## ఫిల్మ్ క్లబ్ ను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది

- వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వైజాగ్ ఫిల్మ్ క్లబ్ దారి తప్పిందన్న గంటా
- ఫిల్మ్ క్లబ్ లో 15 వందల మంది సభ్యులు ఉన్నారని వెల్లడి
- సినీ పరిశ్రమకు వైజాగ్ సెంటిమెంట్ ప్రాంతమన్న గంటా



పెన్ పవర్ డెస్క్:విశాఖపట్నం ఫిల్మ్ క్లబ్ ను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. 2015లో విశాఖలో ఫిల్మ్ క్లబ్ ఏర్పాటు చేశామని... 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫిల్మ్ క్లబ్ దారి తప్పిందని తెలిపారు.

వివరాలు 2లో..

## పులి అన్నావ్, తొడగొట్టావ్.. ఇప్పుడు ఎక్కడికి వెళ్లావు?

**కాకాణిపై సోమిరెడ్డి సెటైర్**

- ఎక్కడికీ పారిపోలేదంటున్నావ్ మరి ఎక్కడా కనిపించవేం?
- పోలీసుల విచారణకు హాజరు కావడంలేదేమని నిలదీత
- ఒకవేళ జైలుకు వెళితే అక్కడ నీ ఫ్రెండ్ వంశీ ఉంటాడు.. పలకరించు అంటూ ఎద్దేవా



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ లో మైనింగ్ అక్రమాల కేసులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. విచార ణకు రావాలని ఆదేశించారు. అయితే, మూ డుసార్లు నోటీసులు పంపినప్పటికీ కాకాణి గోవర్ధన్ రెడ్డి స్పందించలేదు. మొదటిసారి నోటీసులు అందుకున్న సమయంలో మీడి యా ముందుకు వచ్చిన కాకాణి.. తాను నియోజకవర్గంలోనే ఉంటానని, ఎక్కడికీ పారిపోనని చెప్పారు. ప్రస్తుతం ఆయన జాడ తెలియక పోలీసులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే

వివరాలు 2లో..

# నెల్లూరు జిల్లాలో అమోనియా గ్యాస్ లీక్



పెన్ పవర్ డెస్క్:నెల్లూరు జిల్లాలో అమోని యా గ్యాస్ లీక్ కలకలం సృష్టించింది. టీపీగూడురు మండలం అనంతపురం గ్రామంలోని వాటర్ బేస్ కంపెనీలో ఈ ఘటన చోటుచేసుకుంది. శనివారం మధ్యాహ్నం గ్యాస్ లీక్ కావడంతో కార్మికులు భయాందోళనలతో బయటకు పరుగులు తీశారు. ఈ ఘటనలో ఊపిరాడక పది మంది కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. అంబులెన్స్ ల సాయంతో వారిని హుటాహుటిన నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతపురం గ్రామంతో పాటు చుట్టుప క్కల గ్రామాలకూ గ్యాస్ వ్యాపించిందని స్థానికులు తెలిపారు. దీంతో భయాందోళనకు గురైన ప్రజలు ముందు జాగ్రత్తగా మాస్కులు ధరించారు.

- పదిమంది కార్మికులకు అస్వస్థత
- భయంతో పరుగులు పెట్టిన మిగతా కార్మికులు
- టీపీగూడూరు మండలం అనంతపురంలో ఘటన
- చుట్టుపక్కల గ్రామాలకు వ్యాపించిన గ్యాస్

## ఈవీఎంలు హ్యాక్ చేయడం చాలా ఈజీ.. నా దగ్గర ఆధారాలున్నాయి

**అమెరికా ఇంటెలిజెన్స్ చీఫ్**



పెన్ పవర్ డెస్క్: ఈవీఎంల పనితీరుపై చాలా కాలంగా అనుమానాలు వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా 2024 ఎన్నికల తర్వాత ఈవీఎంల పనితీరుపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. ఈవీఎంలు రీకౌంటింగ్ చేయాలంటూ

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# శారదా పీఠానికి దారేది...

విశాఖ శారదాపీఠానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఇప్పటికే 15 ఎకరాల భూముల అనుమతులు రద్దు చేసిన సర్కార్ తాజాగా ఆక్రమించిన 5వందల కోట్ల విలువైన భూములపై ఫోకస్ చేసింది. ఆ భూములను వెంటనే ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేసింది. వారం రోజుల్లో ఖాళీ చేయకపోతే తామే కూల్చివేస్తామంటూ నోటీసుల్లో ప్రస్తావించింది. భక్తి ముసుగులో ప్రభుత్వ భూములను ఆక్రమించింది విశాఖ శారదాపీఠం. వందల కోట్లు విలువ చేసే భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా వందల కోట్లు విలువైన భూములను తమ ఆధీనంలోకి తీసుకుంది. వైసీపీ హయాంలో ఇష్టారాజ్యంగా వ్యవహరించింది విశాఖ శారదాపీఠం. గత ప్రభుత్వం అండతో విచ్చలవిడిగా భూములను ఆక్రమించింది. వందల కోట్ల భూములను కబ్జా చేసేసింది. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత శారదాపీఠం భూములపై ఫోకస్ చేసింది. తాజాగా ఆక్రమించిన భూములను వెంటనే ఖాళీ చేయాలని పీఠం మేనేజర్‌కు నోటీసులు ఇచ్చింది. అంతేకాదు వారం రోజుల్లో సమాధానం ఇవ్వకపోతే తామే ఆక్రమణలను కూల్చివేస్తామని హెచ్చరికలు జారీ చేసింది. సర్వే నంబర్ 90లో ఉన్న రహదారి భూమిని ఆక్రమించుకున్నారని ఇది ప్రభుత్వ భూమి. ఇందులో నిర్మాణాలు చేశారని నోటీసుల్లో స్పష్టం చేసింది. భూమిని ఎందుకు స్వాధీనం చేసుకోకూడదో, అక్రమ నిర్మాణాలను ఎందుకు జప్తుచేయకూడదో వారంరోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. విశాఖ జిల్లా పెందుర్తి మండలం చినముషిడివాడలో శారదా పీఠం ఉంది. ఈ పీఠం చుట్టూ జీవీఎంసీ, రెవెన్యూ శాఖకు చెందిన విలువైన భూములు ఉన్నాయి. ఇటు రెవెన్యూ, అటు మున్సిపల్ భూములను పీఠం ఆక్రమించుకుని నిర్మాణాలు చేసినట్లు అధికారులు గుర్తించారు. వీటి విలువ 5వందల కోట్లపైనే. ఈ భూముల సర్వేకు రెవెన్యూ అధికారులు ప్రయత్నించడంతో శారదాపీఠం అడ్డుకుంది. భూములపై దృష్టి పెట్టిన కూటమి సర్కార్ కలెక్టర్, జేసీలను అమరావతికి పిలిపించి భూములకు సంబంధించిన పూర్తి వివరాలు తీసుకుంది. ఆ తర్వాత ఆక్రమణలపై శారదాపీఠానికి నోటీసులివ్వాలని ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్ భూ ఆక్రమణ చట్టం–1905లోని సెక్షన్ 7 కింద పెందుర్తి తహసీల్దార్ శారదాపీఠానికి నోటీసులు ఇచ్చారు. వీఎంఆర్‌డీఏ ఆమోదించిన మున్సిపల్ స్థలం కూడా పీఠం ఆక్రమణలో ఉంది. దాన్ని స్వాధీనం చేసుకునేందుకు వీఎంఆర్‌డీఏ కమిషనర్ హోదాలో కలెక్టర్ మరో నోటీసు ఇవ్వనున్నారు. శారదా పీఠం విశాఖ నగరంలోని పెందుర్తి మండల పరిధిలోని చినముషిడివాడలో ఉంది. ఇక్కడ సర్వే నెంబరు 87/1లో ఈనాం పుంజ 4.85 ఎకరాలుంది. ఇందులో 35 సెంట్లు భూమి ఆక్రమణకు గురైంది. ఇది వీఎంఆర్డీఏ ఆమోదించిన లే–అవుట్‌లో (ఎల్‌పీ నెంబరు 11/86) రోడ్డుగా ఉంది. క్షేత్రస్థాయిలో శారదా పీఠం కార్యాలయ భవనం, గెస్ట్‌హౌస్, స్వామీజీ పీఠం, తారు రోడ్డుతో ప్రవేశ గేటు అందులో ఉన్నాయి. సర్వే నెంబరు 90లో పోరంబోకు భూమి 72 సెంట్లు ఉంది. ఇందులో 22 సెంట్లు రెవెన్యూ రికార్డుల్లో రస్తాగా నమోదైంది. ఈ 22 సెంట్లలో ప్రస్తుతం పీఠం దేవాలయం, తారు రోడ్డు, సగం వరకు కమ్యూనిటీహాల్ భవనం ఉన్నాయి. 91/1 సర్వే నెంబరులో సర్కార్ పుంజ 2.96 ఎకరాలు, 91/3 సర్వే నెంబరులో 1.30 ఎకరాలుంది. ఈ రెండింటి పరిధిలో 16 సెంట్లు వీఎంఆర్డీఏ లేఅవుట్ లో ఖాళీ స్థలంగా ఉంది. ఇందులో ప్రస్తుతం విద్యార్థులకు, టీచర్లకు వసతి గృహంతోకూడిన వేదపాఠశాల ఉన్నాయి. సర్వే నెంబరు 91/9లో 81 సెంట్లు సర్కార్ పుంజ ఉండగా, అందులో 41 సెంట్లలో 3 దేవాలయాలు, సగం కమ్యునిటీ హాల్ నిర్మించి పీఠం ఆధీనంలో ఉన్నాయి. విశాఖలో 300 కోట్లు విలువజేసే భూమిని రూ.15 లక్షలకు శారదాపీఠానికి గత ప్రభుత్వం అప్పగించింది. మార్కెట్ విలువ వసూలు చేయాల్సి ఉన్నా తక్కువ ధరకే కట్టబెట్టారు. ఎకరా రూ.1.5 కోట్లు విలువ ఉండగా కేవలం రూ.1 లక్షకే శారదా పీఠానికి భూములను కేటాయించింది. భూముల కేటాయింపులకు జీవీఎంసీ ఆమోదం పొందలేదు. ఎన్వోసీ కూడా తీసుకోలేదు. వేద పాఠశాల కోసం భూములు తీసుకుని వాణిజ్య అవసరాల కోసం అనుమతి కోరింది. కూటమి ప్రభుత్వం వచ్చాక శారదా పీఠానికి అక్రమంగా ఇచ్చిన భూములు రద్దు చేసింది.

# నేషనల్ హెరాల్డ్ కేసు: రూ.700 కోట్ల
# ఆస్తుల స్వాధీనానికి ఈడీ రెడీ

**పెన్ పవర్ డెస్క్:** నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.700 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసేందుకు చర్యలు ప్రారంభించింది. నేషనల్ హెరాల్డ్‌ను ప్రచురించే ఏజేఎల్ సంస్థను యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ కొనుగోలు చేసింది. ఇందులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు 38 శాతం చొప్పున వాటా ఉంది.

తాజాగా... ఢిల్లీ, ముంబై, లక్నో నగరాల్లో ఉన్న ఏజేఎల్ ఆస్తులను ఈడీ గుర్తించింది. వాటిని స్వాధీనం చేసుకునేందుకు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద చర్యలు చేపట్టింది. జప్తు చేయనున్న ఆస్తుల్లో ఢిల్లీలోని హెరాల్డ్ హౌస్ కూడా ఉంది. గతంలోనే ఈ ఆస్తులను ఈడీ తాత్కాలికంగా జప్తు చేసింది. అయితే, ఇప్పుడు వాటిని పూర్తిగా స్వాధీనం చేసుకునేందుకు సిద్ధమైంది. యంగ్ ఇండియన్ సంస్థ ఏజేఎల్ ఆస్తులను ఉపయోగించి రూ.18 కోట్ల నకిలీ విరాళాలు, రూ.38 కోట్ల నకిలీ అద్దెలు, రూ.29 కోట్ల నకిలీ ప్రకటనల ద్వారా అక్రమంగా డబ్బు సంపాదించిందని ఈడీ ఆరోపిస్తోంది. ఈ వ్యవహారంలో మనీలాండరింగ్ జరిగిందని ఈడీ దాదాపు నిర్ధారణకు వచ్చింది. అందుకే పీఎంఎల్ఏ కింద ఆస్తులను జప్తు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది.

# వక్ఫ్ చట్టాన్ని బెంగాల్ లో
# అమలు చేయం

- **మొదటి పేజీ తరువాయి**

కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో బెంగాల్‌లోని మాల్దా, ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ ప్రాంతాలలో నిరసనకారులు ఆందోళనలు నిర్వహించి రోడ్లను దిగ్బంధించారు. వారిని నిలువరించేందుకు ప్రయత్నించిన పోలీసులపై రాళ్ల దాడికి పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ స్పందిస్తూ, ప్రతి జీవితం ఎంతో విలువైనదని, రాజకీయాల కోసం అల్లర్లకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. అల్లర్లకు పాల్పడేవారు సమాజానికి ప్రమాదకారులని, వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇలాంటి ప్రవర్తనను ఉపేక్షించేది లేదని ఆమె తేల్చి చెప్పారు. కొన్ని పార్టీలు రాజకీయ లబ్ధి కోసం మతాన్ని దుర్వినియోగం చేసే ప్రయత్నం చేస్తున్నాయని, అలాంటి చర్యలకు లొంగవద్దని సూచించారు. మతం అంటే మానవత్వం, నాగరికత, సామరస్యం అని ఆమె అన్నారు.

శాంతి, సామరస్యాన్ని కాపాడుకోవాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ చట్టాన్ని తాము చేయలేదని, వ్యతిరేకిస్తున్నవారు కేంద్ర ప్రభుత్వం వద్ద సమాధానం కోరాలని ఆమె సూచించారు. వక్ఫ్ చట్టాన్ని బెంగాల్‌లో అమలు చేయబోమని స్పష్టం చేశారు.

# ఈవీఎంలు హ్యాక్ చేయడం చాలా ఈజీ..
# నా దగ్గర ఆధారాలున్నాయి

- **మొదటి పేజీ తరువాయి**

సుప్రీంకోర్టులో చాలా పిటిషన్లు కూడా దాఖలయ్యాయి. ఇదిలా ఉండగా అమెరికన్ ఇంటెలిజెన్స్ చీఫ్ తులసి గబ్బార్డ్ ఈవీఎంల పనితీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈవీఎంలు హ్యాక్ చేయడం చాలా ఈజీ అని.. మళ్ళీ బ్యాలట్ పేపర్ నినియోగంపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని ఆమె అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పాల్గొన్న తులసి గబ్బార్డ్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ఈవీఎంల భద్రత లోపాల గురించి ఆధారాలతో సహా వివరించారు తులసి గబ్బర్డ్ .2020 అధ్యక్ష ఎన్నికల సమయంలో అప్పటి సైబర్ సెక్యూరిటీ చీఫ్ క్రిస్ క్రెమ్స్ చర్యలపై దర్యాప్తు జరపాలని ట్రంప్ ఉత్తర్వులు జారీ చేసిన తర్వాతి రోజే అమెరికన్ ఇంటెలిజెన్స్ చీఫ్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఇదిలా ఉండగా.. తులసి గబ్బర్డ్ వ్యాఖ్యలను ఖండించిన భారత ఎలక్షన్ కమిషన్ కీలక వ్యాఖ్యలు చేసింది.. ఇండియాలో వాడుతున్న ఈవీఎంలు ఒక సాధారణ కాలిక్యులేటర్ తరహాలో పనిచేస్తాయని.. వీటిని ఇంటర్నెట్, ఇన్ఫ్రారెడ్‌కు అనుసంధానం చేయడం సులభం కాదని స్పష్టం చేసింది ఈసీ. కాబట్టి.. ఈవీఎంలు హ్యాకింగ్ కు గురికావడం అసాధ్యమని తేల్చి చెప్పింది ఈసీ.

# ఫిల్మ్ క్లబ్ ను ప్రక్షాళన
# చేయాల్సిన అవసరం ఉంది

- **మొదటి పేజీ తరువాయి**

ఎన్నికల కోసం నోటిఫికేషన్ ఇస్తే అందులో కూడా అవకతవకలకు పాల్పడ్డారని మండిపడ్డారు. ఫిల్మ్ క్లబ్ లో 15 వందల మంది సభ్యులు ఉన్నారని తెలిపారు.

ఫిల్మ్ క్లబ్ కు భూమి కేటాయించి భవనాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని గంటా చెప్పారు. వైజాగ్ కు సినీ పరిశ్రమ రావాలని

అందరూ కోరుకుంటున్నారని తెలిపారు. సినీ పరిశ్రమకు వైజాగ్ ఒక సెంటిమెంట్ ప్రాంతమని చెప్పారు. విశాఖకు రావడానికి సినీ పెద్దలు కూడా సుముఖత వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వైజాగ్ ను ఫిల్మ్ హబ్ గా తయారు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని చెప్పారు.

# దేశ చరిత్రలో సంచలనం.. గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం లేకుండానే చట్టాలుగా మారిన బిల్లులు..

- **మొదటి పేజీ తరువాయి**

ఆమోదించిన బిల్లులను 2020 నుంచి ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్.రవి పెండింగ్ లో పెడుతూ వస్తుండటం తెలిసిన విషయమే. చివరికి సుప్రీం కోర్టు తీర్పుతో పది బిల్లులను చట్టాలుగా మార్చుతూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది తమిళ ప్రభుత్వం. రాష్ట్ర శాసన సభ తీర్మానించి పంపిన బిల్లులను ఆమోదించకుండా గవర్నర్ తనవద్దే పెట్టుకోవడం చట్ట విరుద్ధం అని గత వారం సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. జస్టిస్ ఎస్.బి.పార్దివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్ లతో కూడిన ధర్మాసనం గవర్నర్ చర్యపై ఆగ్రహం వ్యక్తం చేసింది. “శాసనసభ పంపిన బిల్లులను ఆమోదించకుండా రాష్ట్రపతి సిఫారసు కోసం ఉంచడం చట్ట విరుద్ధం. గవర్నర్ ఆమోదించకుండా పెట్టిన బిల్లులు క్లియర్ అయినట్లుగా పరిగణించవచ్చు. అసెంబ్లీ రెండో సారి తీర్మానం చేసి పంపిన నాటి నుంచే చట్టాలుగా నోటిఫై చేయవచ్చు”నని ఆదేశించింది. ఈ తీర్పుతో పెండింగ్ లో ఉన్న ఈ బిల్లులను చట్టాలుగా నోటిఫై చేసే సదుపాయం కల్పించింది సుప్రీం కోర్టు. సుప్రీం ఆదేశాల మేరకు ఈ పది బిల్లులను 2023, నవంబర్ 18 నుంచి అధికారింగా చట్టాలుగా మారినట్లు అయ్యింది. ఈ పది బిల్లులలో కీలకమైనది యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ (వీసీ) నియామకానికి సంబంధించినది. దీనిపై సీనియర్ అడ్వకేట్, డీఎంకే రాజ్యసభ ఎంపీ పి.విల్సన్ స్పందిస్తూ.. పది బిల్లులు చట్టాలుగా అమలులోకి వస్తున్నాయని అన్నారు. అలాగే ప్రభుత్వం నామినేట్ చేసిన వ్యక్తి స్టేట్ యూనివర్సిటీలకు ఛాన్స్?లర్ గా ఉంటారని, గవర్నర్ రవి తొలగించబడతారని అన్నారు. అదే విధంగా ఇకనుంచి వైస్ ఛాన్స్?లర్ ల నియామకంలోనూ గవర్నర్ జోక్యం తగ్గుతుందని అన్నారు. సుప్రీం కోర్టు ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలతో పది బిల్లులను చట్టాలుగా నోటిఫై చేస్తూ గెజిట్ విడుదల చేసింది తమిళనాడు డీఎంకే ప్రభుత్వం. ఈ సందర్భంగా “సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం” అని సీఎం స్టాలిన్ అన్నారు. అసెంబ్లీ పంపిన బిల్లులను గవర్నర్ ఆమోదించకుండా పంపడంతో.. మరోసారి అసెంబ్లీ తీర్మానం చేసి పంపినా కూడా ఆమోదించకపోవడం దారుణమని అన్నారు. ఇది అన్ని రాష్ట్రాల విజయంగా ఆయన అభివర్ణించారు. తమిళనాడులో బిల్లుల విషయంలో పెద్ద రాజకీయ యుద్ధమే నడిచింది. అసెంబ్లీ తీర్మానం చేసి పంపిన బిల్లులను రెండు సార్లు వెనక్కి పంపారు గవర్నర్ రవి. దీంతో మరోసారి అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పంపగా వాటిని ఆమోదించకుండా తన వద్దే ఉంచుకుని ఆ తర్వాత రాష్ట్రపతికి సిఫారసు చేశారు. దీనిపై తమిళనాడు ప్రభుత్వం ఫిబ్రవరిలో సుప్రీంకోర్టుకు వెళ్లగా.. బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి మూడేండ్లు ఎందుకు పట్టిందని సుప్రీం కోర్టు ఆగ్రహం వక్తం చేసింది. ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం, గవర్నర్ ఇద్దరూ తేల్చుకోవాలని, లేదంటే తామే నిర్ణయం తీసుకుంటామని చెప్పింది. ఈ బిల్లులపై 2023లో సుప్రీంను ఆశ్రయించింది డీఎంకే ప్రభుత్వం. బీజేపీ ప్రభుత్వం నియమించిన గవర్నర్ రవి.. ప్రజాస్వామ్యంగా ఎన్నికైన ప్రభుత్వ విధానాలకు అడ్డుపడుతున్నారని, బిల్లులను ఆమోదించకుండా కాలయాపన చేస్తున్నారని డీఎంకే ప్రభుత్వం ఆరోపించింది. దీనిపై ఈ వారం వాదనలలో భాగంగా సుప్రీం కోర్టు గవర్నర్ కు ఆదేశాలు జారీ చేసింది. గవర్నర్ కు మూడు ఆప్షన్స్ ఇచ్చింది. పంపిన బిల్లులను క్లియర్ చేయడం, ఆమోదించకపోవడం, లేదా రాష్ట్రపతికి పంపడం. అదే విధంగా ఈ మూడు ఆప్షన్లను అమలు చేసేందుకు గవర్నర్ కు నెల రోజుల గడువు మాత్రమే ఉంటుందని టైమ్ లైన్ కూడా విధించింది. ఈ గడువు లోపు నిర్ణయం తీసుకోకపోతే న్యాయపరమైన విచారణ ఉంటుందని సూచించింది. ఈ నిర్ణయంతో గవర్నర్ అధికారాలు తగ్గించినట్లు కాదని, గవర్నర్ పార్లమెంటరీ ప్రజాస్వామ్య సూత్రాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు సూచించింది.

# పులి అన్నావ్, తొడగొట్టావ్.. ఇప్పుడు ఎక్కడికి వెళ్లావు?

- **మొదటి పేజీ తరువాయి**

సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పందించారు.

‘ఎక్కడికీ పారిపోనని చెప్పావ్ మరి ఇప్పుడు ఎక్కడా కనిపించడంలేదేం? పులిని అన్నావ్, తొడ కొట్టావ్.. ఇప్పుడు ఎక్కడికి పోయావు? పోలీసుల విచారణకు ఎందుకు హాజరుకావడంలేదు?’ అని ప్రశ్నించారు. పోలీసులు విచారణకు పిలిస్తే కాకాణి తప్పించుకుని తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. విచారణకు హాజరుకావచ్చు కదా అని సలహా ఇచ్చారు. ‘ఒకవేళ నువ్వు జైలుకు వెళ్తే అక్కడ నీ స్నేహితుడు వల్లభనేని వంశీ ఉంటాడు, పలకరించు’ అని ఎమ్మెల్యే సోమిరెడ్డి వ్యంగ్యంగా అన్నారు.

# రాష్ట్రపతికి డెడ్ లైన్ విధించిన సుప్రీంకోర్టు...

- **మొదటి పేజీ తరువాయి**

తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచిన 10 బిల్లులను సుప్రీంకోర్టు క్లియర్ చేసిన నాలుగు రోజుల తర్వాత ఈ తీర్పు వెలువడటం ప్రాధాన్యత సంతరించుకుంది. జస్టిస్ జె.బి. పార్దివాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్ ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కు ఉన్న అధికారాలను గుర్తు చేస్తూనే, బిల్లులను ఆమోదించకుండా నిరవధికంగా నిలిపి ఉంచడాన్ని కోర్టు తప్పుబట్టింది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకు పంపితే, రాష్ట్రపతి మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్దేశించిన గడువును అనుసరించాలని కోర్టు పేర్కొంది. ఒకవేళ ఆలస్యమైతే, అందుకు గల కారణాలను సంబంధిత రాష్ట్రానికి తెలియజేయాలని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం అడిగిన ప్రశ్నలకు రాష్ట్రాలు సహకరించాలని సూచించింది. గవర్నర్ బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపినప్పుడు, రాష్ట్రపతి తిరస్కరిస్తే, రాష్ట్ర ప్రభుత్వం కోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం, గవర్నర్‌కు బిల్లులను ఆమోదించే, నిలిపివేసే లేదా రాష్ట్రపతి పరిశీలనకు పంపే అధికారం ఉంది. అయితే, గవర్నర్ బిల్లులను ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉంచడం, సదుద్దేశంతో వ్యవహరించకపోవడం సరికాదని కోర్టు అభిప్రాయపడింది. బిల్లులను పునఃపరిశీలించిన తర్వాత తిరిగి పంపినప్పుడు, గవర్నర్ వెంటనే ఆమోదం తెలపాలని సూచించింది.

రాష్ట్ర మంత్రి మండలి సలహా మేరకు గవర్నర్ పనిచేయాలని, ఒకసారి సభకు తిరిగి పంపిన బిల్లును రెండోసారి రాష్ట్రపతి పరిశీలనకు పంపకూడదని కోర్టు పేర్కొంది. గవర్నర్ బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి నిర్దిష్ట గడువు లేనప్పటికీ, ఆర్టికల్ 200 గవర్నర్‌కు బిల్లులను ఆమోదించకుండా, రాష్ట్రాన్ని నిర్లక్ష్యం చేసే అధికారం ఇవ్వదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ తీర్పు కాపీని అన్ని హైకోర్టులకు, రాష్ట్రాల గవర్నర్ల కార్యదర్శులకు పంపాలని రిజిస్ట్రీని ఆదేశించింది. మంత్రి మండలి సలహా మేరకు బిల్లును నిలిపివేసినా లేదా రాష్ట్రపతి పరిశీలనకు పంపినా, గవర్నర్ గరిష్ఠంగా ఒక నెలలో నిర్ణయం తీసుకోవాలని సూచించింది. మంత్రి మండలి సలహాకు విరుద్ధంగా బిల్లును నిలిపివేస్తే, గరిష్ఠంగా మూడు నెలల్లో తిరిగి పంపాలని పేర్కొంది. పునఃపరిశీలన తర్వాత బిల్లును సమర్పిస్తే, గవర్నర్ గరిష్ఠంగా ఒక నెలలో ఆమోదం తెలపాలని కోర్టు ఆదేశించింది.

శాసనసభ ఆమోదించిన బిల్లులకు గవర్నర్ ఆమోదం తెలపడంలో జాప్యంపై తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. 2020 నాటి ఒక బిల్లుతో సహా 12 బిల్లులు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం 2023లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

## పాకిస్థాన్ లో భారీ భూకంపం

- **మొదటి పేజీ తరువాయి**

భూకంప తీవ్రత 5.8గా ఉంది. ఈ మధ్యాహ్నం ఒంటి గంటకు భూకంపం సంభవించింది. జమ్మూకశ్మీర్ వరకు భూప్రకంపనలు వచ్చాయి. ప్రాణ, ఆస్తి నష్టాలకు సంబంధించిన వివరాలు వెల్లడి కాలేదు. భూకంపం నేపథ్యంలో పాకిస్థాన్ లో రైళ్ల వేగాన్ని తాత్కాలికంగా తగ్గించారు. అన్ని రైలు సేవలు అంతరాయం లేకుండా కొనసాగుతున్నాయి.

# జమిలి ఎన్నికలపై వెంకయ్యనాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు

**జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది ఉండదన్న వెంకయ్యనాయుడు**

**ఎన్నికల ఖర్చు కూడా ఆదా అవుతుందని వ్యాఖ్య**

**అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేకపోతున్నాయని విమర్శ**

జమిలి ఎన్నికల వైపు కేంద్ర ప్రభుత్వం మొగ్గు చూపుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో జమిలి ఎన్నికలపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఈ అంశంపై మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ జమిలీ ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది కేవలం అపోహ మాత్రమేనని చెప్పారు. ఒకే దేశం – ఒకే ఎన్నికపై తిరుపతిలో మేధావుల సదస్సు జరిగింది. ఈ సదస్సులో ప్రసంగిస్తూ వెంకయ్యనాయుడు ఈ వ్యాఖ్యలు చేశారు. జమిలి ఎన్నికల ద్వారా ఎన్నికల ఖర్చు ఆదా అవుతుందని వెంకయ్యనాయుడు చెప్పారు. ఈ ఎన్నికలను కొన్ని పార్టీలు వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమీ లేదని అన్నారు. అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేక పోతున్నాయని చెప్పారు. పార్టీ ఫిరాయించడం ప్రజాస్వామ్యానికి చేటు అని అన్నారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలోకి జంప్ కావడం సరికాదని వ్యాఖ్యానించారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి కారణంగా సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (PGRS) కార్యక్రమం నిర్వహించబడదు

**జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణణ్**



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 12:** ఏప్రిల్ 14వ తేదిన డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి సంధర్బంగా ప్రభుత్వ సెలవు దినముగా ప్రకటించినందున ఏప్రిల్ 14వ తేది సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం నిర్వహించబడదని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణణ్ తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో జిల్లాకు ప్రథమ స్థానం

**అధికారులను అభినందించిన కలెక్టర్**



**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, ఏప్రిల్ 12 :** ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం పట్ల జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ మొదటి మరియు ద్వితీయ సంవత్సర పబ్లిక్ పరీక్షల ఫలితాలు శనివారం విడుదలైన సంగతి విదితమే. ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలలకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో మొదటి సంవత్సరం జనరల్ మరియు ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో పార్వతీపురం మన్యం జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. అన్ని మేనేజిమెంట్స్ కు సంబంధించి మొదటి సంవత్సరం జనరల్ విభాగంలో జిల్లాకు ఆరవ స్థానం, ద్వితీయ సం.రం జనరల్ విభాగంలో జిల్లాకు ఏడవ స్థానం రావడం పట్ల ఇంటర్మీడియట్ అధికారులను కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంత మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి కలెక్టర్ ఈ సందర్బంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో వచ్చే విద్యా సం.రంలో కూడా మంచి ప్రతిభను కనబరచి, ఉత్తమ ఫలితాలను సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## శ్రీనివాస నగర్ లో పట్టపగలే చోరీ

# 12 తులాల బంగారం మాయం



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 12 :**చోడవరం పట్టణంలో శనివారం పట్టపగలే చోరీ జరిగింది. ఇంట్లో ఎవరు లేని సమయంలో ప్రధాన ద్వారం తలుపుల గేడలు కోసి బీరువాలో గల 12 తులాల బంగారాన్ని కాజేచేశారు. ఈ మేరకు అందిన ఫిర్యాదు పై పోలీసులు కేసు నమోదు చేసి సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితి పరిశీలించారు. వివరాలు పరిశీలిస్తే చోడవరం కోణం గెస్ట్ హౌస్ వెనుక గల శ్రీనివాస్ నగర్ లో నివాసముంటున్న ప్రైవేట్ బ్యాంకు ఉద్యోగి వ%శీ%జారాపు లక్ష్మణరావు భార్యతో కలిసి శనివారం ఉదయం బయటికి వెళ్లి మధ్యాహ్నం నాలుగు గంటలకు ఇంటికి చేరేసరికి ఈ సంఘటన జరిగింది. ప్రధాన ద్వారం గడియ కోసి ఇంట్లోకి చొరబడి బీరువా తాళం పగలగొట్టి అందులో గల 12 తులాల బంగారు వస్తువులను చోరీ చేశారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సిఐ అప్పలరాజు ఆధ్వర్యంలో ఎస్సైలు నాగ కార్తీక్, జోగారావులు సిబ్బందితో సంఘటన చేరుకొని పరిశీలన జరిపారు. క్లూస్ టీం కూడా వచ్చి పరిశీలించారు. అయితే ముందుగా పసిగట్టే చోరీ చేసి ఉంటారని భావిస్తున్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎవరైనా ఊరు వెళ్తే తమకు సమాచారం అందించాలని, అలాగే ఎక్కువ రోజులు క్యాంపులో ఉంటే విలువైన వస్తువులు నగదు భద్రపరుచుకోవాలని సూచించారు. గతంలో కూడా చోడవరంలో పట్టపగలే చోరీలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. అయితే పోలీసులు తీసుకున్న చొరవ మూలంగా చోరీలు అరికట్టగలిగారు. తాజాగా మరల ఈ చోరీలు జరుగుతుండడంతో పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు కలగాలని ఆకాంక్ష వ్యక్తం

**విజయ పజయాలు సర్వసాధారణమని జిజ్ఞాస,ఆసక్తి కలిగి ఉండడం ప్రధానం**

**కళాశాల రోజులను యువత సద్వినియోగం చేసుకోవాలి**

**కేంద్ర పౌర విమాన శాఖామాత్యులు కింజారాపు రామ్మోహన నాయుడు**

**వేడుకగా శ్రీ వృక్ష విద్యాసంస్థల నూతన ప్రాంగ ణ ప్రారంభోత్సవం**







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఏప్రిల్ 12.** :కళాశాల రోజులలో తమ పూర్తి సమయాన్ని చదువులపై దృష్టి పెట్టి తమ అభివృద్ధికి, నూత న ఆవిష్కరణలకు యువత వినియోగించాలని కేంద్ర పౌర విమాన శాఖా మంత్రి కింజారాపు రామ్మోహన నాయుడు అన్నారు. శనివారం కార్ షెడ్ కూడలి, అంతర్జాతీయ క్రికెట్ మైదానం చేరువలో శ్రీ వృక్ష విద్యాసంస్థల నూతన ప్రాంగ ణం జూనియర్ ఇంటర్ కళాశాల ను ప్రారంభో త్సవానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి కింజరా పు రామ్మోహన నాయుడు,రాష్ట్ర టిడిపి అధ్య క్షులు పల్లా శ్రీనివాసరావు, విశిష్ట అతిథులుగా భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు,ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమం డలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు, ప్రభుత్వ విప్.. ఇచ్ఛాపురం నియోజకవర్గ శాసనసభ్య లు బెందాళం అశోక్ బాబు,విశాఖఉత్తర నియో జకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు, ఎన్.ఐ.ఎఫ్.ఎస్. విద్యాసంస్థల అధినేత సునీల్ మహంతి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ వృక్ష విద్యాసంస్థను ప్రారంభించారు.కళాశాల అధినే త, డైరెక్టర్ బీవీ రమణమూర్తి దంపతులకు అభినందనలు తెలిపారు.కేంద్ర మంత్రి కింజారా పు రామ్మోహన నాయుడు మాట్లాడుతూ. శ్రీవృ క్ష విద్యాసంస్థలు విద్యార్థుల భవిష్యత్తుకునాంది పలకాలని ఆకాంక్షించారు.విద్యార్థి భవిష్యత్ జీ వితాన్ని,వ్యక్తిత్వాన్ని నిర్ధారించే సమయంగా కళాశాల రోజులు నిలుస్తాయని అన్నారు.భవి ష్యత్ జీవనానికి కళాశాల విద్య పునాదిఅని, తమ లక్ష్య సాధనకు ఇంటర్మీడియట్ నుండి బలమైన పునాదులు వేసుకోవాలని అన్నారు. నేర్చుకోవాలనే తపన కలిగి ఉండాలని సూచిం చారు. విజయపజయాలు సర్వసాధారణమని జిజ్ఞాస,ఆసక్తి కలిగి ఉండడం ప్రధానమన్నారు. వ్యక్తి జీవితాన్ని మూడు అంశాలు ప్రభావితం చేస్తాయని చెప్పారు. మనిషి మేధస్సుకు కష్టించే తత్వం జోడిస్తే మెరుగైన ఫలితాలు సాధించవ చ్చు అని తెలిపారు. శ్రీ వృక్ష విద్యాసంస్థల విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు కలగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.విద్యార్థులు తమ మేద స్సును,జ్ఞానాన్ని నూతన ఆవిష్కరణలు జరప డానికి వినియోగించాలని సూచించారు. సమా జం పై బాధ్యతను విద్యార్థులకు తెలియజేయా లని అన్నారు. కార్యక్రమంలో 6వ వార్డు టిడిపి అధ్యక్షులు దాసరి శ్రీనివాస్,5వ వార్డ్ అధ్యక్షులు నాగోతి వెంకట సత్యనారాయణ,జపాన్,నమ్మి రమణ,గరే గురునాథ్,కానూరు అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో

# టాపర్ గా నజీర్ భాషా.



**ఏపీఆర్ కళాశాల ప్రధానాచార్యులు రామేశ్వరం.**

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 12–** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో స్థానిక ఏ పీ ఆర్ కళాశాలకు సంబంధించి ద్వితీయ సంవత్సరం విద్యార్థి, తెదేపా నాయకుడు, దివంగత షేక్ నాజర్ వల్లి మనుమడు షేక్ నజీర్ భాషా 1000 మార్కులకు గాను 914 మార్కులు సాధించి టాపర్ గా నిలిచినట్లు ఆ కళాశాల ప్రధానాచార్యుడు రామేశ్వరం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల నుంచి ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 149 మంది పరీక్షకు హాజరు కాగా వారిలో 145 మంది ఉత్తీర్ణులు అయ్యారని, వారిలో షేక్ నజీర్ భాషా 914 మార్కులతో టాపర్ గా నిలిచాడన్నారు. అదే క్రమంలో మొదటి సంవత్సరం విద్యార్థులు 156 మంది పరీక్షలకు హాజరు కాగా 126 మంది ఉత్తీర్ణులు అయ్యారని, 422 మార్కులతో పాంగి ఇస్సాకు టాపర్ గా నిలిచాడని షేక్ నజీర్ భాషా కు 97.32%, పాంగి ఇస్సాకు 81 శాతం మార్కులతో కళాశాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని, వీరిని స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన విద్యార్థులు విద్యా ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

## చింతపల్లి హనుమాన్ జంక్షన్ లో వాహన తనిఖీలు -ఎస్ఐ వెంకటరమణ







**చింతపల్లిపెన్ పవర్ ఏప్రిల్ 12:** చింతపల్లి మండలంలో ట్రాఫిక్ నియంత్రణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు టి జంక్షన్ వద్ద ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎం. వెంకటరమణ మాట్లాడుతూ, వాహనదారులు ప్రయాణించే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. అలాగే, డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ వంటి వాహన ధ్రువపత్రాలు అనివార్యంగా వెంట తీసుకెళ్లాలని సూచించారు. ధ్రువపత్రాలు లేకపోతే వాహనాలపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీలు అదనపు ఎస్పీ నవజ్యోతి మిశ్రా ఆదేశాల మేరకు, సీఐ వినోద్‌బాబు పర్యవేక్షణలో కొనసాగాయన్నారు. తనిఖీల సందర్భంగా వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని వివరించారు. ఇక, యువత అసాంఘిక కార్యకలాపాలు, మత్తు పదార్థాల వాడకానికి దూరంగా ఉండాలని సలహా ఇచ్చారు. ఈ నెల 24 నుంచి 27 వరకు నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతరను దృష్టిలో ఉంచుకుని, సమాజ వ్యతిరేక శక్తుల చొరబాటును నిరోధించేందుకు ముందస్తు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. అలాగే, మన్యం ప్రాంతాల నుంచి మైదాన ప్రాంతాలకు అక్రమంగా గంజాయి తరలింపు జరిగితే, అందుకు సంబంధించి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పూర్తి స్థాయిలో పాల్గొన్నారు.

# కొండవంచుల ప్రధాన రహదారి మరమ్మత్తు పనులకు కృషి చేయండి.

**రహదారి పరమత్తులు నిర్వహించి రవాణా వ్యవస్థను పునరుద్ధరించండి.**

**ఎర్రబొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సత్తిబాబు.**

**చింతపల్లిపెన్ పవర్ ఏప్రిల్ 12:-** ఎర్రబొమ్మల పంచాయతీలో గత కొన్నేళ్లుగా మరమ్మతులకు గురైన పెద్దగెడ్డ నుంచి సాడిక, ఎర్ర బొమ్మల మీదుగా కొండవంచుల వెళ్లే ప్రధాన రహదారి మరమ్మత్తు పనులకు కృషి చేయాలని ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు సెగ్గె సత్తిబాబు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సాధారణ సర్వసభ్య సమావేశానికి అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనూజా రాణి ముఖ్యఅతిథిగా విచ్చేశారన్నారు. ఈ సందర్భంగా తమ పంచాయతీలో గత కొన్నేళు ్లగా పెద్దగెడ్డ, కొండ వంచుల ప్రధాన రహదారి మరమ్మత్తులకు గురై అద్వాన్నంగా తయారు కావడంతో అటువైపుగా తిరిగే ఆర్టీసీ సర్వీసును రద్దు చేశారన్నారు. రహదారి అద్వాన్నం కావడం, ఆర్టీసీ సర్వీసును రద్దు చేయడం, రవాణా సదుపాయం లేకపోవడంతో ఈ పంచాయతీలోనే 19 గ్రామాల ప్రజలు ఏ చిన్న సమస్య వచ్చినా మండల కేంద్రానికి రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యను పార్లమెంటు సభ్యురాలు తనూజ రాణి దృష్టిలో పెట్టడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించిన ఆమె సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.



# 1955లో గూడెం ఒక నియోజకవర్గం:మొట్టడం రాజబాబు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్11:**1955లో గూడెం ఒక నియోజకవర్గంగా ఉండేదని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు గుర్తు చేసారు.గూడెం ప్రాంతం క్రీస్తుశకం 600 నుండి 1572 వరకు తూర్పు చాళుక్యులు,శాతావాహనులు,కళింగ,కాకతీయ,కొండవీటి రాజులు,గొల్కొండ నవాబులు,1773లో ఫ్రెంచ్ వారు,1800 నుంచి 1947 వరకు బ్రిటిష్ పాలన జరిగిందని,బ్రిటీష్ హయాంలోనే 1912 వరకు గొలుగొండ జమీందారులైన భూపతి రాజుల ఆధీనంలో గూడెం ఉండేదని,1912 లో గూడెం ముఠాకు మొట్టడం సోబిలన్ దొరను ముఠదారుగా నియమించారు,ఆయన తర్వాత ఆయన కుమారుడు మొట్టడం వీరయ్యదొర ముఠదారుగా పనిచేశారు.గొలుగొండ జమీందారు చిన్న భూపతి కుమారుడైన శాంతి భూపతితో కలిసి సోబిలన్ దొర బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా 1891లో పోరాటం చేసారు.వీరయ్యదొర 1916-17లలో లాగరాయి పితూరులో ముఖ్యపాత్ర పోషించారని బ్రిటీష్ ప్రభుత్వం రాజవొమ్మంగి పోలీసు స్టేషన్ లో బంధించింది.అల్లూరి సీతారామరాజు రాజవొమ్మంగి పోలీసు స్టేషన్ పై దాడి చేసినప్పుడు ఖైదీగా ఉన్న వీరయ్యదొరను బయటకు తీసుకొచ్చారు.అల్లూరి సీతారామరాజు మన్యంలో గూడెంని, మైదానంలో గొలుగొండని పోరాట కేంద్రాలుగా చేసుకుని పోరాడరని,స్వాతంత్ర్యం అనంతరం 1952లో గొలుగొండని నియోజకవర్గంగా,ద్విసభ్య నియోజకవర్గంగా,1955లో గూడెం నియోజకవర్గంగా ఏర్పాటు చేసారు.1952లో జరిగిన ఎన్నికలలో గొలుగొండ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు1,41,984 మంది కాగా ద్విసభ్య నియోజకవర్గానికి పెదవలస గ్రామానికి చెందిన కంకిపాటి వీరన్న పడాల్ (కెవి పడాల్) కృషికార్ లోక్ పార్టీ (కెఎల్పి) నుండి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఒక ప్రత్యేకత.గొలుగొండ నియోజకవర్గం మొత్తం ఓటర్లు1,41,984 మందికాగా,చెల్లిని ఓట్లు 50,119.కృషికార్ లోక్ పాల్ పార్టీ అభ్యర్థి కె. రామమూర్తి కి 26,513 ఓట్లు,కాంగ్రెస్ అభ్యర్థి పి.ఎల్.పాత్రుడుకి 23,606 ఓట్లు రాగా కె. రామమూర్తి ఎమ్మెల్యేగా గెలుపొందారు.1955 లో ఏర్పాటు చేసిన గూడెం నియోజకవర్గం మొత్తం ఓటర్లు 76,075 మంది కాగా చెల్లిని ఓట్లు 6,936.కృషికార్ లోక్ పార్టీ అభ్యర్థి పి. పెంటయ్యకు 2067 ఓట్లు రాగా ఇండిపెండెంట్ అభ్యర్థి మత్స్యరాస మత్సరాజు 3877 ఓట్లు వచ్చి ఎమ్మెల్యేగా గెలుపొందారు.1962 లో గూడెం నియోజకవర్గం చింతపల్లి నియోజకవర్గమైంది. 1967లో గొలుగొండ నియోజకవర్గం కూడా చింతపల్లి నియోజకవర్గంలో కలిపారు.1967లో పాడేరు నియోజకవర్గం ఏర్పడింది. చింతపల్లి నియోజకవర్గం,పాడేరు నియోజకవర్గంలలో గల కొన్ని మండలాలతో 2009లో పాడేరు నియోజకవర్గం ఏర్పాటయ్యింది.ప్రస్తుత పాడేరు,అరకు నియోజకవర్గాలు 1955 లో గూడెం నియోజకవర్గంలో ఉండేవి.పాడేరు జిల్లా కేంద్రంగా,అరకు జాతీయస్థాయిలో పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందగా గూడెం మాత్రం మండలంగా ఉండిపోవడం బాధాకరమని రాజబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

## గర్భిణులు ఆస్పత్రిలోనే ప్రసవం పొందాలి

- వైద్యాధికారి డీకే హిమబిందు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 12:**గర్భిణులు విధిగా ఆస్పత్రిలోనే ప్రసవం పొందాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమ బిందు అన్నారు.శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు ప్రత్యేక ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గర్భిణులు తొమ్మిది నెలల్లో వైద్యుల సూచన మేరకు చింతపల్లి ఏరియా హాస్పిటల్ కి వెళ్లి స్కానింగ్ చేయించుకోవాలన్నారు. స్కానింగ్ చేయించుకోవడం వల్ల ప్రమాదకరమైన ప్రసవాలను ముందుగా గుర్తించవచ్చునన్నారు. గర్భిణులు క్రమంగా ఆరోగ్య తనిఖీలు చేయించుకుంటూ పోషకాహారం తీసుకోవాలన్నారు. పురిటినొప్పులు ప్రారంభమైన తరువాత ఆస్పత్రికి తరలించడం కంటే గర్భిణులు ప్రసవ సమయానికి పది రోజులు ముందుగా ఆస్పత్రిలో చేరాలన్నారు.చింతపల్లి, గూడెం కొత్త వీధిలో గర్భిణుల వసతి గృహాలు అందుబాటులో ఉన్నాయని, పురిటి నొప్పులు వచ్చేవరకు ఈ వసతి గృహాల్లో వైద్యుల పర్యవేక్షణలో బస చేయాలన్నారు.గర్భిణులకు వసతి గృహంలో పూర్తి స్థాయి సదుపాయాలు, సౌకర్యాలు అందుబాటులోనున్నాయన్నారు.గర్భిణులు,సహాయకులకు భోజన సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు.ప్రతి గర్భిణీ వసతి గృహం సేవలను సంద్వినియోగం చేసుకోవాలన్నారు.గృహాల్లో ప్రసవం పొందడం తల్లి బిడ్డ ఆరోగ్యానికి క్షేమకరం కాదని ఆమె తెలిపారు.

## ఈదురు గాలులకు కూలిన విమల్ డ్రగ్స్ చిమ్ని తప్పిన ప్రమాదం.





**పరవాడ ( పెన్ పవర్) ఏప్రిల్ 12:** జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ లో ఉన్న విమల్ డ్రగ్స్ ఫార్మా లోని పొగ గొట్టం ఈనెల 10న గురువారం ఈదురు గాలులతో కురిసిన వర్షానికి కుప్పకూలింది. ఆ సమయంలో కార్మికుల ఎవరు ఆ ప్రాంతంలో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. చిమ్నీ కూలడంతో విషయం తెలుసుకున్న యాజమాన్యం వెంటనే స్పందించి కార్మికులను అప్రమత్తం చేశారు. చిమ్ని పడిపోవడంతో ఉత్పత్తిపై కొంత ప్రభావం చూపిందని, కొంత నష్టం వాటిల్లిందని యాజమాన్యం వెల్లడించారు.

## ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

- 964 సాధించిన బూరాడ ప్రమీల



**వంగర పెన్ పవర్ ఏప్రిల్ 12:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలు మొదటి సంవత్సరం గాను 68 మంది విద్యార్థినిలు హాజరుకాగా వీరిలో 61 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఇందులో ఫస్ట్ ఎం.పీ.సీ విద్యార్థిని శ్రావ్య 470 మార్కులకు గాను 437 మార్కులు సాధించినట్లు. అలాగే ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం గాను 60 మంది విద్యార్థులు హాజరుకాగా 60 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఇందులో సెకండ్ ఇయర్ బైపిసి టి శ్రావణి. 1000మార్కులకు గాను963 మార్కులు సాధించినట్లు ఇంచార్జ్ ప్రిన్సిపల్ సానపద్మజ తెలిపారు. వంగర కస్తూరిబాయ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలు మొదటి సంవత్సరం గాను 31 మంది విద్యార్థులు పరీక్షలు హాజరుకాగా వీరిలో 31 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయినట్లు అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం నకు గాను 33 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 33 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు అలాగే ద్వితీయ సంవత్సరంలో రమ్య940 మార్కులు సాధించినట్లు కస్తూరిబాయ్ ప్రిన్సిపల్ ఆర్ .రోహిణి తెలిపారు. మద్దువలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు మొదటి సంవత్సరం 107 మంది విద్యార్థులు పరీక్షలు హాజరుకాగా 73 మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం గాను 103 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు హాజరుకాగా వీరిలో 88 మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణులు అయినట్లు ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలోబూరాడ ప్రమీల 964 మార్కులు సాధించినట్లు అలాగే బైపిసి ద్వితీయ సంవత్సరం చిలకలపల్లిరాణి 906 మార్కులు సాధించినట్లు. అలాగే ద్వితీయ సంవత్సరం సీఈసీ వారాడ తరుణ్777 మార్కులను సాధించినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రవిశంకర్ తెలిపారు
.

## హుకుంపేట వారపు సంతలో పీసా మండల కమిటీ నాయకులు తనిఖీలు







**హుకుంపేట పెన్ పవర్ ఏప్రిల్ 12.** హుకుంపేట మండల కేంద్రంలో శనివారం నాడు జరిగే వారపు సంతలో దళారి వ్యాపారులను. మరియు. వ్యాపరస్తులతో హుకుంపేట పిసా మండల కమిటీ సభ్యులు సందర్శించి పర్యవేక్షణలో కొన్ని సలహా సూచనలు వ్యాపారస్తులకు ఇచ్చారు. అలాగే హుకుంపేట వారపు సంతలో క్రయ విక్రయల. నిమిత్తం తెచ్చినటువంటి తెచ్చిన కాఫీ, మిరియాలు, పసుపు, అలాగే ఏజెన్సీలో ప్రాంతంలో పండిస్తున్న పంటలు రైతులకు. గిట్టుబాటు ధర కల్పించాలని అలాగే డిజిటల్ ' కాట "తో ఆదివాసులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదని. హెచ్చరించారు. అలాగే హుకుంపేట.వారపు సంతలో ఉన్న కిరాణా దుకాణాలు దగ్గర ఉన్న వస్తువులు పరిశీలించి కాలం చెల్లిన వస్తువులు. ఉంటే వెంటనే తొలగించాలని కిరాణా దుకాణా దారులను. హెచ్చరించడం. జరిగింది. అలాగే దళారి వ్యాపారస్తులు కూడా అవకతౌకలు జరగకుండా చూసుకోవాలని పిసా కమిటీ తెలియజేశారు. వ్యాపారస్తులు కూడా.సానుకూలంగా స్పందించారు అని పిసా.కమిటీ సభ్యులు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో హుకుంపేట మండల పీసా మండల అధ్యక్షులు,చప్పలి శంకర్రావు,హుకుంపేట పీసా కమిటీ మండలం ప్రధాన కార్యదర్శి జన్ని. వెంకటరమణ, ఉపాధ్యక్షులు సాగోరి.అప్పలకొండ ,
హుకుంపేట. పీసా మండలం కోశాధికారి పాడి. భరత్ కుమార్, పీసా మండలం జాయింట్ సెక్రటరీ చెట్టి. జయరం కుమార్, పీసా కమిటీ సభ్యులు పలాసి. అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## టిటిడి చైర్మన్ ముసుగులో కరుణాకర్ రెడ్డి ఆస్తులు దోచుకున్నారు



టీడీపీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్,ఏప్రిల్ 13 :**కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్ గా ఉన్న సమ యంలో ఎన్ని ఆస్తులు దోచుకున్నారో అందరికి తెలుసు అని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పా ర్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు శనివారం జి ల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొందరలో ప్రతిఫలం అనుభవించడానికి సిద్ధం గా ఉండాలి. గోవుల సంరక్షణ కు టీటీడీ లక్ష లాది రూపాయలు ఖర్చుపెడుతుంది అని అ న్నారు . టీటీడీ గోవుల సంరక్షణ కు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది.టిటిడీ లో గతంలో దోచుకున్న డబ్బులు బయటకు తీయడానికి బోర్డు ఆలో చన చేస్తుందని చెప్పారు,కరుణాకర్ రెడ్డి దోపి డీలు బయటపడతాయని భయపడి ఎదురు దాడి చేస్తున్నారు అని అన్నారు టిటిడి లో జరు గుతున్న అభివృద్ధి ని చూసి కరుణాకర్ రెడ్డి ఓ ర్వలేకపోతున్నారు అని ఎద్దేవా చేశారు టీటీడీ లో గోవుల సంరక్షణ ఎలా జరుగుతుందో కరు ణాకర్ రెడ్డి స్వయంగా వెళ్లి పరిశీలించాలి. భక్తు లకు టీటీడీ అన్ని వసతులు కల్పిస్తుంది అని అన్నారు కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్ ముసు గులో ఆస్తులు దోచుకున్నారు.వైసీపీ నాయకు లు లేనిపోని ఆరోపణలు చేయడం మానుకోవా లి అని హెచ్చరించారు.రాష్ట్రాన్ని అభివృద్ధి చే యడానికి ప్రత్యేక ప్రణాళిక తో సీ.ఎం.చంద్రబా బు ముందుకు వెళ్తున్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో ఎన్ని అరాచకాలు జరిగాయో ప్రజ లకు తెలుసు.అన్ని త్వరలో బయటకు వస్తాయి అని తెలిపారు. సమావేశంలో జిల్లా ఉపాధ్య క్షులు గొంపా సత్యనారాయణ ఉత్తర నియో జకవర్గం నాయకులు వెల్లంకి భరత్పాల్గొన్నారు.

## ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో సత్తా చాటిన కురుపాం విద్యార్థిని లాత్విక...



**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్-12,**ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో కురుపాం కు చెందిన కాదా లాత్విక బై.పి.సి గ్రూప్ లో 1000 మార్కులకు గాను 973 మార్కులు సాధించి సత్తా చాటింది.విద్యార్థిని లాత్విక విశాఖ పట్నం లోనీ ఓ ప్రైవేట్ కళాశాలలో చదువు తుంది.తల్లి అనూరాధ జియ్యమ్మవలస మండలం లోని ప్రభుత్వ పాఠశాల లో ఉపాధ్యాయ రాలిగాను, తండ్రి కాదా మౌళి పాత్రికేయునీ గా విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థిని లాత్విక మంచి మార్కులు సాధించినందుకు పలువురు అభినందనలు తెలిపారు.

## ప్రజా దర్బార్ నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్.



**గుమ్మలక్ష్మీపురం 12. ఏప్రిల్ పెన్ పవర్ :**మండల కేంద్రంలో ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయం శనివారం నాడు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి తమ యొక్క సమస్యల వినతులను ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యులకు సమర్పించారు. ఈ మేరకు ప్రతి ఒక్కరి సమస్యల వినతులను స్వీకరించి న శాసనసభ్యులు తోయక. జగదీశ్వరి తమ సమస్యల పై సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆమె అన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు.

## లబ్బూరు జంక్షన్ వద్ద గంజాయి పట్టివేత

- 50వేల విలువ గల పదికిలోల గంజాయి అక్రమ రవాణ.
- గంజాయిస్వాధీనం, ఇద్దరు నిందితులు అరెస్ట్.
- ముంచంగిపుట్టు ఎస్సై జే రామకృష్ణ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 12.**మండలంలో గల జోలపుట్టు పంచాయితీ లబ్బూరు జంక్షన్ వద్ద అక్రమంగా తరలిస్తున్న 10 కేజీల గంజాయి పట్టుబడిందని, గంజాయిని సీజ్ చేసి ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించమని ముంచంగిపుట్టు ఎస్సై జే రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన పాత్రికేయులకు తెలిపిన వివరాల ప్రకారం ఒడిస్సా రాష్ట్రం, కలహండి జిల్లా, పట్న బ్లాక్, ఉక్కల, గొంటిగూడ గ్రామాలకు చెందిన హేమంత నాయిక్ (38), బైలోచన్ నాయిక్(51) అను వారు గ్లామర్ ద్విచక్ర వాహనం కేరేజ్ బాక్స్ మీద అక్రమంగా తరలిస్తున్నా 10 కిలోల గంజాయిని లబ్బూరు జంక్షన్ వద్ద శుక్రవారం సాయంత్రం తమ సిబ్బందితో పట్టుకున్నామన్నారు. వారి వద్ద నుంచి గంజాయితో పాటు ఓడి 08%జూ%4326 నెంబరు గల గ్లామర్ బైక్, రెండు ఫోన్లు స్వాధీనం చేసుకుని నిందితులిద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించమన్నారు. ఇదే కేసులో నిందితుడుగా ఉన్న ఒడిస్సా రాష్ట్రం, పనసపుట్టు గ్రామానికి చెందిన దెబ హంతల్ పరారీలో ఉన్నాడని త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు. గంజాయి అందిస్తున్న వ్యక్తుల గూర్చి అలాగే ఎవరికి గంజాయి చేరుతుంది అనే విషయాలపై దర్యాప్తు చేసి వారిని కూడ త్వరలో అరెస్టు చేస్తామని అన్నారు. తమకు అందిన ముందస్తు ఖచ్చితమైన సమాచారంతోనే గంజాయిని పట్టుకున్నామని, 10 కిలోల గంజాయి విలువ సుమారు 50వేల రూపాయాలు ఉంటుందన్నారు. ఎవరైనా గంజాయి సాగు చేస్తున్న, రవాణా చేసిన, గంజాయి కలిగి ఉన్న, అమ్ముకున్న అటువంటి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



**వంగర పెన్ పవర్ ఏప్రిల్ 12 :** మండలంలో వంగర. సంగాం మడ్డువలస. మగ్గురు. అరసాడ .నీలయ్యవలస. మద్ది వలస. తదితర గ్రామాల్లో ఉన్న శ్రీ అభయాంజనేయ దేవాలయాల్లో శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆ గ్రామాల్లో ఉన్న హనుమాన్ దేవాలయాలు భక్తులతో కళకళలాడేవి. భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తూ స్వామివారికి అతి ప్రీతికరమైన అప్పాలు గారెలు ప్రసాదంగా పెట్టి స్వామివారికి పూలమాలతో తమలపాకులతో స్వామివారిని అలంకరించారు. స్వామివారికి.భక్తులు అది శ్రద్ధ తోపూజించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో...

**పార్వతీపురం మన్యం జిల్లా ప్రభంజనం**

**సత్తా చాటిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు**

**రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ స్థానం లో నిలిచిన జిల్లా**

**ప్రథమ సంవత్సరం లో 70%, ద్వితీయ సంవత్సరం లో 81% ఉత్తీర్ణత**

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, ఏప్రిల్ 12 :**మూడేళ్ల క్రితం ఏర్పడిన పార్వతీపురం మన్యం జిల్లాలో విద్యా పరిమళాలు విరబూస్తున్నాయి. విద్యార్థులు తమ సత్తా చాటుతున్నారు. శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో అనూహ్య ఫలితాలు నమోదయ్యాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు తమ సత్తా చాటారు. ప్రథమ సంవత్సరంలోనూ 70%, ద్వితీయ సంవత్సరంలో 81% ఫలితాలు నమోదు కావటమే ఇందుకు తార్కాణం. 26 జిల్లాల్లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఫలితాల్లో, పార్వతీపురం మన్యం జిల్లా ప్రథమ స్థానంలో నిలదొక్కుకుంది. మునుపటి ఏడాది పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో ఉండగా, గత ఏడాది ఇంటర్మీడియట్ ఒకేషనల్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన విషయం విధితమే. శనివారం విడుదలైన పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు తమ సత్తా నిరూపించాయి. వీటిలో మన్యం జిల్లాలో ఉన్న 14 ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లో రికార్డు స్థాయిలో ఫలితాలు నమోదు అయ్యాయి. మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో జిల్లాలో అన్ని యాజమాన్యాల పరిధిలో నిర్వహిస్తున్న జూనియర్ కళాశాల నుండి ప్రథమ సంవత్సరంకుగాను 8315 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 6582 మంది ఉత్తీర్ణులయ్యారు. 79% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరంకుగాను ఎనిమిది,8,318 మంది విద్యార్థులు హాజరవ్వగా, 7,065 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 84.9% ఉత్తీర్ణత నమోదయింది. ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి జిల్లాలో సాధించిన ఈ ఉత్తీర్ణత, రాష్ట్రస్థాయిలో గణాంకాల పరంగా 6వ స్థానంలో,7వ స్థానంలోనూ నిలిచాయి.

**వివిధ యాజమాన్యాల పరిధిలో కళాశాలల ఉత్తీర్ణత శాతాలు ఇలా..**

ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ప్రథమ సంవత్సరానికి గాను 1937 మంది విద్యార్థులు హాజరు కాగా, 1349 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 70 శాతం ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 1605 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వీరిలో 1294 మంది ఉత్తీర్ణులయ్యారు. 81% ఉత్తీర్ణత నమోదయింది. రాష్ట్రస్థాయి గణాంకాలతో పోల్చితే ప్రభుత్వ జూనియర్ కళాశాలల పరంగా, ఇవే అత్యధిక%శీ%. హై స్కూల్ ప్లస్ నుండి ప్రథమ సంవత్సరంలో 70 మంది విద్యార్థ హాజరు కాగా 54 మంది ఉత్తీర్ణులయ్యారు. 71.7% ఉత్తీర్ణత నమోదయింది. కేజీబీవీ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం నుండి 295 మంది విద్యార్థులు హాజరు కాగా, 276 మంది ఉత్తీర్ణులయ్యారు. 93.5% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 244 మంది పరీక్షలు హాజరు కాగా, 237 మంది ఉత్తీర్ణులయ్యారు. 97.1% ఉత్తీర్ణత నమోదయింది. ఏపీ మోడల్ జూనియర్ కళాశాలలో ల్లో ప్రథమ సంవత్సరం నుండి 345 మంది హాజరు కాగా, 284 మంది ఉత్తీర్ణులయ్యారు. 82.3% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరం సంబంధించి 227 మంది హాజరు కాగా, 209 మంది ఉత్తీర్ణులు అయ్యారు. 92 శాతం ఉత్తీర్ణత నమోదయింది. ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం నుండి 286 మంది విద్యార్థులు హాజరు కాగా 264 మంది ఉత్తీర్ణులయ్యారు. 92.3% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరం నుండి 220 మంది విద్యార్థులు హాజరుకాగా, వీరిలో 212 మంది ఉత్తీర్ణులయ్యారు. 96.3% ఉత్తీర్ణత నమోదయింది. ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలల్లో, ప్రథమ సంవత్సరం నుండి 947 మంది హాజరు కాగా, 920 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 97.1% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరం నుండి 941 మంది విద్యార్థులు హాజరు కాగా, వీరిలో 930 మంది ఉత్తీర్ణులయ్యారు. 98.8% ఉత్తీర్ణత నమోదయింది. ప్రైవేట్ ఆన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరం నుండి 1987 మంది విద్యార్థులు హాజరు కాగా 1372 మంది ఉత్తీర్ణులయ్యారు. 69% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 2098 మంది విద్యార్థుల పరీక్షలకు హాజరు 1727 మంది ఉత్తీర్ణులయ్యారు. 82.3% ఉత్తీర్ణత నమోదయింది.

**ఒకేషనల్ విభాగంలో ఉత్తీర్ణత శాతం ఇలా...**

ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కేజీబీవీ జూనియర్ కళాశాలలు, ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ అనైడెడ్ జూనియర్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరానికి సంబంధించి 2,448 మంది విద్యార్థులు హాజరు కాగా, 2,063 మంది ఉత్తీర్ణులయ్యారు. 84.2% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 2,564 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 2,218 మంది ఉత్తీర్ణులయ్యారు. 86.5 % ఉత్తీర్ణత నమోదయింది. ఇదిలా ఉండగా.. సెకండ్ ఇయర్ పరీక్షలకు ప్రైవేట్ గా వివిధ యాజమాన్యాల జూనియర్ కళాశాల నుండి 294 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 163 మంది ఉత్తీర్ణులయ్యారు. 55.4% ఉత్తీర్ణత నమోదయింది. ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ కోర్సులకు ప్రైవేట్ గా 125 మంది హాజరు కాగా, వీరిలో 75 మంది ఉత్తీర్ణులయ్యారు. 60 శాతం ఉత్తీర్ణత నమోదయింది.

# ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతలో మిశ్రమ ఫలితాలు







**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 12:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్మీడియట్ పరీక్షల్లో మిశ్రమ ఫలితాలు లభించాయి.గూడెం కొత్త వీధిలోని గురుకుల కళాశాలలో 114 మంది పరీక్షలు రాయగా 133 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం 162 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా 160 మంది ఉత్తీర్ణత సాధించారు.ప్రథమ సంవత్సరం విద్యార్థిని పాంగి దీప 416 మార్కులతో, ద్వితీయ సంవత్సరం విద్యార్థిని పి దుర్గా రాజేశ్వరి 940 మార్కులతో గురుకుల కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచారు. మొదటి సంవత్సరం 92 శాతం, ద్వితీయ సంవత్సరం 99 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే కస్తూర్బా గాంధీ విద్యాలయం నుంచి ప్రథమ సంవత్సరం 37 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 32 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం 35 మంది పరీక్షలు రాయగా 35 మంది ఉత్తీర్ణులై 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరం 89 శాతం ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్బా విద్యాలయం నుంచి ద్వితీయ సంవత్సరం విద్యార్థిని జి.స్వీటీ 84 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారు. మొదటి సంవత్సరం నుంచి సాగిన సింధుతులాని 382 మార్కులతో కస్తూర్బా గాంధీ విద్యాలయంలో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీలకు గురుకుల కళాశాల ప్రిన్సిపల్ వరలక్ష్మి, కస్తూర్బా గాంధీ విద్యాలయం ప్రత్యేక అధికారిణి నాగలక్ష్మి అభినందించారు.

# నాటు సారతో ఒకని అరెస్టు



**చోడవరంపెన్ పవర్ ఏప్రిల్ 12:**నాటు సార కలిగి ఉన్న ఒక వ్యక్తిని చోడవరం ఎక్సైజ్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. చోడవరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.వి పాపనాయుడు ఆధ్వర్యంలో నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా స్టేషన్ పరిధిలో గల దేవరాపల్లి మండలం బేతపూడి గ్రామంలో నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 16 లీటర్ల నాటుసారా కలిగి ఉన్న అదే గ్రామానికి చెందిన ఉగ్గిన శివ ను అరెస్ట్ చేసి చోడవరం కోర్ట్ కు తరలించారు.

# భావితరాలకు ఎన్టీఆర్ ఒక స్ఫూర్తి“

- “సమాజమే దేవాలయం - ప్రజలే నా దేవుళ్ళు”
- ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వ అధికారికంగా నిర్వహించాలి
- భావితరాలకు ఎన్టీఆర్ ని ఒక స్ఫూర్తిగా చేయ గలరని ముఖ్యమంత్రి చంద్రబాబు కు తెలుగు శక్తి విజ్ఞప్తి
- చేబ్రోలు కిరణ్ ను అరెస్టు చేసిన విధంగానే వైయస్ జగన్ అరెస్టుకు డిమాండ్
- 12 ఏళ్లుగా బెయిల్ పై ఉన్న ఏకైక అరాచక శక్తి వైయస్ జగన్
- మండపేట శాసనసభ్యులు వేగుల జోగేశ్వర రావు కు
- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వినతి



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, ఏప్రిల్ 12 :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆధ్యాత్మికపరమైన తేదీలతో పాటు ప్రముఖుల, వర్ధంతి జయంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించేం దుకు ఒక జాబితా విడుదల చేసిందన్నారు. ఈ జాబితాలో ఎన్టీఆర్ పేరు కూడా చేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కు తెలుగు శక్తి విజ్ఞప్తి

అట్టడుగు, బడుగు బలహీన వర్గాల ప్రజలు సం క్షేమానికి అనేక పథకాలు అమలుచేసి, స్వచ్ఛ మైన, సమర్థవంతమైన పాలనతో తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచం నలుమూలలా వ్యాప్తి చేసిన మహానుభావుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు డా? నందమూరి తారక రామారావు అని శనివారం ఉదయం.డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట శాస నసభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు ను క్యాంపు కార్యాలయంలో కలిసి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వినతి పత్రం అందజేశారు. ఎన్టీఆర్ ఆత్మగౌరవం దినోత్సవం పై చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వ రరావు ను ఈ సందర్భంగా రామ్ కోరారు.

శాసనసభ్యులు వేగుల జోగేశ్వరరావు స్పంది స్తూ తప్పకుండా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకె ళ్తానని హామీ ఇచ్చారు. అనంతరం బి.వి.రామ్ శాలువాతో సత్కరించారు.మీడియాతో రామ్ మాట్లాడుతూ తెలుగువారిని మద్రాసీలుగానో, దక్షిణాదివారిగానో వ్యవహరిస్తూ, అప్పటి కేంద్ర పాలకులు ప్రజాభిప్రయానికి విరుద్ధంగా ఇష్టాను సారంగా వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన సందర్భం లో తెలుగు ప్రజలను చైతన్యపరిచి, తెలుగుదే శం పార్టీ స్థాపించి, కేవలం 9 నెలల వ్యవధిలోనే అఖండ విజయం సాధించి, తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేసి, ప్రజారంజకమైన పాలన అందించి, ప్రజలు ముఖ్యమంత్రిగానే కాకుండా, భారతదేశ రాజకీయ యవనికపై ఏక పార్టీ పెత్తనానికి చెల్లుచీటు పాడి ప్రాంతీయ శక్తులతో సంకీర్ణ రాజకీయ వ్యవస్థకు నాంది పలికి “నేషనల్ ఫ్రంట్” స్థాపనతో దేశరాజకీయ దిశానిర్దేశాన్ని మార్చి, చరిత్రలో నిలిచిపోయిన మహానుభావుడు స్వర్గీయ డా? ఎన్టీఆర్ గారేనన్న విషయం సవినయంగా మనవి చేసుకుంటున్నాను. అటువంటి మహా వ్యక్తి జన్మదినమైన మే 28వ తేదీ తెలుగు ప్రజలు అందరూ గుర్తించుకొనే విధముగా “తెలుగుజాతి ఆత్మగౌరవం దినోత్సవం” గా జరుపుకోవటం ద్వారా ఆ మహానుభావునికి నిజమైన నివాళిగా అని తెలియజేసుకుంటున్నాను. ప్రభుత్వ కార్యక్రమంగా ప్రకటించడం వలన ఆరోజు అన్ని ప్రభుత్వ శాఖలు, కార్యాలయాలలో తెలుగుజా తి గొప్ప వ్యక్తికి మహానివాళిగా భావించవచ్చు అని అన్నారు. అలాగే భావితరాలకు ఎన్టీఆర్ ని ఒక స్ఫూర్తిగా చేయగలరని ప్రభుత్వానికి మనవి చేసుకుంటున్నాను.పోలీసులు పారదర్శకతను చాటుకున్నారు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సతీమణి భారతి పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐటీడీపి కార్యకర్త చేబ్రోలు కిరణ్ కుమార్ ను పోలీసులు అరెస్ట్ చేయడం ద్వారా పోలీసులు తమ పారద ర్శకతను చాటుకున్నారని తెలుగు శక్తి అధ్య క్షుడు బి.వి.రామ్ అభినందించారు. మరి పోలీ సులను గుడ్డలు ఊడదీసి కొడతానని, చంద్రబా బును తుపాకీతో కాల్చాలని చెప్పడంతో పాటు అనేక సందర్భాలలో అభ్యంతర వ్యాఖ్యలు చేసి న వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎప్పుడు అరెస్టు చేస్తారని రామ్ ప్రశ్నించారు. వైయస్ జగన్మోహ న్ రెడ్డి తక్షణమే అరెస్టు చేసి జైలుకు పంపాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశంలోనే ఆ మాట కొస్తే ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా 12 సంవత్సరాలుగా బెయిలుపై ఉన్న వ్యక్తి వై యస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని పేర్కొన్నా రు. చేబ్రోలు కిరణ్ కుమార్ లాంటి వ్య క్తులు అనుచిత రీతిలో వ్యాఖ్యలు చేయడానికి కార ణం పరిశీలిస్తే వైయస్ జగన్ అండ్ కో అని రామ్ ఆరోపించారు. ఐదేళ్లపాటు ప్రజలను పీ డించుకుతున్న వైసీపీ పాలనలో అంబటి రాం బాబు, కొడాలి నాని, పేర్ని నాని, ఆర్కే రోజా .. వీరందరినీ మించి శాసన సభ స్పీకర్ గా బాధ్య తాయుత స్థానంలో కొనసాగిన తమ్మినేని సీతా రాం తమ స్థాయిని మరిచి చేసిన అనుచిత వ్యాఖ్యలు అన్ని ఇన్ని కావన్నారు. చేబ్రోలు కిరణ్ కుమార్ అరెస్ట్ చేసి.. వాహనంలో పోలీసు లు తరలిస్తున్న సమయంలో హడావుడి చేసి ఒక పోలీసు అధికారి చేతిలో చెంపదెబ్బ తిన్న మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ నిర్వాకం పై వచ్చి న ఆరోపణలు కోసం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఇవన్నీ ఒక్క ఎత్తు అయి తే.చంద్రబాబు నాయుడు పై అసెంబ్లీలో అత్యం త అవమానకరంగా వ్యవహరించి కన్నీరు పెట్టిం చిన విషయాన్ని తెలుగు ప్రజలెవరూ మర్చిపో లేరన్నారు. ఇంతటి అరాచకానికి కారకులైన ప్రతి ఒక్కరిని అరెస్ట్ చేసి జైలుకు పంపాల్సిన అవసరం ఉందన్నారు. కిరణ్ కుమార్ పట్ల వ్య వహరించిన విధంగానే పోలీసులు.. అనుచి త వ్యాఖ్యలు చేసిన వైయస్ జగన్ తో పాటు అంబటి రాంబాబు, పేర్ని నాని, కొడాలి నాని, ఆర్కే రోజా, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారామ్ ను అరెస్ట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.

రసీదు కాదు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి

పోలీసులను గుడ్డలు ఊడదీసి కొడతానని చెప్పిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి పై తాను గాజువాక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని రామ్ తెలిపారు. అయితే తాను చేసిన ఫిర్యాదుకు గాను రసీదు ఇచ్చార న్నారు. అయితే రసీదు కాకుండా తక్షణమే వైయస్ జగన్ పై ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు.

# 2025 ఇంటర్ ఫలితాలలో శ్రీ వివేకానంద ప్రభంజనం

**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 12:**శ్రీ వివేకానంద విద్యాసంస్థల ఆధ్వర్యంలో నడపబడుతున్న ఈ వివేకానంద జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో చదువుతున్న గాడి భవాని (బుచ్చయ్యపేట) 1000 కి 986 మార్కులతో చోడవరం మండలంలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. బైపీసీ విభాగంలో చోడవరం కు చెందిన బండి నవ్యత 1000కి 975 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. అంతేకాక 900 కు పైబడి 7 గురు విద్యార్థులు సాధించారు.

ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 470 కి గాను 463 మార్కులతో %జష్త్ర%.వందన (కవ్వగుంట), %జీ%.లాస్యశ్రీ ( గోవాడ), %జష్త్ర%. శిరీష (గోవాడ) కైవసం చేసుకున్నారు.

బైపీసీ విభాగంలో %ఎ% .భూమిక (దిబ్బపాలెం) 440 మార్కులకు గాను 427 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచింది. అంతేకాక 400 మార్కులు పైబడి 16 మంది విద్యార్థులు సాధించారు.

ఇటువంటి మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి సమాజానికి ఉపయోగపడే పౌరులను తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ %ూ% రామారావు గారు, %ూ - జష్త్ర% .దేవుడు నాయుడు గారు , %వీ%. శంకర్ గారు మరియు అధ్యాపక బృందం.




# విశాఖ ను సినీ హబ్ గా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి

- స్టూడియో స్థాపనకు అల్లు అరవింద్ లాంటి స్టార్ ప్రొడ్యూసర్ల ఆసక్తి
- ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కి భూమి కేటాయి స్తాం
- భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు





**భిమిలి, పెన్ పవర్, ఏప్రిల్ 12 :**సినిమా పరిశ్రమను తరలించడం ద్వారా విశాఖ ను సినీ హబ్ గా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరా వు చెప్పారు. హైదరాబాద్ లో సినీ పరిశ్రమ కు కేరాఫ్ అడ్రస్ గా ఉన్న ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను విశాఖలో ఏర్పాటు చేయడం కూడా దీనికి ఒక కారణంగా పేర్కొన్నారు. కేవలం ఒక క్లబ్ గానే కాకుండా సినీ సాంకేతిక నిపుణులకు ఇక్కడ శిక్షణ ఇవ్వాలన్న ఆలోచన ఉందని తెలిపారు. తిమ్మాపురం సమీపంలోని ఫిల్మ్ నగర్ సెంటర్ ను శనివారం సందర్శించిన ఆయన తనను కలిసిన మీడియాతో మాట్లా డారు. తగిన మౌలిక సౌకర్యాలు కల్పిస్తే విశాఖ రావడానికి అనేకమంది నటీనటులు ఆసక్తి చూపిస్తున్నారని, ప్రభుత్వం ఆ దిశగా ప్రయ త్నాలు మొదలు పెట్టిందన్నారు. అల్లు అరవింద్ వంటి స్టార్ట్ ప్రొడ్యూసర్ లు స్టూడియో స్థాపనకు ఆసక్తి చూపిస్తున్నారని చెప్పారు. ప్రపంచంలో ఏ క్లబ్ లో లేని విధంగా ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంట ర్ కోర్ కమిటీ సభ్యుల తదనంతరం వారి వార సులు ఆ పదవుల్లో ఉండేలా నిబంధనలు మార్చుకున్నారని విమర్శించారు. విశాఖలో ప్రతిష్టాకరమైన వాల్తేర్ క్లబ్, గోల్ఫ్ క్లబ్, సెంచరీ క్లబ్ వంటి క్లబ్ లు అనేక ఏళ్లుగా నడుస్తున్నా, ఫిల్మ్ నగర్ సెంటర్ లా ఎప్పుడూ వివాదాస్పదం కాలేదన్నారు.ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కోసం గతంలో తొట్లకొండపై ప్రభుత్వమిచ్చిన 10 ఎకరాల భూమిపై పురావస్తు శాఖ అభ్యంతరం వ్యక్తపరచడంతో వెనక్కి తీసుకున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సినీ పరిశ్రమకు చెందిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో చర్చించి సెంటర్ కు అవసరమైన భూమిని కేటాయించేలా చేస్తామని హామీ ఇచ్చారు.వైసీపీ హయంలో రాజకీయ పునరా వాస కేంద్రంగా మార్చేశారు,వైసీపీ హయంలో ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను రాజకీయ పునరావాస కేంద్రంగా తయారు చేశారని గంటా మండిపడ్డారు. ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే గా తనపై ఉందన్నారు. మధ్యతరగతికి సైతం అందుబాటులో ఉండేలా సభ్యత్వ రుసుం నిర్ణయించిన సెంటర్ లో ఎలాంటి వివాదాలు లేకుండా ఉండాలనే ఆలోచనతో పాత కమిటీని రద్దు చేసి, కొత్తగా ఎన్నికలకు వెళ్లాలని సభ్య లు నిర్ణయించారని వివరించారు. రాజకీయాల కు, గ్రూపులకు తావు లేకుండా ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను అభివృద్ధి చేస్తామన్నారు. ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ విశాఖ అధ్యక్షుడిగా, ఐటీ అసోసియేషన్ అధ్యక్షుడిగా పని చేసిన అనుభవం తనకుందని, ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను ఉన్నతమైన క్లబ్ గా తీర్చి దిద్దాలనే ఉద్దేశంతో అధ్యక్షుడిగా పోటీలో నిలిచానని తెలిపారు.

# జై భీమ్ సంఘానికి ఎలక్ట్రికల్ మెటీరియల్..

**అందించిన వార్డు అధ్యక్షుడు నారపల్లి సత్తిరాజు**






**గోపాలపట్నం, పెన్ పవర్, ఏప్రిల్ 12 :** జీవీఎంసీ 91వ వార్డు, ఈ బ్లాక్, లక్ష్మీనగర్, జై భీమ్ సంక్షేమ సేవా సంఘానికి, డాక్టర్ అంబేద్కర్ కళావేదిక మరమ్మతుల కొరకు బిల్డింగ్ న్యూ ఎలక్ట్రికల్ వైరింగ్, బిల్డింగ్ కి పెయింటింగ్, మరియు అంబేద్కర్ కళావేదికకు రెండు బాత్రూములను వార్డు అధ్యక్షుడు నారపల్లి సత్తిరాజు ఏర్పాటు చేశారు. జై భీమ్ సంక్షేమ సేవా సంఘం ఏర్పాటు చేయమని కోరగా వెంటనే స్పందించి ఎలక్ట్రికల్ వైరింగ్ చేయుటకు ఎలక్ట్రికల్ మెటీరియల్ మరియు సిబ్బందిని వెంటనే పంపించారు. అలాగే వైట్ వాష్ కూడా వేయిస్తానని చెప్పారు. అంబేద్కర్ జయంతి తర్వాత బాత్రూమ్స్ ఏర్పాటు చేస్తానన్నారు. అందుకు జై భీమ్ సంక్షేమ సేవా సంఘం ముఖ్య కార్యదర్శి బండి దుర్గేష్ మరియు తులసిరావు, ప్రసాద్, సంజీవ, సత్యకల, గంగరాజు, వెంకట్, కృపామని కృష్ణమూర్తి ఎమ్మెల్యేకి మరియు సత్యరాజుకి ధన్యవాదాలు తెలియజేశారు. అంబేద్కర్ సంఘం కార్యదర్శి బండి దుర్గేష్ అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే ఆదేశాలతో వార్డ్ అధ్యక్షులు వెంటనే స్పందించినందుకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేశారు.

# భక్తుల మనోభావాలను దెబ్బతీసిన ఇద్దరు బాల నేరస్తులు అరెస్ట్



**అనకాపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 12 :** సామాజిక మాధ్యమాలలో అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పిసినికాడ గ్రామంలో శివాలయం వద్ద, ఇద్దరు వ్యక్తులు వికృత చేష్టలతో భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్న వీడియో వైరల్ అయినా ఈ సంఘటన గతంలో 2018 ఏప్రిల్ 10న జరిగింది. ఈ సంఘటనపై అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌లో క్రైం. నెం.52/2018, యు/ఎస్ 153(ఏ), 295(ఏ) ఆర్/డబల్యు 34 ఐపిసి మరియు 66 ఐటి చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. తదుపరి దర్యాప్తులో అనకాపల్లి రూరల్ పోలీసులు ఇద్దరు బాల నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారిని 2018 ఏప్రిల్ 16న గౌరవ 2వ అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు మరియు బాల నేరస్తుల కోర్టు, విశాఖపట్నం ముందు హాజరుపరచగా, కోర్టు ఆదేశాల మేరకు జువనైల్ హొమ్‌కు తరలించారు. అనంతరం 2018 నవంబర్ 22న కోర్టు వారు నిందితులకు శిక్ష విధించారు. ఇటీవల వైరల్ అవుతున్న వీడియో గత సంఘటనకు సంబంధించింది. వాస్తవాలు తెలుసుకోకుండా, ఈ వీడియోను ప్రస్తుత ఘటనగా చెబుతూ సామాజిక మాధ్యమాలలో షేర్ చేయడం, కామెంట్లు చేయడం వల్ల ప్రజల్లో అపోహలు కలుగుతున్నాయన్నారు. అందువల్ల, ప్రజలు వాస్తవాలు తెలుసుకోకుండా ఎవరూ ఎటువంటి వీడియోలు షేర్ చేయవద్దని, చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో అనకాపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి.అశోక్ కుమార్ తెలిపారు.

# హనుమాన్ శోభాయాత్రను ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





**గోపాలపట్నం, పెన్ పవర్, ఏప్రిల్ 12 :** హైందవ ధర్మ స్ఫూర్తితో గోపాలపట్నం నుండి ఆర్కే బీచ్ వరకు జరిగే హనుమాన్ శోభాయాత్రను ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పెపథకం శెట్టి గణబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో హైందవ ధర్మ వీరులు మరియు హిందువులు పలువురు పాల్గొన్నారు.

# ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో సత్తా చాటిన వసుపరిజోయసి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 12:** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం పెద్దమాకవరం గ్రామానికి చెందిన వసపరి జోయసి ద్వితీయ ఇంటర్మీడియట్ ఫలితాలలో సత్తా చాటింది. వసపరి బాలకృష్ణ, సువర్ణ కుమారి ల కుమార్తె అయిన జోయస్సి అనకాపల్లి జిల్లా, కశింకోట మండలం తాళ్లపాలెం సోషల్ వెల్ఫేర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివారు. వృత్తిరీత్యా బాలకృష్ణ గూడెం కొత్త వీధి మండలంలో ఉంటూ తన కుమార్తెను తాళ్లపాలెం సోషల్ వెల్ఫేర్ కళాశాలలో చదివిస్తున్నారు. జోయసి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో కూడా కాలేజీ టాపర్ గా నిలిచారు. ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 967 మార్కులతో కాలేజీ టాపర్గా నిలిచారు. దీంతో ఆమెను కుటుంబ సభ్యులు, కళాశాల యాజమాన్యం అభినందిస్తున్నారు.

# విద్యుత్రంగ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా పోరాడాలి.





సి.ఐ.టి.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింహరావు పిలుపు.

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 12** :విశాఖపట్నం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో విద్యుత్ రంగం ప్రైవేటీకరణ ఆపాలని, కాంట్రాక్ట్ కార్మికుల్ని రెగ్యులర్ చేయాలని సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకి ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. నరసింగరావు హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తుందని, గత ప్రభుత్వం విద్యుత్ రంగానికి నష్టం కలిగించే ఒప్పందాలను, ప్రజలపై భారాల పెంచే చర్యలు చేపట్టిందని.దీనికి వ్యతిరేకంగా అధికారంలోకి వస్తే విద్యుత్ రంగంలో జరిగిన అక్రమాలను వెలికి తీసి రద్దు చేస్తామని, ప్రజలపై భారాల మోపం అని తెలుగుదేశం పార్టీ చెప్పిందని. దీనికి భిన్నంగా ఈ పది నెలల కాలంలో ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో 15వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారాల మోపిరని, గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సేకి తో ఒప్పందం చేసుకొని విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచిందని.ఈ ఒప్పందవలన రాష్ట్ర ప్రజలపై 32 వేల కోట్ల రూపాయలు భారా లు పడ్డాయని దీని రద్దు చేయాల్సింది పోయి తెలుగుదేశం ప్రభుత్వం సేకి ఒప్పందం రద్దు చేయడం కుదరదు అని అంటుందని. తెలుగుదే శం ప్రభుత్వం మద్దతుతోటే కేంద్ర బిజెపి ప్రభు త్వం అధికారంలో ఉందని. కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకి జరిగిన ఒప్పందాన్ని రద్దు చేయాలని కానీ అదే ఒప్పందాన్ని కొనసాగిస్తున్నారు, అంటే కార్పొరేట్ కంపెనీల లబ్ధి కోసమే తెలుగుదేశం ప్రభుత్వం ఒప్పందాలను కొనసాగిస్తుందని. నాడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ తో స్మార్ట్ మీటర్లు ఒప్పందాన్ని కుదు రుచుకుందని అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్లు రద్దు చేస్తామని,స్మార్ట్ మీటర్ లు బిగిస్తే పగలగొ ట్టండని ప్రగల్భాలు పలికిన తెలుగుదేశం అదే స్మార్ట్ మీటర్లని ఇంటింటికి బిగించే చర్యలు చేప డుతుందని. దేశవ్యాప్తంగా విద్యు త్తు రంగ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు జరుగుతున్నాయని. చండీగర్, మహారాష్ట్ర , కాశ్మీర్ వంటి చోట్ల విద్యుత్ ఉద్యోగులు, ప్రజలు ఐక్యంగా పోరాడి విద్యుత్ రం గాన్ని రక్షించుకుం టున్నారని. 85 లక్షల కోట్ల విలువైన ఆస్తులున్న విద్యుత్తు రంగాన్ని కార్పొ రేట్ కంపెనీలు కట్టబె ట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం పావులు కదుపుతుం దని.విద్యుత్ రంగాన్ని రక్షించుకోవాల్సిన బా ధ్యత విద్యుత్ ఉద్యోగులతో పాటు రాష్ట్ర ప్రజ లపై కూడా ఉందని అన్నారు. విద్యుత్ శాఖలో కాంట్రాక్ట్ కార్మికులు దుర్భరమైన పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారని. ప్రతి సంవత్సరం వందల మంది కాంటాక్ట్ కార్మికులు కరెంట్ షాక్ గురై ఉద్యోగులు మరణిస్తు న్నారని, కాంట్రాక్ట్ కార్మి కులకి భద్రత లేకుండా పోతున్నదని.పీస్ రేటు కాంట్రాక్టు పేరు ఉద్యోగుల శ్రమనే దోచుకుంటు న్నారని షిఫ్ట్ ఆపరేటర్లు కంప్యూటర్ ఆపరేటర్లు లీడర్ లైన్మెన్లు సచివాల యం జేఎల్‌ఎంలు త క్కువ వేతనాలతో పని చేస్తున్నారని స్టోర్స్ లో పనిచేస్తున్న హమాలీలు, మీటర్ రీడర్లు పీస్ రేట్ పద్ధతి తో తక్కువ వేతనాలు పొందుతున్నారని స్మార్ట్ మీటర్లు రావడం వలన మీటర్ మీటర్ రీడర్ల భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారైందని ఈ నేపథ్యం లో యూనియన్ తో నిమిత్తం లేకుండా విద్యుత్ ఉద్యోగులందరూ సంస్థను రక్షించుకోవడానికి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయడానికి ఐక్యం గా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. యునైటె డ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేపాడ సత్య నారాయణ అధ్యక్ష తన సదస్సును ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్య దర్శి సుదర్శన్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు సూరిబా బు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూని యన్ ఏపీ ఈపీడీసీఎల్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాసు, పి.రాజశేఖర్, స్టోర్ హమాలిస్ కార్య దర్శి ఆరోగ్యదాస్, గౌరవ అధ్యక్షులు ఆర్కే.ఎస్. వి కుమార్, షిఫ్ట్ ఆపరేట ర్ యూనియన్ నాయ కులు అప్పారావు, అవ తారం,ప్రేమ చంద్రశేఖర్, ఆర్.సత్యారావు , శ్రీనివాస్,తదితరులు మాట్లా డారు.

# మారుమూల గిరిజన గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని.

**గుమ్మలక్ష్మీపురం 12, ఏప్రిల్ పెన్ పవర్.**పార్వతీపురం బస్ స్టేషన్ నుండి కొన్ని మారుమూల గిరిజన గ్రామాలకు, అలగే మండల కేంద్రాలకు, బస్సు సౌకర్యాలు కల్పించాలని, సి.పి.ఐ పార్టీ కామ్రేడ్ :-తోట. జీవన్న, విజయవాడలో ఉన్న ఏ.పీ.ఎస్.ఆర్ టి.సీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆపరేటర్ (ఈడీఓ) ( పి ఎన్ బి ఎస్ ) గారికి సి.పి.ఐ పార్టీ పార్వతీపురం మన్యం జిల్లా సమితి తరపున శనివారం నాడు లేఖ రాసి పంపించడం జరిగింది.ఈ సందర్భంగా జీవన్న మాట్లాడుతూ,,,

గత నెల మార్చి 21వ తేదీన పార్వతీపురం ఆర్టీసీ డిపో సీ.ఏ సుమిత్రా గారికి,జీవన్న ఆధ్వర్యంలో సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు:- గరుగుబిల్లి.సూరయ్య, జిల్లా నాయుకులు :- బొత్స.మోహన్ రావు లతో కలిసి మెమోరండం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు.

అదేవిదంగా పార్వతీపురం జిల్లా కేంద్రంలో అనేక పనులు కోసం ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, ప్రజలు, విద్యార్థులు నిత్యం రాకపోకలు జరుగుతున్నాయని అన్నారు. జిల్లా లో ఎక్కువ ఏజెన్సీ ప్రాంతం కావడం వలన బస్సు సౌకర్యాలు ఎక్కువ గా లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్న.

అలాగే పాచిపెంట నుండి రావాలంటే సాలూరులో కొన్ని గంటలు తరబడి బస్సుల కోసం వేచి ఉండవలసి వస్తుంది. సకాలంలో హాస్పటల్ నిమిత్తం వెళ్లాలన్న కొన్ని కిలోమీటర్లు దూరం ప్రయాణం చేయవలసి వస్తుంది. అందువలన

(1) పార్వతీపురం నుండి బామిని వరకు, డైరెక్ట్ గా బస్సు వేయాలి.

(2.)పార్వతీపురం నుండి గళావెల్లి గ్రామం వరకు.

( 3) పార్వతీపురం నుండి పాచిపెంట వరకు.

(4) పార్వతీపురం నుండి రాజాం వరకు.

( 5) అలాగే పార్వతీపురం నుండి తాటికొండ వెళ్తున్న బస్సును కూడా, తాడికొండ నుండి ఒప్పంగి గ్రామం వరకు పెంచాలని.

అదేవిదంగా

(6) పార్వతీపురం వయా కిచ్చాడ, కురుపాం వరకు.

(7) పార్వతీపురం నుండి హుస్సేన్ పురం వరకు (8) పార్వతీపురం నుండి వయా పొడి, నాగరి,

(9) పార్వతీపురం నుండి టి. కె జమ్ము, వయా పిటీ మండ వరకు

పైన తెలుపబడిన గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని

ఏ.పీ.ఎస్.ఆర్ ర్టటి సీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆపరేటర్ ఈడీఓ గారికి లేఖ ద్వారా అభ్యర్థించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గొరుగుబిల్లి సూరయ్య తదితరులు ఉన్నారు ఉన్నారు,

# వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ



**గాజువాక: పెన్ పవర్ ,ఏప్రిల్ 12** జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో భారీ అన్న ప్రసాదం కుడిపూడి జగదీష్, సంతోష్ మరియు కోవిరి సత్య రావు జానకి , పిడుగు శ్రీను, సరస్వతి దంపతుల వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాదం వితరణ ముఖ్య అతిథులు చేతులు మీదుగా జరిగినది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ గాజువాక ప్రాంతంలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం ఒకటేనని అన్నారు. వెంకటేశ్వర స్వామిని కొలిచిన వారికి కోరిన కోరికలు ఏడు వారాలు స్వామివారి దీక్షలు చేసి స్వామి వారి దీక్ష చేసినవారికి స్వామివారి విదర్శనం ఉంటుందని అన్నారు. స్వామివారి కరుణాకటాక్షాలు మనందరిపై ఉండాలని కోరుకుంటామని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు ఇచ్చే దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించవలసిందిగా కోరడమైనది.ఈ యొక్క కార్యక్రమంలో పెంటకోట రాజు, శరగడం సావిత్రమ్మ,నాగమణి, బొబ్బిలి స్వాతి,పద్మ, లక్ష్మమ్మ, చిట్టెమ,మంగమ్మ, చాముండేశ్వరి, వరలక్ష్మి,లత,గౌరీ,రామ,కుమారి , పండూరి అరుణ, పండురి సత్యవతి, కె. భవాని,ఏం.ఈశ్వరమ్మ చిన్నమ్మలు, మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కుటుంబ సాధికార సభ్యుల నియమకాన్ని తక్షణమే పూర్తి చేయాలి



**గాజువాక : పెన్ పవర్ ,ఏప్రిల్ 12** :జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలు పురస్కరించుకొని తక్షణమే కుటుంబ సాధికార సభ్యుల నమోదు ను పూర్తిచేయాలని గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ కార్యకర్తలను కోరారు . గాజువాక పార్టీ కార్యాలయంలో నియోజవర్గ తెలుగుదేశం పార్టీ అత్యవసర సమావేశానికి అధ్యక్షత వహించారు. త్వరలోనే తెలుగుదేశం పార్టీ వార్డ్ కమిటీలు , సంస్థాగత ఎన్నికలు ప్రక్రియ ప్రారంభం అవుతుందని, తద్వారా జిల్లా రాష్ట్ర జాతీయ అధ్యక్షుడు ఎన్నిక ప్రక్రియ మే 28 తేదీ మహానాడుతో ముగిస్తున్నార ని , ప్రజలకు కార్యకర్తలని అనుసంధానం చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందేటట్లు చేయాలని ఆలోచనతో కుటుంబ సాధికార సభ్యులు నియమికాన్ని ఇటు ప్రభుత్వం మరియు పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని అన్నారు ఈ కార్యక్రమంలో టిఎన్టిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు విల్లా రామ్మోహన్ కుమార్. 87వ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ రాజనారాజు, 75 వ వార్డ్ టిడిపి అధ్యక్షుడు నమ్మి అప్పారావు, జిల్లా పార్టీ కార్యదర్శి వాసు, 89వ టిడిపి అలమండ రాజు. జిల్లా పార్టీ కార్యదర్శి సింగూర్ అనంత,71 వ వార్డు ఇన్చార్జ్ పప్పు శంకర్రావు ,గాజువాక బీసీ సెల్ తమిరీ. శివప్రసాద్. తెలుగు యువత నాయకుడు బలగ బాలు నాయుడు ,మహిళా నాయకులు పోలవరపు జ్యోతి,రాణి , వెంకట్రావు. వార్డ్ అధ్యక్షులు, వార్డ్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు .

# శ్రీ హనుమాన్ జయంతి

బైక్ ర్యాలీ ప్రారంభించిన- మాజీ ఎంఎల్సి పివిఎన్ మాధవ్



**గాజువాక :పెన్ పవర్ ,ఏప్రిల్ 12** :హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ హనుమాన్ విజయోత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బారీ బైక్ ర్యాలీ గాజువాక వంటిల్లు కూడలి నుండి కార్యక్రమ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి మాజీ ఎంఎల్సి పివిఎన్ మాధవ్ , టిడిపి నాయకుడు ప్రసాదుల శ్రీనివాస్, జనసేన నాయకుడు గంధం వెంకటరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక కల్యాణార్థం ప్రతి ఏటా నిర్వహించే హనుమాన్ శోభాయాత్ర పది వేల మంది భక్తులతో బీచ్ రోడ్డు పార్కు హొటల్ నుండి ఆర్కే బీచ్ కాళీమాత ఆలయం వరకు మేలతాళాలతో పండుగ వాతావరణంలో కొనసాగిందని అన్నారు. విశాఖ నలుమూలల నుంచి భక్తులు తరలి వచ్చారని అన్నారు. గాజువాక ప్రాంతంలో ఉన్న హిందువులంతా పాల్గొన్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణంరాజు,గూటూరు శంకరరావు, పొలిమేర శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, సిరసపల్లి నూకరాజు, బొండా యల్లాజీ రావు,వాసు,ముసలయ్య ,సంతోష్, కృష్ణారెడ్డి గాంధీ,గోవింద్ ,జిలకర్ర రమణ,భువనేశ్వరి, గీతాసింగ్,అప్పలరాజు, అప్పలరెడ్డి,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి ప్రత్యేక పూజలు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 12 :** జీ.వీ.ఎం.సీ 87వ పరిధిలో గల కణితి కళింగ వీధి లో శ్రీ శ్రీ శ్రీ గణపతి సాయినాథ్ సహిత అభయ కోదండ రామాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయస్వామి ఆల యంలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం జలాభిషేకం మరి యు నిమ్మకాయలు దండ గారెలు దండలు తో మరియు తమలపాకులతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నిర్వహించడం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో పాల్గొనారు ఆలయ కమిటీ సభ్యులు ప్రగడ వే ణుబాబు, దుగ్గపు దానప్పలు,ప్రగడ శంకర్రా వు, ప్రగడ శ్రీనివాస్, కె.వి నారాయణ, బొడ్డ సన్యాసి రావు, ముద్దపు దామోదార్, బోండా గోవిందరాజులు, పి లీల ప్రసాద్,బడగల రాము,మూడు శ్రీనివాస్, ప్రగడ అప్పలనాయుడు, అధిక సం ఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# కించాయిపుట్టులో 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

- 135 జయంతి పురస్కరించుకొని విగ్రహావిష్కరణ సిద్ధం చేసిన అంబేద్కర్ సేవా సంఘం సభ్యులు



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 12.** మండలంలో గల కించాయిపుట్టు పంచాయతీ కేంద్రంలో భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని ఈనెల14న అంబేద్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం చేస్తున్నట్లు అంబేద్కర్ సేవ సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ.. కించాయిపుట్టు గ్రామస్తులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవాసంఘం సభ్యులు కలసి విగ్రహ ఏర్పాటుకు కృషి చేశామని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి భారత రాజ్యాంగంలో ఎస్సీ ఎస్టీ బీసీ కులాల వారికి స్వేచ్ఛ సమానత్వాన్ని కలిగించిన మహనీయునీ విగ్రహం ఏర్పాటు చేయడం ఆత్మ గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించుటకు, ఆయన ఆశయాలు నేటి తరానికి తెలియునట్లు తన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. పంచాయతీ కేంద్రమైన గ్రామ సచివాలయానికి అనుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ ఈనెల 14 ఉదయం 10 గంటలకు ఉంటుందని, కార్యక్రమంలో మండల వాసులు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సంఘం సభ్యులు, గ్రామ నాయుడు రొబ్బ గణపతి, విశ్రాంత ఉద్యోగి సిహెచ్ ప్రసాద్ పడాల్, ఉపాధ్యాయులు ఆర్ చంద్ర శేఖర్, రామకృష్ణ, వైసిపి నేతలు సన్యాసిరావు, ఆర్ రాజారావు, గ్రామ పెద్దలు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీహెచ్ లో రోగులకు పరామర్శించిన రఘునాథ్.




**అరకులోయ పెన్ పవర్ 12:**గిరిజన రోగులకు పరామర్శిస్తున్న జనసైనికుడు. కేజీహెచ్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్న రోగులకు పరామర్శిస్తున్న అరకులోయ జనసేనా పార్టీ క్రియాశీల సభ్యుడు రఘునాథ్.వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి జిల్లా ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో మెరుగైన వైద్యం లేకపోవడంతో మెరుగైన చికిత్స తీసుకోవాలంటే కోసం విశాఖపట్నంలో కేజీహెచ్ ఆసుపత్రిలో రావలసిన అవసరం వస్తుంది. గిరిజన ప్రాంతాల్లో పాడేరు జిల్లా ఆసుపత్రిలో అరకులోయ ఏరియా ఆస్పత్రిలో సరియైన వైద్య సదుపాయం లేకపోవడంతో గిరిజన ప్రజలు తరచుగా విశాఖపట్నంలో వైద్యం కోసం వస్తుంటారు. శనివారం విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రిలో అరకు నియోజకవర్గం జనసేన పార్టీ క్రియాశీల నాయకులు సమర్ది రఘునాథ్ మండలం టీడీపీ నాయకుడు బడ్నాయిక్ రాము కేజీహెచ్ లో చికిత్స పొందుతూన్నారని తెలిసి పరామర్శించారు. అరకులోయ ప్రాంతం నుంచి వైద్యం తీసుకుంటున్న వారికి కలిసి పరమర్చించారు. కేజీహెచ్ వైద్య సిబ్బందితో అరకు పాడేరు నుంచి వచ్చి రోగులకు వైద్యం తీసుకుంటున్న వారి గురించి వివరాలు అడిగి తెలుసుకొన్నారు. గిరిజన రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జనసైనికుడు రఘునాథ్ కేజీహెచ్ ఆసుపత్రి వైద్యులకు సూచించారు.

## జిల్లా వైసీపీ అధికార ప్రతినిధిగా దగ్గుపల్లి సాయిబాబా

అభినందించిన బీసీ సీనియర్ నాయకులు కేసనకుర్తి సత్తిబాబు



**పాయకరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 13:** పార్టీకి ఎనలేని సేవలు అందించిన నిరంతరం కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసినటువంటి వైసీపీ నాయకులు దగ్గుపల్లి సాయిబాబా కి వైసిపి అధిష్టానం అనకాపల్లి జిల్లా అధికార ప్రతినిధిగా నియమించడం హర్షదాయకమని వస్తాను అనేదానికి పూర్తిగా మొదటి ఆయనే సీనియర్ బీసీ నాయకులు కేసనకుర్తి సత్తిబాబు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయనను పుష్పగుచ్చంతో అభినందించారు. మా నాయకులు సాయిబాబా మరెన్నో ఉన్నత పదవులు కైవసం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# చింతపల్లి లో యూనిటీ కప్ సీజన్-3 క్రికెట్ టోర్నీ





ఐపీఎల్ మాదిరి చీర్ గర్ల్స్ సందడి-భారీగా తరలివచ్చిన ప్రేక్షకులు.

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 12** :చింతపల్లిలో జరుగుతున్న అంతర్రాష్ట్ర 'ది యూనిటీ కప్ చింతపల్లి సీజన్-3' క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా సాగుతుంది. శనివారం జరిగిన పోటీలు అత్యంత రసవత్తరంగా సాగాయి. ముఖ్యంగా 40 ప్రోస్ జట్టు మరియు ఐటీడీఏ క్వార్టర్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌కు ప్రేక్షకుల నుండి విశేష స్పందన లభించింది. పొట్టి ఫార్మాట్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో ఐటీడీఏ క్వార్టర్స్ జట్టు మొదట బ్యాటింగ్ చేస్తూ 10 ఓవర్లలో 73 పరుగులు చేసింది. అనంతరం బరిలో దిగిన 40 ప్రోస్ జట్టు ప్రారంభం నుంచే దూకుడుగా ఆడి చివరి ఓవర్లో ఉత్కంఠ భరితంగా లక్ష్యాన్ని చేధించి విజయాన్ని అందుకుంది. 40 ప్రోస్ జట్టుకు మద్దతుగా చీర్ గర్ల్స్ చేసిన నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. దీంతో మైదానం మొత్తం పండగ వాతావరణాన్ని తలపించింది. అనేక గ్రామాల నుండి క్రికెట్ అభిమానులు భారీగా తరలివచ్చి మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షిస్తూ ఆటగాళ్లకు మద్దతు పలికారు. ఉత్సాహభరితంగా సాగుతున్న ఈ టోర్నమెంట్ ప్రతి మ్యాచ్ క్రికెట్ ప్రేమికుల్ని ఎంతగానో అలరిస్తోంది.

## ఇంటర్ పరీక్షల్లో 982 మార్కులు సాధించిన ఫిరాది భవాని





అభినందించిన మత్స్యకార జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కోదండరాం

**పాయకరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 13**:పాయకరావుపేట మండలం, అనకాపల్లి జిల్లా రాజవరం గ్రామానికి చెందిని ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్ష ఫలితాల్లో నక్కపల్లి కేజీ బివి విద్యార్థి పిరధి భవానీ ప్రతిభ కనబరిచి బై.పి.సి. గ్రూప్ లో 982 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది విద్యార్థి ఇంకా ఎన్నో సాధించాలని ఆంధ్ర మత్స్యకార జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కోదండరాం అభినందనలు తెలియజేశారు. అలాగే విద్యార్థిని భవాని మాట్లాడుతూ చదువు చెప్పిన గురువులు, తల్లిదండ్రుల వలనే క్రమశిక్షణతో చదువుకొని అధిక మార్కులు సాధించాలనని తప్పకుండా తల్లిదండ్రుల ఆశ నెరవేరుస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## అద్దరిపేట హైస్కూల్ నందు స్కౌట్స్ మరియు గైడ్స్ (యన్. సి.సి) కార్యక్రమాన్ని ప్రారంభించిన సప్తగిరి హెచరీస్ అధినేత పెదబాబు





**పాయకరావుపేట పెన్ పవర్, ఏప్రిల్ 13:** తొండంగి మండలం అద్దరిపేట గ్రామంలోని హైస్కూల్ నందు ఈ రోజు యన్. సీ.సి కి సంబంధించి స్కౌట్స్ మరియు గైడ్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సప్తగిరి హెచరీస్ అధినేత పెదబాబు గారు రావడం జరిగింది. అతిథులుగా శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు నేమాల శ్రీనివాసరావు (యన్. ఎస్. ఆర్) గారు పాల్గోవడం జరిగింది. అనంతరం హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలు విజయభారతి గారు సమక్షంలో సప్తగిరి పెదబాబు గారు యన్. సి. సి కార్యక్రమాన్ని ప్రారంభించం జరిగింది. గతంలో పెదబాబు తన సొంత డబ్బులతో హైస్కూలుకు 120000/- రూపాయలు విలువ చేసే ఐరన్ గేట్ వేయించడం జరిగింది. గేటుకు సంబంధించి ఈ రోజు స్టూడెంట్స్, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ పెద్దలు, శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ కుటుంబ సభ్యుల సమక్షంలో పెదబాబు గారు దానికి శిలఫలకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెరుగు సత్తిబాబు, యాదల బాబురావు, కాలిబోయిన రాజా, కోటేష్, ఇతర గ్రామ పెద్దలు తదితరులు పాల్గున్నారు.

## రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని రాజశ్యామల సహిత లక్ష్మి నరసింహా స్వామి హెూమం





రాష్ట్ర హెూం శాఖామంత్రి వంగలపూడి అనిత

**పాయకరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 13:**రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఈరోజు నక్కపల్లి మండలం సారిపల్లిపాలెం మంత్రి స్వగృహం వద్ద రాజశ్యామల సహిత లక్ష్మి నరసింహ స్వామి హెూమం నిర్వహించారు. హెూం మంత్రి వంగలపూడి అనిత కుటుంబ సభ్యులతో హెూమంలో పాల్గొని,వివిధ శాస్త్రోక్తంగా పూజా క్రతువులు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రత, నేరాల నియంత్రణలోను,

- శాంతిభద్రత పరిరక్షణలోను సి.సి. కెమెరాల పాత్ర ఎన లేనిదని
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, ఏప్రి ల్ 12.** :జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ఆదేశాలతో ప్రజలకు సిసి కెమెరాల ఏర్పాటు వలన కలిగే ప్ర యోజనాలు పట్ల అవగాహన కల్పిస్తున్న పోలీ సు అధికారులు,ప్రార్ధన మందిరాలు, విగ్రహాల వద్ద సిసి కెమెరాల ఏర్పాటుకు చేసేందుకు చర్య లు చేపడుతున్న పోలీసు అధికారులు ,ప్రజల భద్రత, నేరాల నియంత్రణలోను,శాంతిభద్రత పరిరక్షణలోను సిసి కెమెరాల పాత్ర ఎన లేనిదని జిల్లాఎస్పీ వకుల్ జిందల్ ఏప్రిల్ 12న అన్నారు. ప్రజల భద్రతలో సిసి కెమెరాల పాత్రను గుర్తించి, వాటిని ఏర్పాటు చేసేందుకు ప్రజలు స్వచ్ఛందం గా ముందుకు రావాలని కోరారు.జిల్లా ఎస్పీ వ కుల్ జిందల్ మాట్లాడుతూ – ప్రజల భద్రత, నేరా ల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ,నేరా లను చేధించుటలోను సిసి కెమెరాలు క్రియాశీల క పాత్ర పోషిస్తున్నాయన్నారు. పబ్లిక్ మరియు ప్రైవేటు స్థలాల్లో సిసి కెమెరాలు ఏర్పాటుతో చో రీలు, దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా నియంత్రించవచ్చునన్నారు. ఒకవేళ నేరం జరిగి తే నేరం జరిగిన తీరును సిసి కెమెరాలు రికార్డు చేయడం వలన, ఫుటేజులు పరిశీలించి, వాటి ఆధారంగా కేసుల దర్యాప్తు చేపట్టడం, నేరస్థుల ను గుర్తించి, ఆయా కేసులను చేధించే అవకాశం ఉంటుందన్నారు. కొన్ని సందర్భాల్లో సిసి ఫుటే జులు ఆధారంగా సాక్ష్యాల సేకరణకు, కూడా కార్యాలయాల్లో, వ్యాపార లావాదేవీల్లో పర్యవే క్షణకు సిసి కెమెరాలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. పాఠశాలలు, విద్యాలయా లు, ఆసుపత్రుల్లోను, ముఖ్య కూడళ్ళలోను, మాట్లాడుతూ ఆ వాణిజ్య సముదాయాలు, అపార్టుమెంట్లులో సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం వలన ప్రజల భద్రతకు భరోసా లభి స్తుందన్నారు.మత కలహాలను, దొంగతనాలను నియంత్రించుటలో భాగంగా దేవాలయాలు, చ ర్చిలు, మసీదుల వద్ద కూడా సిసి.కెమెరాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించా మన్నారు. అదే విధంగా దేవతామూర్తులు, దేశ నాయకుల విగ్రహాల భద్రతకు సిసి కెమెరాల పర్యవేక్షణ నుంచి అవసరమన్నారు. కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు, అపార్టుమెంటు వాసు లు, ప్రార్ధన మందిరాల యజమానులకు వివరిం చి, ప్రజల భద్రత దృష్ట్యా స్వచ్ఛందంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకొనే విధంగా చర్య లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా ప్రజలకు క్షేత్ర స్థాయిలో అ వగాహన కల్పించేందుకు మహిళా పోలీసుల సేవలను వినియోగించుకోవాలని పోలీసు అధి కారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. జిల్లాలో నూతనంగా 3000 సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా చేసుకొని, ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా స్థానికుల సహకారంతో 2125 సిసి కెమెరాలను ఏర్పాటు చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.సిసి కెమెరాల ఏర్పా టు ప్రక్రియను ఆయా సబ్ డివిజను అధికారు లు ప్రతీరోజూ పర్యవేక్షించాలని విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జిభ వ్యరెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్. రాఘువులును జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు.

## మాడుగుల వాసవి క్లబ్ వనితా క్లబ్ నూతన కార్యవర్గాలు ఏర్పాటు




**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 12:**మాడుగుల వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు అయుంది వాసవి క్లబ్ ప్రెసిడెంట్ కోట్యాడ రమేష్. సెక్రటరీ కోట్యాడ దేముళ్ల. ట్రెజరర్ జాగాని కామేష్ , 10మంది కార్యవర్గ సభ్యులు. వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ గా పుట్టా. రాధిక,సెక్రటరీ శ్రీనాదు ఉమా, ట్రెజరర్ బత్తుల అరుణ 5మహిళలు కార్యవర్గ సభ్యులు నియమితులు అయ్యారు. ఈ కార్యక్రమం కి వాసవి క్లబ్ 216%ూ% ముఖ్య అతిధి గా వై నర్సింగరావు. జిల్లా గవర్నర్. కే పార్వతి (పూర్ణిమ ). కాబినిట్ ట్రెజరర్ వి. రత్నవాలి, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో బిఆర్డినేటర్ శ్రీనాదు శ్రీనివాసరావు,ఆర్సీ పుట్టా నానాజీ, జిల్లాఆఫీసర్ పుట్టా ముహనరావు,జోన్ చైర్మన్ పుట్టా మాధవి, మాడుగుల వాసవి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



● ఏపీజేఏసీ చైర్మన్ బొప్పరాజు

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 12 :** రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కరానికి ఎపిజెఎసి అమరావతి ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

కాకినాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో గల రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఎంప్లాయిస్ అసోసియేషన్ పెన్షనర్స్ భవనంను ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు శనివారం సందర్శించారు. " పెన్షనర్స్ భవనానికి విచ్చేసిన ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లుకు పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పిఎన్ఎస్ఎన్ పి శాస్త్రి అధ్యక్షులు కె. పద్మనాభం, ప్రధాన కార్యదర్శి నూకరాజు,సభ్యులు ఘన స్వాగతం పలికారు. ముందుగా పెన్షనర్స్ పితామహుడు నకారా విగ్రహానికి ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం సంఘం అధ్యక్షులు కె.పద్మనాభం అధ్యక్షతన జరిగిన సభలో ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో గత నెల 23న ప్రవేశపెట్టి ఆమోదించిన ద్రవ్య వినిమయ బిల్లుపై ఆందోళన చెందవలసిన అవసరములేదని, పించనుధారులకు ఇబ్బంది కలిగిన పక్షంలో ఎపి జెఎసి ముందుండి పోరాటం చేస్తుందని పెన్షనర్లకు భరోస ఇచ్చారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు శాస్త్రి మట్లాడుతూ పించనుదారుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లుపై ఈ నెల 14న ఢిల్లీలో జరిగే సమావేశానికి హాజరై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాల సీతారామన్ను కలిసి వినతిపత్రం ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా బొప్పరాజు వెంకటేశ్వర్లును సంఘసభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో ఎపిజెఎసి రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు ఫణిపేర్రాజు, రాజేష్. ఎన్.శ్రీనివాసరావు, దుర్గాప్రసాద్, రామ్మోహన్, ఎన్. వెంకట్రావు, కొప్పర్తి రాంబాబు, ఆదినారాయణరావు, ప్రసాదరావు, భాస్కరరరావు, అజీజుల్లా, సాజిదా, ఇబ్రహీం, విశ్వేశ్వరరావు. నరసింహారావు, అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ చింతాలమ్మ అమ్మవారి సిరిమానోత్సవం

**అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా**



**పెన్ పవర్,ఏప్రిల్ 12 :**సీతానగరం మండలంలోని రఘుదేవపురం గ్రామ దేవత శ్రీ చింతాలమ్మ సిరిమానోత్సవంను కోలగారం గ్రామ రైతుల సహకారంతో నిర్వహించారు, శనివారం ఉదయం నుంచి శ్రీ చింతాలమ్మ అమ్మవారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. వైయస్సార్సీపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా శ్రీ చింతాలమ్మ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు జరిపారు, అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కోరిన కోర్కెలు నెరవేర్చే తల్లిగా శ్రీ చింతాలమ్మ అమ్మవారు ప్రసిద్ధి చెందిందన్నారు. ప్రతి ఏడాది శ్రీ చింతాలమ్మ అమ్మవారి సిరి ఉత్సవం సందర్భంగా ఆలయం నాయనమ్మ సాయంత్రం ఐదు గంటలకు ఉపవాసం ఉన్న వ్యక్తి, మచ్చలేని నల్ల మేకను సిరిమానుకు కట్టి తిప్పడంతో భక్తులు పుష్పాలు, పండ్లను వాటిపైకి విసిరి తమ భక్తిని చాటుకుని అనంతరం చింతాలమ్మ అమ్మవారిని భక్తులు దర్శనం చేసుకోవడం ఆనవాయితీ వస్తుందన్నారు, అమ్మవారి ఆశీస్సులు అందరికీ మీద ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. గ్రామం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకోవడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గంట శ్రీనివాస్, నాయకులు పిండి రాధాకృష్ణ, పైడి రాజు, పట్టపగలు విష్ణు ప్రసాద్, యాలమాటి కాశీ, ఏపుగంటి సత్తిబాబు, సురేష్ పంతుల శ్రీను, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు,

# ఇంటర్ ఫలితాలలో 95.65 శాతం సాధించిన గురుకుల





**వై రామవరం, పెన్ పవర్,ఏప్రిల్ 12 :** ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఏపీ టీ డబ్ల్యూ ఆర్ జె సి విద్యార్థినిలు 95.65 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ కుమారి ఎన్. వసంత కుమారి తెలిపారు.

ఆమె తెలిపిన వివరాల ప్రకారం గురుకుల జూనియర్ కాలేజీ నుండి 69 మంది విద్యార్థినిలు పరీక్షకు హాజరు కాగా 66 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. కే.సాయి హరి చందన కు 981 మార్కులతో ప్రథమ స్థానం సాధించారని తెలిపారు. అదేవిధంగా మొదటి సంవత్సర ఇంటర్మీడియట్లో 90 మంది విద్యార్థినిలు పరీక్షకు హాజరు కాగా 66 మంది పాసయ్యారని 73.35 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మొదటి సంవత్సరంలో సార్వాని శ్రీ సునంద 464 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. వీరిద్దరినీ అధ్యాపకులు,సిబ్బంది అభినందించారు.

# హిందువుల మధ్య చిచ్చుకు వైసీపీ కుట్ర



టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే బాబా

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 12:**తిరుపతి వేంకటేశ్వరస్వామి భక్తుల మనోభావాలు దెబ్బ తీసేలా టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలు చేసి మతవిద్వేషాలను రెచ్చగొడుతున్నారని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా వ్యాఖ్యానించారు. తిరుపతిలోని టీటీడీ గోశాలలో గత మూడు నెలలలో సుమారు 100 గోవులు చనిపోయాయని చేస్తున్న ప్రచారంలో ఎంత మాత్రం నిజం లేదన్నారు.శనివారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో పెంకే శ్రీనివాస్ బాబా విలేకరులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బాబా మాట్లాడుతూ గోశాలలో అవులన్నీ క్షేమంగా ఉన్నాయి వివిధ కారణాలతో ప్రతినెలా 10 గోవులు చనిపోతుంటాయని వాటి ఆలనా పాలనా చూడ్డానికి సుమారు 260మంది సిబ్బంది గోశాలలో పనిచేస్తున్నారన్నారు. 2688 గోవులు గోశాలలో క్షేమంగా ఉన్నాయని చెప్పారు.భూమన చైర్మన్గా వున్నప్పుడు అన్యమత ప్రచారానికి పరోక్షంగా అనుమతులు ఇవ్వడం మరచిపోయారా అని ప్రశ్నించారు. దయచేసి భక్తుల మనోభావాలు గౌరవించాలని కోరుతున్నామన్నారు. భూమన తన కుమార్తెకు క్రిస్టియన్ పద్ధతిలో వివాహం జరిపించారని ఆయన తాను నాస్తికుడినని చెప్పిన సంగతిని బాబా గుర్తు చేశారు. వెంకటేశ్వర స్వామి వారి విగ్రహం రాతి బొమ్మని చెప్పు విసిరినా ఏమీ కాదంటూ ఆయన చేసిన వ్యాఖ్యలను పెంకే గుర్తు చేశారు. టీటీడీ గోశాలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన భూమన పైన కేసు వేసేందుకు న్యాయ కోవిదులను సంప్రదిస్తున్నట్లు పెంకే బాబా చెప్పారు.ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పెంకే సత్యనారాయణ, ములసా నాగేశ్వరరావు, ములసా బాబూరావు, పెంకే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ప్రయోజనాలే ముఖ్యం-ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 12 :** ఉద్యోగుల ప్రయోజనాలే ముఖ్యంగా తాము పనిచేస్తూ ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరిస్తామని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. రెవెన్యూ వ్యవస్థలో వస్తున్న మార్పులు, నూతన సాంకేతికతను తెలియజేసేందుకు రెవెన్యూ ఉద్యోగులకు కోసం ఒక రెవెన్యూ అకాడమీ ఏర్పాటు చేసి వారికి తగు శిక్షణను ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. తాము పిఆర్సి కోసం పోరాటం చేస్తున్నామని తక్షణమే పిఆర్సి కమిషనర్ను నియమించాలని దీనికి ఎటువంటి ఖర్చు ప్రభుత్వానికి అదనంగా అవ్వదని ఆయన చెప్పారు. శనివారం కాకినాడలోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న రెవెన్యూ అసోసియేషన్ భవన్లో బొప్పరాజు రెండు రోజుల పర్యటన నిమిత్తం కాకినాడకు వచ్చారు. శుక్రవారం తహశీల్దార్లకు సంబంధించి రెవెన్యూ ఉద్యోగులపై సమీక్ష నిర్వహించగా శనివారం అన్ని శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం విలేకరులతో సమావేశం నిర్వహించారు

ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థను వేగంగా పనిచేయాలని ప్రభుత్వం పారదర్శంగా పనిచేయాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. అన్ని శాఖలలో ప్రభుత్వానికి రెవెన్యూ చాలా కీలకమైందని ఇందులో నైపుణ్యం ఉన్న ఉద్యోగులు క్రింది స్థాయి వారు లేకపోవడంతో పనులు ఆలస్యమై ప్రజల్లో తమ శాఖపై చులకన భావం ఏర్పడిందన్నారు. మారే చట్టాల పైన శిక్షణ ఇచ్చేందుకు రెవెన్యూ అకాడమీ ఏర్పాటు చేసి ఇలా ప్రతి ఆరు నెలలకు ఒకసారి కనీసం 45 రోజులపాటు విఆర్ఓ, ఆర్ఐ, డిప్యూటీ కలెక్టర్లకు శిక్షణ ఇవ్వాలన్నారు. రెవెన్యూ కార్యాలయాల నిర్వహణకు ప్రభుత్వం నెలకు 200 రూపాయలు ఇస్తుందని, అలాగే వాహన నిమిత్తం 15 వేల రూపాయలు, ప్రోటోకాల్ కు అసలు నిధులే విడుదల చేయట్లేదని చెప్పారు.అలాగే వివిధ కారణాలు రీత్యా కోర్టు కేసులకు తహశీల్దార్ హాజరైనప్పుడు సుమారు 5 మందిపై ప్రతివాది కేసు నమోదు చేస్తారని వారి కోసం మరో 50 వేలు ధరావత్తు కట్టాలని వీటిని ప్రభుత్వం ఇవ్వటం లేదన్నారు. రాష్ట్రంలో 15వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులు ఉంటే వారిలో 2వేలు మాత్రమే రెగ్యులర్ చేశారని మిగిలిన వారు చాలా ఆందోళనలో ఉన్నారన్నారు.అలాగే ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తొలగిస్తారేమోనన్న భయములో ఉన్నారని అందువల్ల వారికి భరోసా కల్పించాలన్నారు. ఆప్కాస్ ద్వారా నియామకం పొందిన వారికి ఏజెన్సీ మార్పు చేస్తారేమోనని ఆందోళనగా ఉన్నారన్నారు. వారికీ కూడా ఉద్యోగులకు భరోసా కల్పించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఐఆర్ ఇవ్వాలని, మూడు డిఎలు ప్రస్తుతం పెండింగ్ ఉన్నాయని అంతకు ముందు ప్రభుత్వంలో ఆరు పెండింగ్లో ఉన్నాయన్నారు. అలాగే గత అక్టోబర్ నెల నుంచి గ్రాడ్యుటీని ప్రభుత్వం ఇవ్వలేదన్నారు.రిటైర్ అయిన ఉద్యోగులకు ముందుగా గ్రాట్యుటీ ఇవ్వాలని ప్రభుత్వానికి బొప్పరాజు సూచించారు. ఆర్టీసీ ఉద్యోగులకు రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారు కార్పొరేషన్లో ఉన్నామా ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నామా అనే రీతిలో ఆందోళనకరంగా ఉన్నారన్నారు. ప్రభుత్వాన్ని అడిగితే ఆర్టీసీ కార్పొరేషన్ అడగమని కార్పొరేషన్ని అడిగితే ప్రభుత్వానికి అంటూ వారి సమస్యలను దాటే వేస్తున్నారని బొప్పరాజు చెప్పారు.ఈ సమావేశంలో రెవెన్యూ సర్వీసెస్ రాష్ట్ర అధ్యక్షుడు పితాని త్రినాధరావు, ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర అసోసియేట్ చైర్మన్ టీవీ ఫణి పేర్రాజు, ప్రభుత్వ డ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంసాని శ్రీనివాసరావు, ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిఎస్ఎన్పీ శాస్త్రి, రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్, ఏపీ జేఏసీ అమరావతి కాకినాడ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఎన్వీఎస్ఎస్ఆర్కే దుర్గాప్రసాద్, రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ కాకినాడ జిల్లా శాఖ కార్యదర్శి ఎస్ రామ్మోహన్, ఉమెన్స్ వింగ్ చైర్మన్ సిహెచ్ సంధ్యారాణి, ప్రధాన కార్యదర్శి పి శిరీష తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ ఫలితాల్లో అఖిల్ జూనియర్ కళాశాల విద్యార్థిని ప్రతిభా....

- 464 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం.....
- అభినందించిన కళాశాల అధినేత ఇనకోటి గంగాధర్



**ప్రత్తిపాడు, పెన్ పవర్ ఏప్రిల్ 12 :** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ప్రత్తిపాడు అఖిల్ జూనియర్ కళాశాల విద్యార్థిని బొల్లు మణి శ్రీ మండల స్థాయిలో సత్తా చాటి ప్రథమ స్థానంలో నిలిచిందని కళాశాల అధినేత ఇనకోటి గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఇనకోటి గంగాధర్ మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు149 విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 135 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని, సెకండియర్ పరీక్షలకు 160 మంది హాజరు కాగా 142 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం (ఎంపీసీ) ఫలితాల్లో బొల్లు మణి శ్రీ 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అఖిల్ జూనియర్ కళాశాల అధినేత ఐనకోటి గంగాధర్ తో పాటు అధికారులు, అధ్యాపకులు, నాయకులు అభినందించారు.

# పోతులూరులో ముద్రగడ గిరిబాబు పర్యటన....

- బోడ కొండమ్మ అమ్మవారిని దర్శించుకున్న గిరిబాబు....



**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఏప్రియల్ 12 :**మండలంలోని పోతులూరి గ్రామంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పర్యటించారు. గ్రామదేవత బోడకొండమ్మ తల్లిని దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం గ్రామంలోని పలువురు వైసిపి కార్యకర్తలను, అభిమానులను, గ్రామ పెద్దలను ఆత్మీయంగా పలకరించి తనకు మద్దతు తెలపాలని కోరారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

- ప్రోగ్రాం కోఆర్డినేటర్ కడలి వెంకటేశ్వరరావు



**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్ 12:**సీతానగరం మండలంలోని ఈనెల అనగా 16 బుధవారం నాడు ఉదయం 9:00 లకు జీవీకే కన్వెన్షన్ కళ్యాణ మండపం దగ్గర ఉచిత మెగా వైద్య శిబిరం ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించబడునని వైద్య శిబిర ప్రోగ్రాంకో ఆర్డినేటర్ కడలి వెంకటేశ్వరరావు తెలిపారు, ఈ సందర్భంగా కడలి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో పరిసర ప్రక్కల గ్రామాల ప్రజలందరూ ఈ ఉచిత మెడికల్ క్యాంపు సద్వినియోగపరుచుకోవాలని క్యాన్సర్ గుండె జబ్బులు సంబంధిత వైద్యము ఎంతో ఖర్చుతో పేదవారికి వైద్యం అందించాలని ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందనీయ మనీ పాత్రికేయ మిత్రులు ఇటువంటి సేవా కార్యక్రమాలకు ప్రజలకు తెలియజేయాలని ఉచితమేగా మెడికల్ క్యాంపు ద్వారా ఎక్కువమంది పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు, ప్రక్క ప్రతి గ్రామ ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగవరం గ్రామ సర్పంచ్ సంగన చినపోసియ్య, మండల ఇంచార్జ్ మట్ట వెంకటేశ్వరరావు, మహిళా మండలి అధ్యక్షురాలు అరుణ్ కుమారి, మద్దాల కొండలరావు, మద్దాల ఏసు పాదం, తదితర కూటమి నాయకులు జన సైనికులు పాల్గొన్నారు,

## మొదటి ర్యాంకులు సాధించిన అక్కా చెల్లెళ్ళు




**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,ఏప్రిల్ 12:** ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో అక్కాచెల్లెళ్లకు ప్రథమ ర్యాంకులు వచ్చాయని జీలుగుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బోరాగం సతీష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ద్వితీయ సంవత్సరం హెచ్ ఈ సి గ్రూపులో గడ్డం తులసి కి 825 మార్కులు, ప్రథమ సంవత్సరం హెచ్ఈసి చదువుతున్న గడ్డం పూజ కి 449 మార్కులు సాధించి ఒకే కుటుంబానికి చెందిన అక్క చెల్లెలు కళాశాలకి ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. ఈ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం 48%, రెండో సంవత్సరం 73% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. గడ్డం తులసి, గడ్డం పూజలను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు గ్రామస్తులు, అభినందించారు.

## అభయాంజనేయ స్వామి దయ వల్ల క్షేమంగా ఇంటికి చేరిన మార్క్ శంకర్

మావులూరి దంపతులు



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 12 :**తమ అభిమాన నాయకుడు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఇష్టదైవమైన శ్రీ అభయాంజనేయ స్వామి దయవల్ల మార్క్ శంకర్ ప్రమాదం నుంచి బయటపడి క్షేమంగా ఇంటికి చేరారని జనసేన నాయకులు మావులూరి రాగిణి సురేష్ నాయుడు అన్నారు. శనివారం చైత్ర శుద్ధ పౌర్ణమి శ్రీ హనుమత్ విజయోత్సవం(హనుమాన్ జయంతి) సందర్భంగా మావులూరి దంపతుల ఆధ్వర్యంలో శ్రీ అభియాంజనేయ స్వామి ఆలయంలో తమలపాకులతో పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మావులూరి దంపతులు మాట్లాడుతూ ఇటీవల సింగపూర్ లో జరిగిన అగ్నిప్రమాదంలో గాయాలపాలై అభయాంజనేయస్వామి దయవల్ల క్షేమంగా ఇంటికి చేరిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనయుడు మార్క్ శంకర్ కు సంపూర్ణ ఆయురారోగ్యాలు ఆ అభయాంజనేయ స్వామి దయ చేసి సంపూర్ణ ఆరోగ్యం దయచేయాలని వేడుకుంటూ అభయాంజనేయ స్వామి ఆలయంలో తమలపాకులతో పూజలు నిర్వహించినట్లు జనసేనపార్టీ నాయకులు మావులూరి రాగిణీ సురేష్ నాయుడు దంపతులు తెలిపారు.

## పార్కుకి శంకుస్థాపన చేసిన రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 12 :**కాకినాడ రూరల్ మండలం రమణయ్య పేట ఎఫ్. సీ.ఐ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న పార్క్ కి రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ శంకుస్థాపన చేశారు. సుమారు 45 లక్షల జెమిని ఆయిల్స్ వారి సీఎస్అర్ నిధులతో పార్క్ కి శంకుస్థాపన చేసి నిర్మాణం చేపడుతున్నామన్నారు.కూటమి ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణం తో పాటు పార్క్ లు అభివృధి చేస్తున్నామని తెలిపారు.చాలా చోట్ల శివారు ప్రాంతాల్లో చెట్లు ఉండే చోట బహిరంగంగా మద్యం సేవిస్తూ,గంజాయి సేవిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించే వారిపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని,బహిరంగ ప్రదేశాల్లో ఉన్న చెట్లను తొలగించి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో జెమిని కంపెనీ అధికారులు,కూటమి నాయకులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై కేసులు ఉపసంహరించుకోవాలి




**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:12:**ఏలూరు జిల్లా చింతలపూడి రాజ్యాంగం ఇచ్చిన హక్కును సుప్రీంకోర్టు తీర్పు ను గౌరవించాలి, జిల్లా ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ వైస్ ప్రెసిడెంట్ అజాద్,

పల్నాడు జిల్లా మాచర్ల లో జరిగిన హత్య కథనం గురించి ప్రచురించిన సాక్షి ఎడిటర్ మరియు ఆరుగురు పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని, శనివారం చింతలపూడిలో జర్నలిస్టులు గళ మెత్తారు

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో పత్రికా స్వేచ్ఛను కాపాడాలని రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ కే ఆజాద్ మాట్లాడుతూ డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలో ఆర్టికల్ 19 (1) ప్రకారం భావ ప్రకటన స్వేచ్ఛ ప్రతి ఒక్కరికి ఉందని ,అంతేకాక అక్టోబర్ 24 11వ తేదీన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు గౌ.జస్టిస్ హృషికేష్,గౌ. జస్టిస్ భాటీలు పత్రికా జర్నలిస్టులకు భావ ప్రకటన స్వేచ్ఛ ఉందని, ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కు ఉందని అంతమాత్రాన జర్నలిస్టులపై కేసులు పెట్టవద్దని తీర్పులు ఇచ్చారని ఆజాద్ గుర్తు చేశారు.కాబట్టి ప్రభుత్వం పల్నాడు జిల్లాలో జర్నలిస్టులపై సాక్షి ఎడిటర్ పై,ఆరుగురు పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని,కైకలూరు లో న్యూస్ రైట్ పత్రికా ఎడిటర్ పై జరిగిన దాడిని ,రాష్ట్రంలో జర్నలిస్టుల పై దాడులు అరికట్టాలని పత్రికా స్వేచ్ఛ ను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ స్ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ %ఎ% అమీర్ పాషా,ప్రసాద్ రెడ్డి ముతేశ్వరరావు, కృపావరం గంధం నాగేశ్వరరావు ,మూర్తి, ఖలీల్, సంజయ్, సురేష్,రజినీ,కిషోర్, సుధాకర్ ,వెంకట్ ,శివ ,బాలు పాషి ,సునీల్ ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## నాగిరెడ్డిగూడెంలో నాటు సారాయి స్థావరాలపై ఎక్సైజ్ వారు ఉక్కుపాదం




**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:12:**ఏలూరు జిల్లా చింతలపూడి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ %డ% ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు కె.వి.యన్.ప్రభుకుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ %డ% ఎక్సైజ్ ఆఫీసర్ (డి పి ఈ ఓ) , ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య , వారి ఆదేశాలు ప్రకారము నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి ప్రోహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై, దాడులు నిర్వహించగా భూక్యా గోపి, అను వ్యక్తి కు సంబంధించిన ఒక ప్లాస్టిక్ డ్రమ్ము లలో ఉన్న వంద లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి,రెండు లీటర్ల నాటు సారాయి ను స్వాధీన పరచుకొని అతని పై కేసు నమోదు చేయడమైనది మరియు అదే గ్రామము నకు చెందిన ఇస్లావతు దివ్యా కు సంబంధించిన రెండు ప్లాస్టిక్ డ్రమ్ములలో ఉన్న రెండు వందల లీటర్లు పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి , సదరు మహిళ పై పరారీ కేసు నమోదు చేయడమైనది, ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు ,అబ్దుల్ ఖలీల్, జె.జగ్గరావు, ఈ యస్ టీ యఫ్ ఏలూరు ఎస్.ఐ యమ్ డి.ఆరిఫ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు.

## ఐ ఎన్ టి ఎస్ ఓ సెకండ్ లెవెల్ లో సత్తా చాటిన చింతలపూడి శ్రీ చైతన్య విద్యార్థులు



**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:12:**ఏలూరు జిల్లా చింతలపూడి శ్రీ చైతన్య విద్యార్థులు ఐ. ఎన్ .టి .ఎస్. ఓ .సెకండ్ లెవెల్ లో అత్యుత్తమ ప్రతిభ చూపించారని పాఠశాల ప్రిన్సిపాల్ టి.సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 249 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ చాటారని, వీరిలో మొదటి బహుమతిగా ఆరవ వ తరగతికి చెందిన సయ్యద్ జోయా మన్నహ ట్యాబ్ గెలుచుకుందని,

రెండవ బహుమతిగా స్మార్ట్ వాచ్ గెలుచుకున్నవారు సి5 కైలాష్ , ఏడవ తరగతికి చెందిన అడపా రేణుక ఇంకా ముగ్గురు మూడవ బహుమతి, నలుగురు నాలుగవ బహుమతి, నలుగురు ఐదవ బహుమతి,

ఎనిమిది మంది ప్రత్యేక బహుమతులు, 93 మంది కన్సలేషన్ బహుమతులు, 26 మంది గోల్డ్ మెడల్స్, 108 మంది గోల్డ్ మెడల్ మరియు మెరిట్ సర్టిఫికెట్స్ అందుకున్నారని ప్రిన్సిపల్ సురేష్ తెలిపారు. విద్యార్థుల సన్మాన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎం.ఈ.ఓ ఎస్. కిరణ్ కుమార్ విద్యార్థులకు బహుమతులు అందజేస్తూ విద్యార్థులలో నిగూఢమైన ప్రతిభను వెలికి తీసి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్న శ్రీ చైతన్య సంస్థల విద్యా ప్రణాళికను, యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను, ప్రశంసించారు. విద్యార్థులను, వారి కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్స్ ఎ.జి. ఎం.శ్రీ పార్థసారథి, ఆర్ .ఐ. ఉదయ భాస్కర్, కో-ఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ , ఝాన్సీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కష్టపడి పని చేద్దాం.....వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు




**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 12 :** పార్టీకి కష్టపడి పనిచేసి మళ్లీ అధికారంలోకి వద్దామని రాష్ట్రానికి వైయస్ జగన్ ను మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసే వరకు పార్టీకి కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ప్రత్తిపాడు మండలం పోతులూరు గ్రామంలో ముద్రగడ గిరిబాబు పర్యటించారు. గిరిబాబుకు గ్రామంలో వైసీపీ నాయుకులు, కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు. గిరిబాబు కార్యకర్తలను అభిమానులను కలిసిన అనంతరం మీరందరూ రాజకీయంగా నన్ను ముందుకు తీసుకువెళ్లి ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గంలో కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానన్నారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని గ్రామాల్లో పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేసి మళ్లీ అధికారంలోకి వచ్చేవరకు పార్టీకి కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ళ క్రాంతి సుధాకర్, సర్పంచ్ బోండి రాంబాబు, శెట్టి సత్తిబాబు, చక్కపల్లి నాగేశ్వరరావు, రామిశెట్టి నాని, జల్లిగంపల ప్రభాకర్ రావు, తలారి రాజబాబు, రేఖా కృష్ణార్జునుడు, పంచాది చంటిబాబు, కోలా అప్పారావు, గుడాల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## పారిజాత గిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్న ఇంటర్మీడియట్ విద్యార్థులు




**జంగారెడ్డిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్:12:**ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ విద్యార్థినీ విద్యార్థులు

గోకులు తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జంగారెడ్డిగూడెం ఉత్తరం వైపు ఏడుకొండలలో ఆరో కొండపై పారిజాత వృక్షాల్లో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి శనివారం ప్రీతికరమైనరోజు కావడంతో ఉదయం4 30ని,, లకు సుప్రభాత సేవ తోమాల సేవ ఆరాధన తీర్థ ప్రసాద గోసి అనంతరం భక్తులకు దర్శమించారు. ఈరోజు భక్తులు అధిక సంఖ్యలో శ్రీ స్వామివారి అష్టోత్తర పూజలు ప్రత్యేక దర్శనాలు చేసుకున్నారు ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ మొదటి ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ పరీక్షా ఫలితాలు వెలువడంతో విద్యార్థిని విద్యార్థులు ఆలయముకు వచ్చి శ్రీ స్వామివారికి 108 ప్రదక్షిణాలు చేసి స్వామివారికి తమ కానుకలు మొక్కుబడులు చెల్లించుకున్నారు వేసవి తాపడం ఎక్కువగా ఉండటం వల్లన ఆలయ కార్యనిర్వాహధికారి ప్రత్యేక ఏర్పాట్లు చేసినారు ఈరోజు ఉచిత మజ్జిగ ప్రసాదా వితరణ దాతలు సహకారంతో ఏర్పాటు చేసినారు ఈరోజు ఈ ఉచిత మజ్జిగ ప్రసాదం దాతలు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీ రెడ్డి రంగ ప్రసాద్ గారు వారి కుటుంబ సభ్యులు, అన్నదాతలు,అల్లూరి శ్రీనివాసరావు గారు, వంశీకృష్ణ గారు,ఈరోజు అన్నదాతలు గా వ్యవరించారు వారికి ఆలయ అర్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు, ఋషికేష్, కుమారాచార్యులు, రాఘవాచార్యులు శ్రీ స్వామివారి శేషా వస్త్రాలు శ్రీ స్వామివారి ప్రసాదాలతో సన్మానించారు ఈరోజు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పేరిచర్ల జగపతి రాజు, దండు ధనరాజు ఈ పూజా కార్యక్రమంలోదర్శించి కున్నారు ఆలయ కార్య నిర్వహణ అధికారి మానికల రాంబాబు వీరు పాల్గొన్నారు అని తెలియజేశారు.

## ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం

- విద్యుత్ సరఫరాకు అంతరాయం



**వై రామవరం, పెన్ పవర్,ఏప్రిల్ 12 :** శనివారం సాయంత్రం నుండి ఈదురుగాలు లతో కూడిన భారీ వర్షం కురవడం తో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిందని పలువురు అంటున్నారు.

గత వారం రోజుల నుండి మధ్యాహ్న సమయంలో కురుస్తున్న వర్షం శుక్రవారం కురవ లేదన్నారు. శనివారం సాయంత్రం నాలుగు గంటలకు మొదలైన వర్షం చిన్నగా కురుస్తూ, రాత్రి 7 గంటలకు భారీ వర్షం కురిసింది అని తెలిపారు. వర్షం కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని అన్నారు.

# విద్యుత్ షాక్ తో ముగ్గురు జుట్టు కూలీలు మృతి





● మృతుల కుటుంబాలకు న్యాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ

**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రియల్ 12 :** ధాన్యం బస్తాలు అన్ లోడ్ చేసే హైడ్రాలిక్ కన్వేయర్ ను తరలిస్తున్న క్రమంలో 11 కేవి విద్యుత్ వైర్లు కన్వేయర్ కు తగలడంతో విద్యుత్ షాక్ తగిలి ముగ్గురు జుట్టు కూలీలు మృతి చెందగా మరో ఇద్దరు గాయపడ్డారు.ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మండలంలోని కాపవరం గ్రామంలోని సూర్య మహాలక్ష్మి రైసు మిల్లు బయటనున్న లారీ నుండి ధాన్యం దిగుమతి చేసేందుకు హైడ్రాలిక్ కన్వేయర్ ను మోసుకుంటూ తీసుకెళుతుండగా ప్రమాదవశాత్తు పైనున్న 11 కెవి విద్యుత్ వైర్లు కన్వేయర్ కు తగలడంతో జుట్టు కూలీలు ఆకుల శ్రీరాములు(35),జాజుల వెంకన్న(55),బలసాని అన్నవరం (55)లు అక్కడికక్కడే మృతిచెందగా మరో ఇద్దరు గాయపడ్డారు .మృతులు ముగ్గురు కాపవరం గ్రామానికి చెందినవారు.దుర్ఘటన సమాచారం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు.జరిగిన ఘటనను అక్కడివారిని అడిగి తెలుసుకుని మృతుల కుటుంబాలను ఓదార్చారు.మిల్లు యాజమాన్యం, రైసుమిల్లర్ల అసోసియేషన్ వారితో మాట్లాడి ఒక్కో కుటుంబానికి 15 లక్షల రూపాయలు పరిహారం అందించేలా మిల్లు యాజమాన్యాన్ని ఒప్పించారు.అదేవిధంగా ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలు అందేలా చూస్తానని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మృతుల కుటుంబాలకు హామీ ఇచ్చారు.జరిగిన ఘటనపై పూర్తి దర్యాప్తు చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన గురుకులం విద్యార్థినులు





**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 12.**
ఈ ఏడాది జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో గోపాలపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం కళాశాల విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రధాన అధ్యాపకురాలు ఎం రాజేశ్వరి తెలిపారు. ప్రథమ సంవత్సరం చదివే విద్యార్థినులు 74 మంది పరీక్షలు వ్రాయగా 73 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. 98.64% ఉత్తీర్ణత పొందారన్నారు. పి నవ్య శ్రీ 440 మార్కులకు గాను 430 మార్కులు సాధించిందన్నారు. అలాగే వి.రోజి 470 మార్కులు గాను 447 మార్కులు పొందింది అన్నారు. ద్వితీయ సంవత్సరం సంబంధించి 64 మంది పరీక్షకు హాజరు కాగా 62 మంది ఉత్తీర్ణులై 96. 4.5% సాధించారన్నారు. ఎం నిర్మలా కుమారి 1000 మార్కులకు గాను 980 మార్కులు సొంతం చేసుకున్నట్లు రాజేశ్వరి తెలిపారు. ఈ విద్యార్థినులను అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

## శృంగరాయునిపాలెంలో చురుగ్గా ఉపాధి హామీ పనులు.



**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 12:** మండలంలోని శృంగరాయునిపాలెం గ్రామంలో ఉపాధి పనులు చురుగ్గా సాగుతున్నాయి.
ఉపాధి హామీ పథకం జెఈ కుమారి, టెక్నికల్ అసిస్టెంట్ ఎమ్ సునీత శనివారం శృంగరాయునిపాలెం గ్రామంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో రెండు కాలువ పనులు జరుగుతున్నాయని, రెండుకాలువ పనుల్లో 155 మంది కూలీలతో కాలువ పనులు చేపట్టడం జరిగిందన్నారు. వారి వెంట స్థానిక నాయకులు గొడే బాల, కరణం బూరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష్ తదితరులు ఉన్నారు.

# ఇంటర్లో కస్తూరిబా విద్యార్థుల ప్రతిభ





**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 12:** ఇటీవల జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో మండలంలోని కస్తూరిబా బాలిక విద్యాలయం విద్యార్థులు శనివారం ప్రకటించిన ఫలితాలలో తమ ప్రతిభను చాటుకున్నారు. కస్తూర్బా బాలిక విద్యాలయం నుండి ద్వితీయ సంవత్సరం సంబంధించి 31 మంది విద్యార్థులు పరీక్షలు హాజరుకాగా 27 మంది ఉత్తీర్ణత సాధించి 87 శాతం సాధించారు .అలాగే ప్రథమ సంవత్సరం 35 మంది విద్యార్థులు హాజరుకాగా 24 మంది ఉత్తీర్ణత సాధించి 69 శాతం సాధించారు. గంగవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం సంబంధించి 45 మంది హాజరుకాగా 24 మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే ప్రథమ సంవత్సరం సంబంధించి 47 మంది గాను ఐదుగురు ఉత్తీర్ణత సాధించారు.

# భక్తిశ్రద్ధలతో చండీహోమం



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 12:** భక్తుల పాలిట కొంగు బంగారంలా విరాజిల్లుతున్న పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో చైత్ర శుద్ధ పౌర్ణమి తిథి పురస్కరించుకుని శనివారం చండీ హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాలు నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. లోక రక్షకులైన అమ్మవారి స్వరూపాల్లో చండీ ఒకటని, లోక కల్యాణార్థం, విశేష కార్యసిద్ధి కోసం సకల చరాచర జగత్ సృష్టికి, స్థితికి, లయకు మూలకారణమైన జగన్మాతను ఆరాధించడం అనాదిగా వస్తోందని, ఏడు వందల మంత్రాలతో కూడిన చండీ సప్తశతిని పారాయణ చేసి, హోమం నిర్వహించడమే చండీ హోమమని పండితులు ఈ సందర్భంగా హోమం విశిష్టత గురించి వివరించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, ఆలయ సిబ్బంది రమణ, తదితరులు పాల్గొన్నారు.

# శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 12 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు పదిహేను వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 1,97,080, అన్నదాన విరాళాల ద్వారా రూ. 58,289, కేశఖండన ద్వారా రూ. 6,880, తులాభారం ద్వారా రూ. 500, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 18,060, మొత్తం రూ. 2,80,809 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశామని, సుమారు మూడు వేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో 'శ్రీ అగస్త్య' విద్యార్థుల హవా



**కాకినాడ,పెన్ పవర్ ఏప్రియల్ 12:** అనతికాలంలోనే జిల్లాలో తనకంటూ ప్రత్యేకత సాధించిన శ్రీ అగస్త్య విద్యాసంస్థల ఇంటర్ ఫలితాలలోను తన ప్రత్యేకతను చాటుకుంది. గాంధీనగర్లోని శ్రీ అగస్త్య జూనియర్ కళాశాలలో శనివారం సాయంత్రం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని శ్రీ అగస్త్య విద్యాసంస్థల చైర్మన్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు (డిఎస్ఆర్) అభినందించారు.జూనియర్ ఇంటర్ ఎంపిసిలో గురుపల్లి అలేఖ్య 465/470 మార్కులతో కళాశాల టాపర్ గా నిలవగా, 464 మార్కులతో పోలిశెట్టి సూర్యతేజ, ఎలిపే ఫ్రైజీ ప్రిస్కిల్లా, చీమలకొండ సాయి షణ్ముఖ్ సాత్విక్ లు రెండవ స్థానంలో నిలిచారని, జి. సోమశేఖర్, మారిన చాందినీ అలేఖ్య, సిగిరెడ్డి లాస్య, పట్టాభి రుత్విక్ సుజయ్లు 463 మార్కులు, గరుగు జోష్మిత సాహితి 462 మార్కులు,కెవిఎస్. గౌరీ శ్రవణ్, పి. లక్ష్మీ ప్రణతి, కెఎస్ఎన్. మణివర్మ, రేపాటి చరణ్ 461 మార్కులు, వెంటూరి తేజష్ వెంకట సాయి, అనిమిని శ్రీ దర్షిత్ 460 మార్కులు సాధించారన్నారు. తమ విద్యార్థులలో 15 మందికి 460 మార్కులకు పైబడి, 36 మందికి 450 మార్కులకు పైబడి సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అలాగే జూనియర్ ఇంటర్ బైపిసిలో సిహెచ్. సత్యవతి, కె. ఆహ్లాద 434/440 మార్కులతో టాపర్లుగా నిలవగా, ఎస్. శ్రేయ, జి.నిఖితలు 433 మార్కులు, కె. లతిక,కె. సాయి అభిరామ్ లు 431 మార్కులు సాధించారన్నారు.
సీనియర్ ఇంటర్ ఎంపిసిలో కాళ్ల ఛాయ చరిష్మా 988/1000 మార్కులతో టాపర్ గా నిలవగా,పి. హాసిని 982 మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఇంటర్ బైపిసిలో వి. సువర్ణ లక్ష్మి 982/1000 మార్కులతో టాపర్గా నిలవగా, జిఎస్. సూర్య సంహిత్ 972 మార్కులు సాధించారన్నారు.సీనియర్ ఇంటర్ ఎంపిసి, బైపిసిలలో 29 విద్యార్థులు 950 మార్కులకు పైబడి సాధించడంపట్ల ఆనందం వ్యక్తం చేశారు. అతి తక్కువమంది విద్యార్థులతో తమ కళాశాల ఉత్తమ ఫలితాలు సాధిస్తుందన్నారు ఇంటర్ ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడానికి కారకులైన అధ్యాపకులు విద్యార్థులు తల్లిదండ్రులు సిబ్బందికి చైర్మన్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు అభినందనలు తెలియజేశారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ పిఆర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

అభినందించిన ఎమ్మెల్యే కొండబాబు



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 12 :** ఇంటర్మీడియెట్ బోర్డు నిర్వహించిన 2025 పరీక్షల ఫలితాలలో పీ ఆర్ ప్రభుత్వ వృత్తి విద్యా జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. రెండవ సంవత్సరం ఫలితాలలో ఎలక్ట్రానిక్స్ గ్రూపుకు చెందిన డి .సాయి లక్ష్మీ, ల్యాబ్ టెక్నీషియన్ గ్రూపుకి చెందిన ఆర్. శిల్పిక 1000 కి 982 మార్కులు , మొదటి సంవత్సరం ఫలితాలలో ఎలక్ట్రానిక్స్ గ్రూపుకు బి.రూప ఆశ్రిత 500 కి 494 , ఓ ఏ ఎస్ గ్రూప్ శ్యామ సుందరి 486, గార్మెంట్ టెక్నాలజీ కె.భవానీ 478,నర్సింగ్ విద్యార్థిని కి.భవాని 474 , మెకానికల్ గ్రూప్ కి చెందిన మణికంఠ స్వామి 459 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ మావూరి తిరుపతి రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక నగర ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు( కొండబాబు) విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ సాయిలక్ష్మి తండ్రిఆటో డ్రైవర్ అని,రూప తండ్రి వెల్డర్,మిగతా చాలా మంది విద్యార్థినీ విద్యార్థుల తల్లి తండ్రులు రోజు కూలీ పనులు చేసుకునే వారే అయినప్పటికీ ఎంతో కష్టపడి చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించారని అభినందించారు.విద్యార్థులందరినీ కళాశాల సిబ్బంది అభినందించారు.

## ఇంటర్ ఫలితాలలో అక్షర కాలేజ్ 81% ఉత్తీర్ణత




**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 12:** ఇంటర్ పరీక్ష ఫలితాలలో 81శాతం ఉత్తీర్ణతతో జగ్గంపేట అక్షర కాలేజ్ విజయభేరి మోగించింది. జూనియర్ ఇంటర్ 470 మార్కులకు 465 మార్కులు సాధించి జగ్గంపేట నియోజకవర్గం ఫస్ట్ వచ్చిన కాకి కావ్య కీర్తనను అక్షర కాలేజ్ కరస్పాండెంట్ ఆళ్ల రవి కిషోర్, ప్రిన్సిపాల్ నీలం చక్రధర్ అభినందించారు. జూనియర్ బైపీసీలో 440కి 429 సాధించిన సారిపల్లి యువనిక, జూనియర్ సీఈసీలో 500 కు 485 మార్కులు సవితల అంజన లను శుభాకాంక్షలు తెలియజేశారు. జూనియర్ ఇంటర్ లో 400 పైగా మార్కులు 92 మంది విద్యార్థులు సాధించారని సెకండ్ ఇంటర్లో 900 పైగా మార్కులు 72 మంది విద్యార్థులు సాధించారన్నారు. అక్షర కాలేజీ చైర్మన్ పాఠంశెట్టి సతీష్, కరస్పాండెంట్ ఆళ్ల రవి కిషోర్, ప్రిన్సిపాల్ నీలం చక్రధర్ అక్షర కాలేజ్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# బెజవాడ మెట్రో ముందడుగు



**విజయవాడ, ఏప్రిల్ 12, పెన్ పవర్:** విజయవాడ వాసులకు ఎప్పటి నుంచో కలగా ఉంటున్న మెట్రో ప్రాజెక్టులో కీలక ముందడుగు పడుతోంది. భూసేకరణ చేపట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. దీనికి సంబంధించిన కసరత్తు మొదలు పెట్టారు. గన్నవరం, పెనమలూరు అధికారులు పర్యటించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణాలు ఊపందుకుంటున్నాయి. ఆ నగరం పూర్తి అయితే దాని ప్రభావం విజయవాడపై పడనుంది. ఇక్కడ ట్రాఫిక్ రద్దీ పెరిగిపోనుంది. అందుకే ముందు జాగ్రత్తగా అక్కడ మెట్రో ప్రతిపాదన తీసుకొచ్చింది ప్రభుత్వం. ఇప్పటికే దీనికి కేంద్రం కూడా ఓకే చెప్పింది. ఇందులో భాగంగా మరో అడుగు ముందుకేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు మెట్రో నడిచే ప్రాంతాల్లో భూసేకరణకు చర్యలు చేపడుతున్నారు. గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాల పరిధిలో అధికారు పర్యటించారు. గన్నవరం, కేసరపల్లిలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, రెవెన్యూ అధికారులతో కలిసి విజయవాడ మెట్రో చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ జీపీ.రంగారావు విజిట్ చేశారు. బస్టాండ్, హెచ్‌సీఎల్, కేసరపల్లి కూడలిలో 12:42 మీటర్ల నిష్పత్తితో మెట్రోను నిర్మించనున్నారు. దీనికి అవసరమైన భూసేకరణపై అధికారులు దృష్టి పెట్టారు. విజయవాడ మెట్రో ప్రాజెక్టును మొదటి దశలో రెండు కారిడార్‌లతో పూర్తి చేయానున్నారు. మొదటి కారిడార్‌ను 26 కిలోమీటర్లు పూర్తి చేస్తారు. ఇది పీఎన్‌బీఎస్(పండింట్ నెహ్రూ బస్‌స్టేషన్) నుంచి గన్నవరం వరకు ఉండబోతోంది. రెండోది పీఎన్‌బీఎస్ నుంచి పెనమలూరు వరకు ఉంటుంది. దీని పొడవు 12.4 కిలోమీటర్లు. మొత్తం 38.4 కిలోమీటర్ల మెట్రోప్రాజెక్టును 34 స్టేషన్లతో ఏర్పాటు చేయనున్నారు. రెండో దశలో 27.75 కిలోమీటర్లు విస్తరించనున్నారు. మొత్తంంగా రెండు దశలు కలుపుకుంటే 66.15 నిడివితో విజయవాడ మెట్రోను పూర్తి చేయనున్నారు. మొదటి దశలో 11వేల 9 కోట్లు ఖర్చు చేసేందుకు అంచనాలు సిద్ధమయ్యాయి. ఈ దశలో భూసేకరణ 1152 కోట్లు కేటాయించారు. ఈ ప్రాజెక్టు కోసం 91 ఎకరాలు సేకరించాలనే ప్రతిపాదనను జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి పంపించారు. దీన్ని వేగవంతం చేసేందుకు అధికారులు ఇప్పుడు క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్నారు. కృష్ణా జిల్లాలో 70.95 ఎకరాలు, ఎన్టీఆర్ జిల్లాలో 11.71 ఎకరాలు సేకరించనున్నారు. ఈ భూముల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన భూమలు కూడా ఉన్నాయి. రైల్వే శాఖకు చెందిన భూమి ఎకరాకుపైగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన భూమి దాదాపు ఐదు ఎకరాల వరకు ఉంది. మిగతా 75 ఎకరాలకుపైగా భూమిని ప్రైవేటు వ్యక్తుల నుంచి సేకరించాల్సి ఉంది. ఈ మెట్రో ప్రాజెక్టు పూర్తి అయితే విజయవాడ రూపురేఖలు మారిపోతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అందుకే దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని కేంద్రంతో చర్చించి డీపీఆర్‌ను ఒప్పించుకుంది. ఇప్పుడు భూసేకరణకు సంబంధించిన అడ్డంకులను అధిగమించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ మెట్రో ప్రాజెక్టును చాలా భిన్నంగా నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. హైవే గుండా నిర్మిస్తున్నందున వాహనాలకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకోనున్నారు. అందుకే దీన్ని డబుల్ లేయర్ మెట్రో నిర్మించనున్నారు. ఫ్లైఓవర్ మీదుగా మెట్రో ట్రాక్ వేస్తారు. రామవరప్పాడు వద్ద ఒక ఫ్లైఓవర్ ఉంటుంది. దానిపై మరో ఫ్లై ఓవర్ ఉంటుంది. దానిపై మెట్రో లైన్ వస్తుంది. భిన్నంగా ఉండే ఈ మెట్రోతోపాటు విశాఖలో నిర్మించనున్న మెట్రో కోసం కేంద్రం నుంచి భారీగా నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం కోరింది. ఈ రెండు నగరాల్లో మెట్రో ప్రాజెక్టుల కోసం 42,362 కోట్లు ఇవ్వాలని రిక్వస్ట్ పెట్టుకుంది.

# పాపం...గోరంట్ల మీడియా ముందు ముసుగేసి



**అనంతపురం, ఏప్రిల్ 12, పెన్ పవర్:** పోలీసుల అదుపులో ఉన్న నిందితుడిపై దాడికి పాల్పడుతూ, పోలీసులపై జులుం ప్రదర్శించి వారి విధులకు ఆటంకం కలిగించిన గోరంట్ల.మాధవ్ తో పాటు ఆయన ఐదుగురు అనుచరులను అరెస్ట్ చేశామని గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ ప్రకటించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైఎస్ భారతిపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ అనే నిందితుడిని అరెస్టు చేసి గుంటూరుకు తరలిస్తుండగా తన అనుచరులతో పోలీస్ వాహనాన్ని అనుసరించారు గోరంట్ల మాధవ్. కారు ఆపి మరీ పోలీస్ కస్టడీలో ఉన్న నిందితుడిపై గోరంట్ల మాధవ్ దాడికి పాల్పడ్డారని ఎస్పీ తెలిపారు. మంగళగిరి రూరల్ పోలీసులు గోరంట్ల మాధవ్, అతని అనుచరుల బారి నుండి నిందితుడిని రక్షించి గుంటూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి తీసుకొస్తుండగా మరలా గోరంట్ల మాధ వ్అతని అనుచరులు పోలీస్ వాహనాన్నితమ వాహనాలతో వెంబడిస్తూ నిందితుడిని , పోలీసులను భయభ్రాంతులకు గురి చేశారని ఎస్పీ తెలిపారు. పోలీస్ కస్టడీలో ఉన్న నిందితుడిపై దాడికి పాల్పడటం, పోలీస్ విధులకు ఆటంకం కలిగించడాన్ని తీవ్రంగా పరిగణించి భవిష్యత్తులో ఎవరూ కూడా ఇటువంటి నేరపూరిత చర్యలకు పాల్పడకుండా ఉండాలని గోరంట్ల.మాధవ్ మరియు అతని అనుచరులపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేశామని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా చట్ట వ్యతిరేక బృందాన్ని పోగుచేయడం. ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి గురించి అసభ్యకరంగా , వ్యక్తిగత దూషణలకు పాల్పడటం వంటి పలు ఘటనలకు సంబంధించి గోరంట్ల మాధవ్ పై కేసులు నమోదై ఉన్నాయన్నారు. అలాగే ఒక పోక్సో కేసుతో పాటు 04 ఇతర కేసులు కూడా నమోదయ్యాయని ఎస్పీ తెలిపారు. గోరంట్ల మాధవ్ మాజీ సీఐ . ఎంతో మంది నిందితుల్ని, నేరస్తుల్ని అలా మీడియా ముందు నిలబెట్టి ఉంటారు..ఇప్పుడు ఆయనే అలా నిలబడాల్సి వచ్చింది. మీడియా ముందు ఆయనను ప్రవేశ పెట్టేందుకు తీసుకు వచ్చే సమయంలో..

ఆయన పోలీసులతో వాగ్వాదానికి దిగారు. తాము మాజీ పోలీసు అధికారినని..మాజీ ఎంపీనని.. మీడియా ముందు ఎలా నిలబెడతారని ఆయన పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అయితే పోలీసుల కస్టడీలో ఉన్న ఆయనకు ముసుగేసి మీడియా ముందు ప్రవేశ పెట్టి.. ఆ తర్వాత కోర్టుకు తరలించారు. మాజీ ఎంపీగా ఉన్న ఆయన దుందుడుకుగా మాట్లాడుతూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూంటారు. మామూలుగా అయితే ఆయన అరెస్టు అయ్యే వారు కాదు. అరెస్టు చేస్తారని తెలిసి కూడా ఆయన పోలీసుల కస్టడీలో ఉన్న నిందితుడ్ని పోలీసులపై దౌర్జన్యం చేసి మరీ దాడి చేసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఆయనను అడ్డుకోవడానికి ఓ పోలీసు అధికారి చెంప చెళ్లుమనిపించారని చెబుతున్నారు. ఇప్పుడు గోరంట్ల మాధవ్ .. జైల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది

# గంటా ఫ్రస్టేషన్ కు ఫుల్ స్టాప్ ఎప్పుడూ...



**విశాఖపట్టణం, ఏప్రిల్ 12, పెన్ పవర్:** గంటాశ్రీనివాసరావు సీనియర్ రాజకీయ నాయకుడు. ఆయన పార్టీలు మారినా అధికారంలో ఉన్న పార్టీలో చేరి మంత్రి అయ్యారు. ఆయనకు ఉన్న అంగబలం, అర్థబలం మంత్రిపదవిని తెచ్చిపెట్టాయి. తొలుత తెలుగుదేశం పార్టీలో చేరి 2004లో చోడవరం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. తర్వాత ప్రజారాజ్యం పార్టీలో చేరి అనకాపల్లి నుంచిపోటీ చేసి గెలుపొందారు. తర్వాత ప్రజారాజ్యం కాంగ్రెస్ లో విలీనం అయిన తర్వాత కాంగ్రెస్ హయాంలో మంత్రి పదవిని చేపట్టారు. 1999లో అనకాపల్లి లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 2019 లో టీడీపీ నుంచి విశాఖ ఉత్తరం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రకాశం జిల్లాకు చెందిన గంటా శ్రీనివాసరావు విశాఖకు వచ్చి స్థరపడి పారిశ్రామికవేత్తగా ఎదిగారు. తర్వాత రాజకీయ నాయకుడిగా మారారు.ప్రతి సారీ నియోజకవర్గాలు మారటం ఆయనకు హాబీ. ఒకసారి పోటీ చేసిన నియోజకవర్గంలో మరోసారి పోటీ చేయరు. అలా తన రాజకీయాలను నెట్టుకొస్తున్న గంటా శ్రీనివాసరావుకు ఈసారి మాత్రం చంద్రబాబు కేబినెట్ లో చోటు దక్కలేదు. తనకంటే పార్టీలో జూనియర్ అయిన వంగలపూడి అనితకు హోంమంత్రిగా నియమించడం, అదే జిల్లాకు చెందిన అయ్యన్నపాత్రుడికి స్పీకర్ పదవి రావడంతో గంటా శ్రీనివాసరావుకు మంత్రి పదవి దక్కలేదు. అదే సమయంలో గంటా శ్రీనివాసరావు వియ్యంకుడు నారాయణకు మంత్రి పదవి దక్కడంతో పాటు జనసేన నుంచి కాపులు, టీడీపీ నుంచి కాపులు ఎక్కువగా ఉండటంతో సామాజికవర్గం కూడా గంటా శ్రీనివాసరావును దెబ్బతీసిందనే చెప్పాలిఅయితే గంటా శ్రీనివాసరావుపై

అధినాయకత్వానికి గతంలో ఉన్న సదభిప్రాయం మాత్రం లేదనే చెప్పాలి. ఎందుకంటే 2019 ఎన్నికల్లో టీడీపీ నుంచి గెలిచిన గంటా శ్రీనివాసరావు అసెంబ్లీలో పెద్దగా యాక్టివ్ గా లేకపోవడంతో పాటు కనీసం ఆయన కూర్చున్న చోటు నుంచి లేచి అప్పటి అధికారపక్షాన్ని ఎదిరించలేదన్న విమర్శలున్నాయి. అదే సమయంలో చంద్రబాబుపైనా, ఆయన కుటుంబసభ్యులపైన అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా గంటా శ్రీనివాసరావు పట్టీపట్టనట్లు వ్యవహరించారన్నది ప్రధాన ఆరోపణ. అందుకే ఈసారి మంత్రివర్గంలో దూరం పెట్టారన్నది పార్టీ వర్గాల నుంచి

అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. ఇక ఐదేళ్ల పాటు గంటా శ్రీనివాసరావు సాధారణ ఎమ్మెల్యేగానే చూడాల్సి ఉంటుందిఅందుకే ఆయనలో ఫ్రస్టేషన్ ఎక్కువగా కనిపిస్తుంది. తరచూ ఉద్యోగులపై దూషణలకు దిగడంతో పాటు తరచూ సహనం కోల్పోతున్నారు. అధికారంలోకి వచ్చినా తనకు మంత్రి పదవి రాలేదన్న అక్కసు ఆయనలో అడుగడుగునా కనిపిస్తుంది. ఇక ఐదేళ్ల పాటు కాపు సామాజికవర్గం కోటాలో గంటా శ్రీనివాసరావుకు మాత్రం మంత్రి పదవి దక్కే ఛాన్స్ లేదు. నారాయణ చంద్రబాబు మంత్రి వర్గంలో పూర్తికాలం మంత్రిగా కొనసాగుతారు. అలాగే జనసేన నుంచి ఇద్దరు ముగ్గురు కాపు సామాజికవర్గానికి చెందిన మంత్రులుంటారు. ఈ నేపథ్యంలో గంటా శ్రీనివాసరావుకు కనుచూపు మేరలో మంత్రి పదవి దొరకడం అసాధ్యమని తెలిసి కొంత ఫ్రస్టేషన్ కు గురవుతున్నట్లు కనిపిస్తుంది.

# మార్పు పదాన్నే నమ్ముకున్న జగన్



**కడప, ఏప్రిల్ 12, పెన్ పవర్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఒంటరి పోరు చేస్తున్నారు. అయితే ఇది ఎంతవరకూ విజయాన్ని అందిస్తుందన్నది పక్కన పెడితే జగన్ ఆత్మవిశ్వాసానికి మాత్రం మంచి మార్కులు వేయాల్సిందే. కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చిన నాటి నుంచి జగన్ తీసుకున్న రాజకీయ నిర్ణయాలే ఆయనను ప్రజల్లో హీరోగా నిలిచేలా చేశాయన్న దానిలో నిజముంది. సోనియా గాంధీ అంతటి నేతనే ఎదిరించి బయటకు వచ్చి సొంత పార్టీ పెట్టడం అంటే ఆషామాషీ కాదు. అంతేకాదు పదహారు నెలలు జైలులో ఉండటానికి కూడా ఆయన సిద్ధపడ్డాడు. జగన్ కు సుఖాలు ఎంత తెలుసో? కష్టాలు అదేస్థాయిలో అనుభవించిన నేతగా ప్రజల్లో పేరుపొందారు. కష్టాలను కూడా చిరునవ్వుతో స్వీకరించడం జగన్ స్పెషాలిటీ.ఇప్పుడు వచ్చే ఎన్నికల్లో తిరిగి తామే మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ పదే పదే చెబుతూ క్యాడర్ లో ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యాన్ని నింపే ప్రయత్నం చేస్తున్నారు. జగన్ ప్రదర్శించే ధైర్య సాహసాలే ఆయనకు ఎక్కువ మంది అభిమానులను తెచ్చిపెట్టాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక సినిమా హీరో కు ఉన్నంత క్రేజ్ జగన్ కు ఉండటం, జగన్ బయటకు వస్తే వేల సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు తరలి రావడం అసాధారణమైన విషయమే. అధికారంలో ఉన్నప్పుడంటే జనసమీకరణ చేశారని అనుకోవచ్చు. ఓటమి తర్వాత రాష్ట్రంలో ఎక్కడ పర్యటించినా జగన్ ను ఊపిరి తీసుకోనివ్వకుండా కార్యకర్తలు చుట్టుముడుతున్నారంటే జగన్ బలం ఏంటో వేరే చెప్పాల్సిన పనిలేదుఅందుకే ప్రత్యర్థులు ఎవరూ జగన్ ను ఎప్పుడూ తక్కువ అంచనా వేయరు. వేయలేరు కూడా. ఆంధ్రప్రదేశ్ లో విచిత్రమైన రాజకీయ పరిస్థితులున్నాయి. అయితే టీడీపీ లేదంటే వైసీపీ అధికారంలోకి రావాల్సిందే. ఈ రెండు పార్టీలకు మరో ప్రత్యామ్నాయం లేదు. ఓటు బ్యాంకు విషయంలోనూ వైసీపీకి బలం మామూలుగా లేదు. క్షేత్రస్థాయిలో బలమైన పార్టీగా ఎదిగిన వైసీపీకి గత ఎన్నికల్లోనూ దారుణంగా ఓటమి చవి చూసినా నలభై శాతం ఓట్లు వచ్చాయంటే సామాన్య విషయమేమీ కాదన్నది రాజకీయ విశ్లేషకుల అంచనా. సీట్ల నెంబర్లలో తేడా ఉండవచ్చేమో కానీ, మూడు పార్టీలు కలిస్తే వచ్చిన ఓట్లలో జగన్ పార్టీకి నలభై శాతం ఓట్లు వచ్చాయంటే ఎక్కువ మంది జనం జగన్ అభిమానిస్తున్నట్లే లెక్కేసుకుని మరీ ప్రస్తుత పాలకులు వచ్చే ఎన్నికలకు సిద్ధం కావాల్సి ఉంటుంది.సహజంగా ఎన్ని మంచి పనులుచేసినా, జనం మార్పు కోరుకుంటారు. జగన్ కూడా బహుశా అదే అంచనాలో ఉన్నట్లుంది. అందుకే చాలా కాన్ఫిడెంట్ గా వచ్చే ఎన్నికల్లో విజయం తమదేనని చెబుతున్నారు. అదే సమయంలో ఇకపై తాను జనంలోనే ఉంటానని కూడా హామీ ఇస్తున్నారు. జగన్ నిజంగా జనంలోకి వస్తే పార్టీకి మరింత హైప్ రావడం ఖాయమన్న అంచనాలు వినపడుతున్నాయి. మరోవైపు వైసీపీ నేతలు వరస అరెస్ట్ లు కూడా పార్టీకి కొద్దో గొప్పో సానుభూతిని తెచ్చిపెడతాయి తప్పించి, నష్టం మాత్రం చేకూర్చవన్న నమ్మకంతో ఫ్యాన్ పార్టీ నేతలున్నారు. మొత్తం మీద ఏతా వాతా జగన్ మాత్రం తదుపరి ముఖ్యమంత్రిని తానేనని ఫిక్స్ అయినట్లే కనపడుతుంది. మరి ప్రజల తీర్పు రావడానికి మరోనాలుగేళ్ల సమయం ఉంది. ఈలోగా ఎన్ని మార్పులు జరుగుతాయన్నది వేచి చూడాలి.

# కాకాణి కోసం ప్రత్యేక బృందాలు



**నెల్లూరు, ఏప్రిల్ 12, పెన్ పవర్:** వైసీపీ ప్రభుత్వ హయాంలో అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ పార్టీ నేతలపై కూటమి సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టిందట. అందులో భాగంగానే క్వార్ట్జ్ అక్రమ తవ్వకం, దోపిడీ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటూ విచారణకు రాకుండా తప్పించుకుని తిరుగుతున్న మాజీ మంత్రి, వైసీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి చుట్టూ పోలీసులు ఉచ్చు బిగిస్తున్నారు. విచారణకు హాజరుకాకపోవడంతో ఇక లాభంలేదని ఆయనపై లుకౌట్ నోటీసులు జారీచేశారట. దీంతో ఆయన విదేశాలకు పారిపోకుండా విమానాశ్రయాల్లోనే అడ్డుకోవచ్చన్నది పోలీసుల ప్లాన్ గా తెలుస్తోంది.క్వార్ట్జ్ అక్రమ తవ్వకాల కేసులో కాకాణిపై కేసు నమోదు కావడం, విచారణకు రావాలని ఎన్నిసార్లు నోటీసులిచ్చినా ఆయన లెక్కచేయడంలేదట. నోటీసులను తీసుకునేందుకు కాకాణి ఇంట్లో ఉండడంలేదంట. అయితే ముందస్తు బెయిల్ ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించడం.. తదితర పరిణామాల నేపథ్యంలో కొద్ది రోజులుగా కాకాణి ఎవ్వరికీ కన్పించకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారట.ముఖ్యంగా హైకోర్టు ఆయన బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేయడంతో..కాకాణిని అరెస్ట్ చేసేందుకు పోలీసులు అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా గాలిస్తున్నారంట. కాకాణి కోసం దాదాపు 7 ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయని సమాచారం. ఏపీతో పాటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాల్లో సైతం వేటాడుతున్నట్లు సమాచారం. కాకాణి కన్పిస్తే చాలు వెంటనే అరెస్టు చేసేందుకు పోలీసులు రెడీగా ఉన్నారంట.ఇక వైసీపీ హయాంలో మద్యం స్కాం వ్యవహారం మొత్తం కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి చుట్టే తిరుగుతోందట. దీంతో సిట్ విచారణకు రావాలంటూ కసిరెడ్డికి ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినా..ఆయన కంటిన్యూస్‌గా డుమ్మా కొడుతున్నారంట. బుధవారం విచారణకు రాకపోవడంతో మళ్లీ నోటీసులు ఇచ్చారంట అధికారులు.మరి ఈసారైనా కసిరెడ్డి విచారణకు వెళ్తారా..ఒకవేళ వెళ్లకుంటే సిట్ అధికారులు ఏం చేయబోతున్నారనే ఉత్కంఠ మొదలైంది. 3రోజుల క్రితం కసిరెడ్డికి నోటీసులు ఇచ్చేందుకు వెళ్ళిన సమయంలో కూడా హైదరాబాద్‌లో ఆయన లేరని అధికారులు గుర్తించారట. దీంతో ఆయన ఇంటికి నోటీసులు అంటించి, ఆయన బంధువులకు కూడా నోటీసులు ఇచ్చారట పోలీసులు. ఇంతకుముందు రెండు సార్లు నోటీసులు ఇచ్చినా కూడా కసిరెడ్డి మాత్రం విచారణకు హాజరుకాకుండా డుమ్మాలు కొడుతున్నారంట.వైసీపీ హయాంలో వేల కోట్ల లిక్కర్ అవినీతి జరిగిందని ప్రతిపక్షంలో ఉన్న సమయంలో టీడీపీ ఆరోపించిన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లిక్కర్ స్కాంపై స్కాన్ చేయాల్సిందే అంటూ విచారణకు ఆదేశించింది ప్రభుత్వం. ఐతే వైసీపీ హయాంలో కీలకంగా వ్యవహరించిన విజయ సాయిరెడ్డి..పార్టీకి రాజీనామా చేసిన తర్వాత లిక్కర్ స్కాంలో కర్మ, కర్త, క్రియ అంతా కసిరెడ్డి అంటూ ఆరోపించి పెద్ద బాంబే పేల్చారు. దీంతో అధికారులు కసిరెడ్డిపాత్రపై ఫోకస్ పెట్టి ఆధారాలు సేకరించే పనిలో నిమగ్నమైఉన్నారంట.2019 ఎన్నికలకు ముందు జగన్‌తో కలసి పనిచేసిన కసిరెడ్డి%"%వైసీపీ అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఐటీ సలహాదారుగా వ్యవహరించారు. ఆ పదవిలో ఉంటూనే తెరవెనుక మద్యం కుంభకోణంలో ప్రధాన పాత్ర పోషించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. కసిరెడ్డి విదేశాల్లో ఉన్న సమయంలోనే అక్కడ లిక్కర్ బిజినెస్ చేసినట్లు అప్పట్లో సోషల్ మీడియాలో వార్తలు గుప్పుమన్నాయి.ఏ లిక్కర్ కంపెనీ నుంచి ఎంత సరుకు కొనాలో..ఏరోజు, ఏ బ్రాండ్లు ఎంత మేరకు విక్రయించాలో ఇదంతా కసిరెడ్డే నిర్ణయించేవారని రాజకీయవర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఐతే నోటీసులకు కూడా కసిరెడ్డి స్పందించకపోవడంతో ఇక ఆయనకు కూడా లుకౌట్ నోటీసులు జారీచేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారట. మరి కసిరెడ్డి పోలీసుల నోటీసులకు స్పందించి వాచారణకు హాజరవుతారా లేక కాకాణిలాగే అజ్ఞాతంలోనే ఉంటారా అన్నది రాబోయే రోజుల్లో తేలిపోనుంది.

# వరల్డ్ క్లాస్ ఫినిషర్.. రెండు సీజన్‌లలో ఒక్క మ్యాచ్ ఆడకుండానే ఇంటికి





**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో అన్ లక్కీ ప్లేయర్ ఎవరైనా ఉన్నారంటే న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ గ్లెన్ ఫిలిప్స్ అనే చెప్పాలి. వరల్డ్ క్లాస్ బ్యాటర్ గా పేరున్నా.. టాప్ ఫినిషర్ గా గుర్తింపు ఉన్నా ఈ కివీస్ ఆల్ రౌండర్ కి గత రెండు సీజన్ లుగా ఐపీఎల్ ఆడే ఛాన్స్ రావడం లేదు. గత సీజన్ లో సన్ రైజర్స్ తరపున ఒక్క మ్యాచ్ లో ఆడే అవకాశం రాకపోగా.. ప్రస్తుత సీజన్ లో గుజరాత్ టైటాన్స్ పై బెంచ్ కే పరిమితమయ్యాడు. అతని దురదృష్టానికి తోడు గాయం కారణంగా ఐపీఎల్ 2025 మొత్తానికి దూరమయ్యాడు. ఫిలిప్స్ గాయపడడంతో గుజరాత్ టైటాన్స్ కు పెద్ద ఎదురు దెబ్బ తగిలింది.

గజ్జల్లో గాయం కారణంగా మిగిలిన ఫిలిప్స్ స్వదేశానికి వెళ్లనున్నట్టు సమాచారం. ఫిలిప్స్ పై త్వరలోనే అధికార ప్రకటన రానుంది. ఏప్రిల్ 6న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్ జరుగుతున్నా సమయంలో ఫిలిప్స్ గాయపడ్డాడు. ఈ మ్యాచ్ లో గుజరాత్ తరపున ఫీల్డింగ్ వచ్చిన అతనికి గజ్జల్లో గాయమైంది. దీంతో మైదానం వదిలి వెళ్ళిపోయాడు. ఫిలిప్స్ స్థానంలో గుజరాత్ టైటాన్స్ ఇంకా ఎవరినీ ప్రకటించలేదు. "ఏప్రిల్ 6న సన్‌రైజర్స్ హైదరాబాద్ (%వా=ు%)తో జరిగిన మ్యాచ్‌లో గజ్జలో గాయం కారణంగా గ్లెన్ ఫిలిప్స్ న్యూజిలాండ్‌కు తిరిగి వచ్చాడు. గ్లెన్ త్వరగా కోలుకోవాలని గుజరాత్ టైటాన్స్ కోరుకుంటుంది". అని గుజరాత్ టైటాన్స్ ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం గుజరాత్ టైటాన్స్ జట్టులో ఐదుగురు విదేశీ ఆటగాళ్లు మాత్రమే ఉన్నారు. జోస్ బట్లర్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, రషీద్ ఖాన్, జెరాల్డ్ కోట్జీ, కరీం జనత్. ఐపీఎల్ ప్రతి జట్టుకు ఎనిమిది మంది విదేశీ ఆటగాళ్లను కలిగి ఉండటానికి అనుమతి ఇచ్చింది. దీంతో టైటాన్స్ తమ జట్టులో మరో ముగ్గురు ఫారెన్ ప్లేయర్స్ ను ఎంపిక చేసే అవకాశం ఉంది. ఇప్పటికే వ్యక్తిగత కారణాల వలన సౌతాఫ్రికా ఫాస్ట్ బౌలర్ రబడా స్వదేశానికి వెళ్లిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే ఐపీఎల్ లో గుజరాత్ టైటాన్స్ దూసుకెళ్తుంది. ఆడిన 5 మ్యాచ్ ల్లో నాలుగు విజయాలతో పాయింట్ల పట్టికలో అగ్ర స్థానంలో కొనసాగుతుంది.

**గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ 2025 జట్టు:** శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రషీద్ ఖాన్, సాయి సుదర్శన్, రాహుల్ తెవాటియా, షారుక్ ఖాన్, జోస్ బట్లర్, కగిసో రబడ, మహ్మద్ సిరాజ్, వాషింగ్టన్ సుందర్, రవిశ్రీనివాసన్ సాయి కిషోర్, ప్రసిధ్ కృష్ణ, ఇషాంత్ లో అర్షా ఖాన్, జయపాల్ శర్మ, అనుజ్ పాల్ శర్మ, అనూజ్ యాదవ్

# గుజరాత్ జోరుకు బ్రేక్.. లఖ్‌నవూ హ్యాట్రిక్ విజయం



హైదరాబాద్ పెన్ పవర్: లఖ్‌నవూ: ఐపీఎల్ 2025లో వరుసగా విజయాలతో దూసుకుపోతున్న గుజరాత్ టైటాన్స్ కు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ షాక్ ఇచ్చింది. ఏకనా స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో లఖ్‌నవూ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని లఖ్‌నవూ 4 వికెట్లు కోల్పోయి మూడు బంతులు మిగిలుండగా ఛేదించింది. ఓపెనర్ ఐడెన్ మార్‌క్రమ్ (58బీ 31 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. వన్‌డౌన్ బ్యాటర్ నికోలస్ పూరన్ (61బీ 34 బంతుల్లో 1 ఫోర్, 7 సిక్స్‌లు) మరోసారి మెరుపులు మెరిపించాడు. మిచెల్ మార్ష్ ఈ మ్యాచ్‌లో ఆడకపోవడంతో ఓపెనర్‌గా వచ్చిన రిషభ్ పంత్ (21బీ 18 బంతుల్లో 4 ఫోర్లు) ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. ఆయుష్ బదోని (28లి) రాణించాడు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 2, రషీద్ ఖాన్, వాషింగ్టన్ సుందర్ చెరో వికెట్ పడగొట్టారు. లఖ్‌నవూకు ఇది హ్యాట్రిక్ విజయం కాగా.. గుజరాత్‌కు రెండో ఓటమి.

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ బ్యాటర్లలో ఓపెనర్లు శుభ్‌మన్ గిల్ (60బీ 38 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్), సాయి సుదర్శన్ (55బీ 35 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ శతకాలు బాదారు. మిగతా బ్యాటర్లు పెద్ద స్కోర్లు చేయలేకపోయారు. జోస్ బట్లర్ (16బీ 14 బంతుల్లో 2 ఫోర్లు), రూథర్‌ఫోర్డ్ (22బీ 19 బంతుల్లో 3 ఫోర్లు) పరుగులు చేశారు. వాషింగ్టన్ సుందర్ (2) నిరాశపర్చాడు. షారుక్ ఖాన్ (11), రషీద్ ఖాన్ (4) నాటౌట్‌గా నిలిచారు. లఖ్‌నవూ బౌలర్లలో రవి బిష్ణోయ్ 2, శార్దూల్ ఠాకూర్ 2, దిగ్వేశ్ రాఠీ, అవేశ్ ఖాన్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

**భారీ స్కోరు చేసేలా కనిపించినా..**

ఓపెనర్లు గుజరాత్‌కు అదిరిపోయే శుభారంభం అందించారు. క్రీజులో పాతుకుపోయిన గిల్, సుదర్శన్ రిస్కీ షాట్ల జోలికి వెళ్లకుండా నిలకడగా బౌండరీలు బాదారు. 8 ఓవర్లకు వరకు ప్రతి ఓవర్‌లో కనీసం ఒక్క బౌండరీ రాబట్టారు. గిల్ 31 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. దిగ్వేశ్ సింగ్ రాఠీ బౌలింగ్‌లో 46 పరుగుల వద్ద సుదర్శన్ ఇచ్చిన క్యాచ్‌ను అబ్దుల్ సమద్ డ్రాప్ చేశాడు. అదే ఓవర్‌లో చివరి బంతికి ఫోర్ కొట్టి సుదర్శన్ హాఫ్ సెంచరీ (32 బంతుల్లో) అందుకున్నాడు. ఈ క్రమంలో 12 ఓవర్లకు 120/0 స్కోరుతో పటిష్ఠ స్థితిలో నిలిచిన గుజరాత్ సునాయసంగా 200కు పైచిలుకు పరుగులు చేసేలా కనిపించింది. కానీ, 13 ఓవర్ నుంచి లఖ్‌నవూ బౌలర్లు పుంజుకున్నారు. 25 పరుగుల వ్యవధిలో నాలుగు వికెట్లు పడగొట్టి స్కోరు వేగానికి కళ్లెం వేశారు. అవేశ్ ఖాన్ బౌలింగ్‌లో గిల్.. మార్‌క్రమ్‌కు క్యాచ్ ఇచ్చాడు. దీంతో 120 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కాసేపటికే రవి బిష్ణోయ్ ఒకే ఓవర్‌లో సుదర్శన్, వాషింగ్టన్ సుందర్‌ను వెనక్కి పంపాడు. నిలకడగా ఆడిన బట్లర్.. దిగ్వేశ్ బౌలింగ్‌లో శార్దూల్ ఠాకూర్‌కు చిక్కాడు. దీంతో 17 ఓవర్లకు గుజరాత్ 147/4తో నిలిచింది. తర్వాత 18, 19 ఓవర్లలో కలిపి 22 రన్స్ వచ్చాయి. ఇన్నింగ్స్ చివరి ఓవర్ వేసిన శార్దూల్ వరుసగా రెండు వికెట్లు పడగొట్టాడు. రూథర్ ఫోర్డ్ ఎల్బీడబ్ల్యూగా వెనుదిరగ్గా.. తర్వాత బంతికే రాహుల్ తెవాతియా (0).. మార్‌క్రమ్‌కు క్యాచ్ ఇచ్చాడు.

# బీభత్సం సృష్టించిన గాలి దుమారం.. భయంతో కేకలు పెట్టిన రోహిత్ శర్మ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆదివారం ఢిల్లీ క్యాపిటల్స్‌తో ముంబయి ఇండియన్స్ తలపడనుంది. ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్న హార్దిక్ సేన ప్రాక్టీస్‌ను ముమ్మరం చేసింది. అయితే, ఢిల్లీ వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఇప్పటికే ఢిల్లీ విమానాశ్రయంలో పలు విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ దుమ్ము ఎఫెక్ట్ ముంబయి ఇండియన్స్ జట్టుపైనా పడింది. ఆ జట్టు ఆటగాళ్లు ప్రాక్టీస్ చేస్తుండగా విపరీతంగా దుమ్ము వచ్చేసింది. అదే సమయంలో రోహిత్ తన సహచరులను వెనక్కి వచ్చేయండంటూ పిలుస్తూ అరిచిన వీడియోలు వైరల్‌గా మారాయి. కోచ్ మహేల జయవర్ధనె, లసిత్ మలింగతోపాటు దీపక్ చాహర్, బౌల్ట్ ఆటగాళ్లు పరుగులు పెట్టారు. రోహిత్ మాట్లాడుతూ.. "నువ్వు ఎందుకు నా వీడియో తీస్తున్నావు? అటువైపు రికార్డ్ చేయి" అని వ్యాఖ్యానించాడు.

**ముంబయికి ఒకే ఒక్క విజయం..**

ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబయి ఇండియన్స్ కేవలం ఒక్క విజయాన్ని మాత్రమే సాధించింది. ఐదింట్లో నాలుగు ఓటములు ఎదురయ్యాయి. ఇప్పుడు ఢిల్లీతో మ్యాచ్‌లోనూ పరాజయం పాలైతే మాత్రం ప్లేఆఫ్స్ అవకాశాలు మరింత సంక్లిష్టంగా మారతాయి. మరోవైపు ఢిల్లీ వరుస విజయాలతో జోష్ మీదుంది. నాలుగుకు నాలుగు విజయాలు సాధించి ప్లేఆఫ్స్ దిశగా సాగుతోంది.



వామికా గబ్బి పూల చీరలో ప్రశాంతమైన ఆత్మవి శ్వాసంతో మెరుస్తోంది

# పవన్ కళ్యాణ్ బావుందన్న కథను కావాలని పక్కనపెట్టా

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మూడు సినిమాలకు కమిట్ అయిన విషయం తెలిసిందే. వాస్తవానికి ఆ మూడు సినిమాలు ఎప్పుడో రిలీజవాల్సింది. కానీ ఇప్పటివరకు వాటిలో ఒక్క సినిమా కూడా రిలీజ్ కాలేదు. పవన్ ఏపీ రాజకీయాల్లో బిజీ అవడం వల్ల కమిట్ అయిన సినిమాలకు కూడా డేట్స్ ఇవ్వలేకపోతున్నాడు. దర్శకనిర్మాతలు కూడా విషయాన్ని అర్థం చేసుకుని పవన్ కు కుదిరినప్పుడే షూటింగ్స్ పెట్టుకుంటున్నారు. పవన్ ఇప్పుడు కమిట్ అయిన సినిమాలను పూర్తి చేసిన తర్వాత మళ్లీ కొత్త సినిమాలను ఒప్పుకుంటాడో లేదో కూడా తెలియదు. ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న పవన్ అసలు ఖాళీగా లేరు. ఓ వైపు డిప్యూటీ సీఎంగా తన బాధ్యతల్ని నెరవేరుస్తూనే మరోవైపు హీరోగా ఒప్పుకున్న సినిమాలను పూర్తి చేస్తున్నారు. పవన్ సరే అంటే సినిమాలు చేయడానికి ఎంతోమంది దర్శకనిర్మాతలు రెడీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో బొమ్మరిల్లు భాస్కర్ గతంలో తాను పవన్ కళ్యాణ్ కు ఓ కథ వినిపించినట్టు చెప్పుకొచ్చాడు. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రీసెంట్ గా సిద్దు జొన్నలగడ్డ హీరోగా వైష్ణవి చైతన్య హీరోయిన్ గా జాక్ అనే సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. జాక్ మూవీకి ఆడియన్స్ నుంచి మిక్స్ రెస్పాన్స్ వస్తుంది. జాక్ ప్రమోషన్స్ లో భాగంగా బొమ్మరిల్లు భాస్కర్ పలు విషయాలను వెల్లడించాడు. తన కెరీర్ బెస్ట్ మూవీ ఇప్పటివరకు తీయలేదని, ఆ మూవీ చేయాలనుందని, ఆరెంజ్ మూవీ టైమ్ లోనే పవన్ కళ్యాణ్ కు ఆ కథ చెప్పానని, ఆ మూవీని తీస్తే బెస్ట్ సినిమా అవుతుందని, ఆ కథ పవన్ కు చెప్పినప్పుడు ఇలా కూడా కథలు రాస్తారా? చాలా డిఫరెంట్ గా బావుందన్నారని భాస్కర్ తెలిపాడు. పవన్ ఆ కథను అంతగా మెచ్చుకున్నప్పటికీ తానే దాన్ని పక్కన పెట్టానని, ఆ కథ ఫినిష్ చేయాలంటే తాను చాలా లైఫ్ ను ఎక్స్‌పీరియెన్స్ చేయాలనిపించిందని, ఆ అనుభవాలే కథకు చాలా వరకు పనికొస్తాయనిపించిందని, ఇప్పుడు ఆ స్టోరీకి కావాల్సిన ఎక్స్‌పీరియెన్స్ వచ్చిందని, అందుకే స్టోరీని రెడీ చేసినట్టు భాస్కర్ చెప్పుకొచ్చాడు. మరి భాస్కర్ ఇప్పుడు ఆ కథను పవన్‌కే చెప్తాడా లేదా మరో స్టార్ హీరోతో చేస్తాడా అనేది చూడాలి. అయితే అప్పుడెప్పుడో పవన్ బావుందని చెప్పిన కథను ఇప్పుడు తీస్తే వర్కవుట్ అవుతుందా అనేది కూడా ఒకసారి ఆలోచించుకోవాలి. ఈ పదిహేనేళ్లలో చాలా మార్పులొచ్చాయి. కాబట్టి బొమ్మరిల్లు భాస్కర్ ఆ కథను ఇప్పటి ట్రెండ్ కు తగ్గట్టు మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





తాప్సీ యొక్క క్లాసీ ఆకర్షణ ఆన్‌లైన్‌లో స్పాట్‌లైట్‌ను దొంగిలించింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com